ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
15-2-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 15, పేజీలు : 12 వెల : 6.50

ప్రపంచానికి 'మార్‌బర్గ్' వైరస్ ముప్పు 5లో

పార్లమెంటు ఉభయ సభలు నెలరోజులు వాయిదా



మంగళవారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

## రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులకు బడ్జెట్‌లో 20% అధికం

### 350 కి.మీ కొత్త రైల్వేలైన్ల ఏర్పాటు: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రైల్వే ప్రాజెక్టుల కోసం గత బడ్జెట్‌లో కంటే తాజా ఆర్థిక ప్రణాళికలో 20శాతం అధికంగా నిధులు కేటాయించారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 2004 నుంచి 2014 వరకు యుపిఏ హయంలో ఏపీలో 58 కిలో మీటర్లు మాత్రమే కొత్త రైల్వే లైన్లు వేసినట్లు తెలిపారు. మోడీ ప్రభుత్వ హయంలో 350కిలో మీటర్లు కొత్త లైన్లు వేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో రైల్వే విభాగానికి బడ్జెట్‌లోరూ. 8600కోట్లు కేటాయించారని తెలిపారు. మచిలీపట్టణం వరకు పొడిగించిన ధర్మవరం - విజయవాడ ఎక్స్‌ప్రెస్ రైలును విజయవాడలో జెండా ఊపి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. విజయవాడ విమానాశ్రయం మాదిరిగా రైల్వేస్టేషన్‌ను కూడా అభివృద్ధి చేస్తా మన్నారు. డీపీఆర్ సిద్ధమయ్యక పనులు చేపడతామని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో కొత్త లైన్లు, విద్యుదీకరణ, ట్రిప్లింగ్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. హైదారాబాద్ రైళ్ళలో వచ్చే ఏపీ ప్రజల సౌకర్యం కోసం నగరశివారుల్లోని చర్లపల్లి వద్ద న్యూ రైల్వే టెర్మినల్ కడతామన్నారు. విజయవాడ- హుబ్బళీ ఎక్స్‌ప్రెస్ నర్సాపురం వరకు, విజయవాడ-షిర్డీ ఎక్స్‌ప్రెస్ మచిలీపట్టణం వరకు, విశాఖ - కాచిగూడ రైలు మహబూబ్‌నగర్ వరకు, విశాఖ- విజయవాడ ఎక్స్‌ప్రెస్‌ను గుంటూరు వరకు, నంద్యాల - కడప ఎక్స్‌ప్రెస్‌ను రేణిగుంట వరకు పొడిగిస్తామని తెలిపారు. సికింద్రాబాద్- తిరుపతి మధ్య త్వరలో వందేభారత్ రైలు వచ్చే అవకాశం ఉందన్నారు. రైల్వే వ్యవస్థలో ఆధునీత. ప్రయాణికులకు విశేష సదుపాయాల దిశలో రైల్వేస్ అడుగులు వేస్తుందన్నారు. అత్యంత ఆధునీకంగా పర్యాటక ఆకర్షణీయంగా విజయవాడ రైల్వే స్టేషన్‌ను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ప్రధాని నరేంద్రమోడీ రైల్వే రంగాన్ని పూర్తి ప్రాధాన్యత నివ్వడంతో పాటుగా అందుబాటులో ప్రయాణ రుసుము తీసుకుని వస్తున్నారన్నారు. వందేభారత్ ప్రధాని కలల పంటగా భావించాలన్నారు. విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డివిజన్ మేనేజర్ శివేంద్ర మోహన్ తదితరలు పాల్గొన్నారు.

# ఇక ప్రత్యేక పోలీసు స్టేషన్లు

పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాల్లో ఏర్పాటు
20సేషన్లు వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం జగన్
మహిళా భద్రతకు ప్రాధాన్యం



మంగళవారం వర్చువల్ విధానంలో పర్యాటక పోలీసు స్టేషన్లు జెండా ఊపి ప్రారంభిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాల్లో పర్యాటకులకు. భక్తులకు పూర్తి స్థాయిలో రక్షణ కల్పిస్తామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను సంస్కరిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 20కిపైగా ట్రాఫిక్ పోలీసుస్టేషన్లు ఏర్పాటు చేసారన్నారు. పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందిరాకుండా సదుపాయాలు సహా భద్రత కల్పించేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 20లోకేషన్లు గుర్తించి అక్కడ కియోస్కలను స్థాపించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20కిపైగా టూరిస్ట్ పోలీసు స్టేషన్‌లను సీఎం జగన్ ప్రారంభించారు. తన మజిలీ కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో పర్యాటక జెండాను ఊపి ప్రారంభించారు. బీచ్‌లున్న చోట బీచ్‌పోలీ సింగ్‌ను తీర్చిదిద్దేందుకు వీలుగా ఏర్పాటు చేసిన వ్యవస్థకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. పర్యాటకుల భద్రతే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. పర్యాటక ప్రదేశాల్లో పర్యాటక పోలీసు స్టేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసింది. విశాఖపట్టణం. విజయవాడ తదితర నగరాల్లో ఏర్పాటు చేసిన పోలీసు బూత్‌లను, ద్విచక్రవాహనాలు. పెట్రోలింగ్ వాహనాలను సీఎం జగన్ ఇదే సందర్భంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్చువల్ విధానంలో ఆయా జిల్లాల్లో ఏర్పాటు చేసిన పోలీసు స్టేషన్లు, జిల్లా కలెక్టర్లు. ఎస్పీలతో సీఎం సమీక్షను నిర్వహించారు. సీఎం జగన్ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన సంస్కరణలు మంచి ఫలితాలను ఇతరరాష్ట్రాల దృష్టిని ఆకర్షిస్తున్నాయన్నారు. మన రాష్ట్రంలో మరో మంచి సంస్కరణగా తెస్తున్న మంచి కార్యక్రమంగా పర్యాటక పోలీసు వ్యవస్థను తీసుకుని వచ్చామన్నారు. 20లోకేషనుల్లో ఈ కియోస్కలన్ని పోలీసు స్టేషన్ అనుసంధానమై ఉంటాయన్నారు. ప్రతి కియోస్క్‌లోను దాదాపు ఆరుగురు సిబ్బంది రెండు షిఫ్ట్‌ల్లో పనిచేసేలా రూపకల్పన చేసినట్లు సీఎం జగన్ తెలిపారు. దాదాపు ఆరుగురు సిబ్బంది ప్రతి రెండు షిఫ్టలలో పనిచేసేలా రూపకల్పన చేసినట్లు సీఎం జగన్ వివరించారు. కియోస్కలను ఎస్ఐ, ఎఎస్ఐ స్థాయి అధికారి పర్యవేక్షిస్తారన్నారు. పోలీసుశాఖలో చేస్తున్న వాటిలో పర్యాటక పోలీసు స్టేషన్ కుడా గొప్ప సంస్కరణగా నిలబడుతుందన్నారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో మరో మంచి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మహిళల భద్రత కోసం దిశ చట్టాన్ని తీసు కొచ్చా మన్నారు. 18దిశ పోలీసు స్టేషన్లను ఏర్పాటు >>2

## ఎయిర్‌బస్ నుంచి టాటాసన్స్ 250 విమానాల కొనుగోలు

### ప్రాథమిక ఒప్పందంపై సంతకాలు

**బెంగళూరు,ఫిబ్రవరి 14:** టాటాల అధీనంలోని ఎయిర్ ఇండియా ఫ్రాన్స్ కేంద్రంగా ఉన్న విమానాల తయారీ సంస్థ ఎయిర్‌బస్‌తో 250 విమానాల కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకుంది. టాటాసన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ మంగళవారం ఈ ఒప్పందం వివరాలుప్రకటించారు. వీటిలో 40 పెద్ద బాడీ ఎ350 విమానాలు, 210 చిన్న ఎయిర్‌బస్ విమానాలను కొనుగోలు చేయనున్నట్లు ఎయిర్‌బస్ ప్రకటించింది. ఎయిర్‌బస్‌తో మాకు మంచి సంబంధాలున్నాయని, ఈరోజే టాటాసన్స్ ఎయిర్‌బస్‌నుంచి 250 విమానాలు కొనుగోలుకు ప్రాథమిక ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. విడియోకాన్ఫరెన్స్ ద్వారా ఆయన ఈ ఒప్పందం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, ఎయిర్బస్‌సిఇఒ గ్యాల్యూమ్ ఫౌరీలు ఈ భాగస్వామ్య ఒప్పందంలో పాల్గొన్నారు. గత ఏడాదిజనవరిలోనే టాటాగ్రూప్ 18వేల కోట్లకు ఎయిర్‌ఇండియాను కొనుగోలు చేసింది. ఈక్రమంలోనే విస్తరణ ప్రణాళిక కింద విహాన్‌పేరిత ఎయిర్‌ఇండియావిస్తరణ ప్రణాళికను ప్రకటించింది. వచ్చే ఐదేళ్లలో తన మార్కెట్ వాటాను 30శాతానికి పెంచుకోవాలని నిర్ణయించింది. అంతేకాకుండా గత నవంబరులోనే టాటా గ్రూప్ విస్తారా విమానసంస్థను విలీనం చేస్తున్నటు ప్రకటించింది. సింగపూర్‌ఎయిర్‌లైన్స్ వాటాను మొత్తం విలీనంచేసుకుంది. దీనితోఎయిర్‌ఇండియా అతిపెద్ద అంతర్జాతీయ విమానయానసంస్థగా నిలిచింది. అలాగే దేశంలో రెండో అతిపెద్ద క్యారియర్‌గా అవతరించింది. కాగా ఈకార్యక్రమంలో చంద్రశేఖరన్‌మాట్లాడుతూ వైడ్ బాడీ విమానాలను 16 గంటలకుపైగా ప్రయాణాలకు వినియోగించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వరంగానికి చెందిన ఎయిర్‌ఇండియాను కొనుగోలుచేసిన టాటాసన్స్ మొత్తం 470 విమానాలు కొనుగోలుచేయాలని నిర్ణయించిందన్నారు. ముందు ఎయిర్బస్‌కు తాజాగా ఆర్డర్ ఇచ్చింది. మిగిలిన విమానాలను అమెరికా సంస్థ బోయింగ్‌నుంచి కొనుగోలు చేసే అవకాశంఉంది. 17ఏళ్ల తర్వాత ఎయిరిం >>2






## అతడిని గంటలోపే అరెస్టు చేశాం

### అంధయువతి హత్యకేసుపై రాష్ట్రహోంమంత్రి తానేటి వనిత

### రాజకీయం చేస్తున్న విపక్షం

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సున్నిత పరిస్దితులను సృష్టించేందుకు విపక్షం కుయుక్తులు పన్నుతూ, విష ప్రచారం చేస్తుందని ఏపీ హోంశాఖా మంత్రి తానేటి వనిత వ్యాఖ్యానించారు. తాడేపల్లిలో అంధయువతిని హత్య చేసిన ఘటన దురదృష్టకరమన్నారు. ఈ ఘటనకు బాధ్యుడైన యువకుడు మద్యం మత్తులో దుశ్చర్యకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారన్నారు. అతన్ని ఘటన జరిగిన గంటలోపే పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. అయితే ఇందుకు భిన్నంగా విపక్షం దుష్ప్రచారం సాగిస్తోందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితులు పూర్తి అదుపులో ఉన్నాయన్నారు. మహిళకు వ్యతిరేకంగా జరిగే నేరాలను ప్రభుత్వం ఏమాత్రం క్షమించలేదన్నారు. మహిళలకు ఇబ్బందులు >>2

## ఎబివి డిస్మిస్‌కు 'నో'

### ఆయనపై ఇతర చర్యలకు యుపిఎస్సీ అనుమతి

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ ఐపీఎస్ అధికారి, ఏపీ మాజీ ఇంటిలిజెన్స్ మాజీ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావుపై చర్యలకు యుపిఎస్సీ అనుమతిని ఇచ్చింది. ఆయనను డిస్మస్ చేయాలనే ప్రతిపాదనకు నో చెప్పింది. ఆయన అవసరాన్ని బట్టి విభాగపరమైన నిర్ణయాలను అనుసరించి చర్యలు తీసుకోవచ్చునన్నారు. ఆ మేరకు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కేంద్ర హోంశాఖ లేఖ రాసింది. ఏపీ ప్రభుత్వ చర్యలను ఏబీ వెంకటేశ్వరరావు క్యాట్ ఆశ్రయిస్తారని ఆయన అనుకూల వర్గాలు చెబుతున్నాయి. వెంకటేశ్వరరావు భద్రతా పరికరాల కొనుగోలు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టి వేయాలంటూ ఆయన న్యాయస్థానాన్ని ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ విచారణ నుంచి హైకోర్టు జడ్జి జస్టిస్ ఆర్. రఘునందన్‌రావు తప్పుకున్నారు. తగిన బెంచ్ ముందుకు ఈ పిటిషన్‌కు రావాలని హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశించారు. ఈ ఫైల్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ ముందు ఉంచాలని ఆదేశించారు. ప్రస్తుతం ఈ కేసు ఇంకా విచారణకు రావాల్సివుంది. ఈ క్రమంలో సిఐడి నమోదు చేసిన కేసులో ఎబీవీపై డిస్మిస్ తప్ప ఇతర చర్యలకు యుపిఎస్సీ అనుమతినిచ్చింది.

## నెల్లూరులో మైనారిటీ నేతపై హత్యాయత్నం

### ఇరువర్గాల ఘర్షణ

**నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని జిల్లా కేంద్రంలో బారాషాహీద్ దర్గా వద్ద ముస్లిం నేతల మధ్య వాగ్వాదం చోటుచేసుకోగా ఒకరిని కత్తితో పొడిచిన సంఘటన సంచలనమైంది. గత మూడు రోజులుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత సమీర్‌ఖాన్, జాతీయ స్థాయిలో పేరు పొందిన మరో ముస్లిం మైనారిటీల పార్టీ నాయకుడు మధ్య తీవ్ర స్థాయిలో సోషల్ మీడియాలో వాగ్వాదం జరుగుతుంది. సోషల్ మీడియాలో సవాళ్ల ప్రతిసవాళ్లు విసురుకుంటున్నారు. అనేక అంశాలకు సంబంధించి విభిన్న వాదనలు, సవాళ్లు సోషల్ మీడియాలో వివాదం చిలికి చిలికి గాలివానగా మారి దాడులు చేసుకునే పరిస్థితి



సమీర్ ఖాన్( ఫైల్)

వచ్చింది. బారాషహీద్ దర్గా వద్ద తలపడిన ముస్లిం మైనారిటీల నేతలు గొడవల నేపథ్యంలో వైసీపీ నేత సమీర్‌ఖాన్‌కు రెండు కత్తిపోట్లు పడ్డాయి. సమీర్‌ఖాన్‌పై దాడి చేసి ఘటనలో సయ్యద్ సమిని నాలుగో నగర పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కత్తిపోట్లకు గురైన సమీర్ ఖాన్‌ను ప్రభుత్వాసుపత్రికి తరలించి అనంతరం మెరుగైన చికిత్స కోసం అపోలో ఆసుపత్రికి తరలించారు. నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమీర్‌ఖాన్‌ను పరామర్శించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## బిబిసి కార్యాలయాల్లో ఐటి సోదాలు

### వివాదాస్పదమైన బిబిసి డాక్యుమెంటరీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** దేశంలోని బిబిసి కార్యాలయాల్లో ఆదాయపు పన్నుశాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. బిబిసి రెండు భాగాల డాక్యుమెంటరీని ప్రదర్శించిన వెనువెంటనే వచ్చిన ఈ సోదాల వ్యవహారం ఇపుడు వివాదస్పదం కావడంతోపాటు ప్రతిపక్షాలకు బిజెపిపై విమర్శలు సంధించేందుకు అవకాశం చిక్కింది. న్యూఢిల్లీ, ముంబయి కార్యాలయాల్లో ప్రస్తుతం ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఉన్నారని బిబిసి ప్రతినిధి ధృవీకరించారు. మేం అధికారులకు పూర్తిగా సహకరిస్తున్నామని, ఈపరిస్థితి సత్వరమే సద్దుమణుగుతుందని భావిస్తున్నామన్నారు. బిబిసి జర్నలిస్టు ఒకరు మాట్లాడుతూ ఆదాయపు పన్నుశాఖ అధికారులు అన్ని ఫోన్లను స్వాధీనం చేసుకున్నారని విమర్శించారు. 2002 గుజరాత్ అల్లర్లపై బిబిసి ప్రసారంచేసిన రెండు భాగాల సీరియల్‌కు వెనువెంటనే ఈ దాడులు జరపడం ఇపుడు చర్చనీయాంశంగా మారింది. ప్రధాని నరేంద్రమోడీపై బిబిసి ఇండియా ది మోడి క్వశ్చన్ అన్న పేరిట ఈ సిరీస్‌ను విడుదలచేస్తే ఈసిరీస్‌ను భారత్‌లో ప్రసారం కాకుండా కేంద్రం ఆంక్షలు ప్రకటించింది. కంపెనీ వ్యాపార కార్యకలాపాలకు సంబంధించిన డాక్యుమెంట్లకోసం ఐటి అధికారులు పదేపదే సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఐటిశాఖ కేవలం బిజినెస్ ఆవరణలు మాత్రమే సోదాచేసిందని వారా ప్రసార విభాగాల జోలికి వెళ్లలేదని ఐటిశాఖప్రతినిధులు చెపుతున్నారు. కేవలం కార్యాలయం వరకూ మాత్రమేనని ఎవరి ఇళ్లలోను, లేదా ప్రమోటర్లు, డైరెక్టర్ల నివాసాల్లో ఎక్కడా సోదాలు నిర్వహించలేదని తేలింది. ఈ దాడులను కాంగ్రెస్ పార్టీ భయాందోళనలకు గురిచేసే జిమ్మికులని ప్రకటించింది. ఆదాయపు పన్ను సర్వే ఆపరేషన్ బిబిసి కార్యాలయాల్లో జరుగుతున్న తీరును బట్టిచూస్తే మోడీ ప్రభుత్వం విమర్శలంటే >>2

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపికి ఓ ఛాన్స్ ఇవ్వండి

### పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్




మంగళవారం కీలపూడి సమీపంలో జరిగిన సభలో మాట్లాడుతున్న నారా లోకేష్

**పిచ్చాటూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సమస్యలన్నీ పరిష్కారమై అభివృద్ధి చెందాలంటే టిడిపి అభ్యర్థులను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. కీలపూడి సమీపంలో మంగళవారం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ టిడిపి కంచుకోటగా ఉన్న సత్యవేడు నియోజకవర్గం ఓటమి ఎదుర్కొన్నాం. ఈ ఎన్నికల్లో టిడిపి నాయకులు ఏకతాటిపైకి నిలిచి టిడిపి పార్టీ విజయానికి కృషి చేసి మంచి మెజారిటీతో గెలిపించాలన్నారు. టిడిపి కంచుకోట చెక్కు చెదరలేదని నిరూపించాలని టిడిపి శ్రేణులుకు పిలుపునిచ్చారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పంథాను మారుస్తు వైకాపా ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ ప్రభుత్వం ఘాటు వ్యాఖ్యలు చేస్తూ అడుగడుగునా నీరాజనాలు అందుకుంటూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా హామీలు ఇస్తు ఆప్యాయత పలకరింపులతో ముందుకు సాగుతున్న లోకేష్ పాదయాత్రలో ప్రజల చేత నారా వారిఅబ్బాయి పాదయాత్రతో రాటు తేలేడు అంటూ మహిళలు హారతులు పడుతూ బ్రహ్మారథం పడుతున్నారు. దీంతో పసుపు దళం నూతనోత్సాహంతో పాదయాత్రలో జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్‌తో ముందుకు కొనసాగుతున్నారు. నారాయణవనం మండలం నుంచి పిచ్చాటూరుమండలంలోని ప్రవేశించిన పాదయాత్ర సత్యవేడు టిడిపిపార్టీ ఇంచార్జి హెలెన్ స్థానిక టిడిపి నాయకులు గజమాలలతో స్వాగతం పలికారు.

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జిల్లా ప్రకృతి వనరులు దోచుకున్నారంటూ మండిపడ్డారు. ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి 18నెలలుగా ఇసుకదోపిడి చేస్తూ ప్రజా ధనాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఇసుక అక్రమ రవాణా పై మండిపడ్డారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ఇసుక ట్రిప్పర్ 10వేలుకు దొరికితే నేడు వైకాపా ప్రభుత్వం హయాంలో లక్ష రూపాయలు విక్రయిస్తున్నారు. సామాన్యుడు ఇసుక కొనే పరిస్థితి లేదన్నారు. నాగలాపురం మండలం సురుటపల్లినందనం, బయటకొడియంబేడు వద్ద అక్రమఇసుకరవాణా చేస్తూ కోట్లు దోచుకుం >>2

## హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కమిటీ రద్దు 2లో



మంగళవారం వర్చువల్ విధానంలో బటన్ నొక్కి పర్యాటక పోలీసు స్టేషన్లు ప్రారంభిస్తున్న సీఎం జగన్

# ఇక ప్రత్యేక పోలీసు స్టేషన్లు

చేసామన్నారు.ప్రతి దిశ పోలీసు స్టేషన్ పరిధిలోను అత్యధికంగా మహిళా పోలీసు ఉద్యోగులనే ఏర్పాటు చేసామన్నారు.దిశ యాప్ ద్వారా ఎక్కడ మహిళలపై దాడులు,ఇబ్బందులు కలిగినట్లు సమాచారం అందితే అక్కడికి పోలీసు సిబ్బంది చేరుకుని,నేరస్తులపై చర్యలు తీసుకుంటున్నారన్నారు.కేవలం 21రోజుల వ్యవధిలో దిశచట్టం కింద స్త్రీలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను నియంత్రించేందుకు వీలుగా నిందితులపై చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ చట్టపరిధిలో కేసులను విచారించేందుకు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఏర్పాటు చేసామన్నారు.ఫోరెన్సిక్ ల్యాబ్‌లతో సహా నేర నిరూపణ సాంకేతికతలను అందుబాటులో ఉంచామన్నారు.మహిళా సంరక్షణ దిశగా ఏర్పాటుచేసిన దిశ యాప్‌లను 1.20కోట్లు డౌన్‌లోడ్ చేయించామన్నారు.దీని ద్వారా 6వేలమందికిపైగా యాప్‌లద్వారా సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి వెళ్ళి సహకరించామన్నారు.పోలీసులు దిశ యాప్ ద్వారా ఎస్ ఓఎస్ బటన్ నొక్కిన తరువాత క్షణం ఆలస్యం చేయకుండా రక్షణకు ఉప క్రమిస్తున్నారన్నారు.సమాచారం అందించిన వెంటనే స్పందిస్తున్నారన్నారు.అన్నలు,అక్కలు మాదిరిగా బాధితులకు సహకారం అందిస్తున్నారు. అందుకే ఈ యాప్‌లో చేసుకుంటే ఒక అన్న, తమ్ముడు,అక్క అందుబాటులో ఉన్నారని కొనియాడుతున్నారు.గతంలో ఎన్నడులేని విధంగా ఎన్నో సంస్కరణలు అమలు చేస్తున్నామన్నారు. పోలీసులు మీ స్నేహితులే అనే భావనను తీసుకుని రాగలిగామన్నారు.ఇంతకు ముందు జరగని రీతిలో పోలీస్ వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చినట్లు తెలిపారు.పోలీసు స్టేషనల్లో మహిళా కానిస్టేబుళ్ళను రిసెప్షనిస్టులుగా పెట్టి తోడుగా నిలిచే కార్యక్రమం చేపట్టామన్నారు.పర్యాటకులకు అన్ని విధాలుగా భద్రతను కల్పించేందు కోసం ఈ పోలీసుస్టేషన్లను ప్రారంభించినట్లు తెలిపారు. యాత్రికులు నిర్భయంగా పర్యాటక ప్రదేశాల్లో గడపేందుకు ఈ పోలీస్‌స్టేషన్లను ఉపయోగపడుతున్నాయన్నారు. ఇవన్ని పర్యాటకులు,భక్తులు కీలకంగా మహిళా భద్రతతో పాటుగా ఆ ప్రాంతంలో వారికి అవసరాల్ని కలుగకుండా దేసేందుకు చర్యలుగా చేపట్టామన్నారు.పర్యాటక పోలీసు స్టేషన్లకు సంబంధించి ప్రత్యేకమైన టెలిఫోన్ నెంబరు,రేడియో సెట్,ఫస్ట్ ఎయిడ్ బాక్స్,ఆ ప్రాంతానికి సంబంధించి మ్యాప్,అత్యవసర టెలిఫోన్ నెంబర్ల ఇస్తి, ఆ ప్రాంతంలో ఉన్న పర్యాటకులు, యాత్రికులు నిర్భయంగా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా పర్యాటక ప్రాంతాల్లోను, ఆధ్యాత్మిక ప్రాంతాల్లోను నిర్భయంగా గడిపేందుకు అవకాశమైన భరోసా కల్పించే దిశగా ఇక మీదట ఈ పర్యాటక పోలీసు స్టేషన్లు పనిచేస్తాయన్నారు.ఇక ఈ స్టేషనల్లో సగం మంది మహిళా పోలీసులుంటారన్నారు.వీరు మహిళా యాత్రికులు, భక్తులకు అండగా ఉంటారన్నారు.ఈ సదుపాయంతో పర్యాటకులకుందరికి మంచి జరుగుతుందన్నారు.ఈ స్టేషనల్లో పనిచేసే సిబ్బంది అంకిత భావంతో వ్యవహరించాలన్నారు.ప్రభుత్వం తరుపున,ఈ పక్షాన అందరికి పర్యాటక పోలీసుస్టేషన్ల ఏర్పాటు సందర్భంగా మంచి జరగాలనే కోరుతున్నారు.81వేల మంది ,చేనేత కార్మికులకు రూ.24వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో హోంశాఖ మంత్రి తానేటి వనిత,డీజీపీ కేవీ రాజేంద్రనాద్‌రెడ్డి, సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్ రజత్‌భార్గవ్, పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.



నిందితుడిని మీడియాకు చూపిస్తున్న పోలీసులు

### అంధబాలిక హత్యకేసులో

# నిందితుడు రాజు అరెస్ట్

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్త ప్రతినిధి:** తాడేపల్లిలో అంధబాలిక ఏస్తేరు రాణి హత్య కేసులో నిందితుడు కుక్కల రాజును పోలీసులు అరెస్ట్ చేసారు.మంగళవారం అతన్ని మీడియా ముందు ప్రవేశపెట్టారు.జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ వకుల్ జిందాల్ ఈ అంశంపై మాట్లాడుతూ బాలికతో రాజు అసభ్యంగా ప్రవర్తించడాని ఆమె తల్లి మందలించింది. అది మనస్సులో పెట్టుకున్న అతను మరుసటి రోజు ఆమె గొంతుకోసి హత్యచేసాడు. మద్యం మత్తులోనే నిందితుడు ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని గంజాయి తీసుకోలేదని పోలీసులు తెలిపారు.ఇప్పటి వరకు రాజుపై రౌడీషీట్ లేదని తెలిపారు. ఎన్టీఆర్ కట్టపై నివశించే హతురాలు ఏస్తేరుది అత్యంత పేద కుటుంబం.ఆమె తల్లి మనోహరమ్మ కూలీ పనులు చేస్తుంటుంది.తండ్రి గన్నవరం దగ్గర కూలీపనులు చేస్తుంటారు. రాణికి చిన్న వయస్సులోనే కంటి చూపు దెబ్బతింది.తల్లి ఆమెను ఇంటివద్దనే ఉంచి పనులకు వెళ్ళు తుంది. ఈ క్రమంలోవారి ఇంటికి దగ్గరలో ఉంటే నగపోగు దయానందరాజు అలియాస్ కుక్కల రాజు(30) గంజాయి తాగి ఆదివారం సాయంత్రం రాణి ఇంట్లో చోరబడ అసభ్యంగా వ్యవహరించడంతో ఆమె ప్రతిఘటించింది. దాంతో వెళ్ళిపోయాడు. మనోహారం ఇంటికి వచ్చిన తరువాత జరిగింది తల్లికి వివరించింది. ఆమె తన సోదరితో కలిసి రాజును నిలదీయగా అతను తప్పయిందని చెప్పడంతో,పెద్ద మనుష్యుల జోక్యంతో మందలించి వచ్చారు.దీంతో కక్ష పెంచుకున్న రాజు ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత ఇంట్లోకి చోరబడ్డాడు. రాణిపై దాడి చేసాడు. నిందితుడు తనకు తానుగా పోలీసులకు లొంగిపోగా, అతన్ని అరెస్ట్ చేసినట్లు పోలీసులు మీడియాకు తెలిపారు.

# అతడిని గంటలోపే అరెస్టు చేశాం

కలిగితే ప్రభుత్వం స్పందిస్తోందని తెలిపారు.మంగళవారం మంత్రి వనిత మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేసారు.అంధ బాలిక హత్యకేసులో నిందితుడు గంజాయి తీసుకోలేదన్నారు. మద్యం సేవించాడన్నారు.నిందితుడు హతురాలు ఇరుగుపొరుగు వారని తెలిపారు. నిందితుడు వ్యక్తిగతకక్షతో ఈ ఘాతుకానికి పాల్పడినట్లు వివరించారు.అతన్ని కఠినంగా శిక్షిస్తామన్నారు.ముఖ్యమంత్రి జగన్ గంజాయిపై ఉక్కుపాదం మోపారన్నారు.గంజాయి తోటలు ధ్వంసం చేయించి,గిరిజన ప్రాంతాల్లోని ఈ సాగుదారులకు పరివర్తన కార్యక్రమం కింద ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు,సాగుపంటలను కల్పిస్తున్నారన్నారు.గతంలో టీడీపీ హయంలో అనేక అక్రమాలు,మహిళలకు వ్యతిరేకంగా నేరాలు జరిగితే ప్రభుత్వం నిందితుల పక్షాన నిలిచి రాజీలు చేసారన్నారు.పుష్కరాలల్లో తొక్కిసలాట జరిగి 29మందిపోతే చంద్రబాబు ఎందుకు రాజీనామా చేయలేదన్నారు.కందుకూరు,గుంటూర్లుల్లో కలిసి చంద్రబాబు కార్యక్రమాల్లో 11 మంది చనిపోతే ఆయన ఎందుకు ఎంఎల్ఏ పదవికి రాజీనామా చేయలేదన్నారు.

# టిడిపికి ఓ ఛాన్స్ ఇవ్వండి

టున్నారు. జిల్లా మంత్రి పెద్ది రెడ్డి కనుసన్నల్లోనే ఇసుక రవాణా చేస్తూ కోట్లు దోచుకుంటున్నారు. జిల్లా మంత్రి పెద్ది రెడ్డి కనుసన్నల్లోనే ఇసుక గ్రావెల్ దోపిడి జరుగుతుందని ఆరోపించారు. జగన్‌ది అధికార బలం అయితే మనది యువగళం అన్నారు. నాడు ఎన్నికల సమయంలో జగన్ రెడ్డి మద్యం నిషేదం దశలవారీగా అమలు చేసి అక్క చెల్లెమ్మలు వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడుగుతాను అన్నారు. నేడు ప్రభుత్వం దశల వారిగా మద్య దుకాణాలు పెంచుకుంటూ పోతున్నారని ఎద్దేవా చేసారు. టిడిపి పభుత్వం హయాంలో చెరుకు ప్యాక్టరీలు నాలుగు చెరుకు క్రషింగ్ చేస్తున్నాయి. నేడు ప్యాక్టరీలు మూతపడి రైతులకు బకాయిలు చెల్లించుకుండా ప్యాక్టరీ యజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నారు. ధర స్థిరీకరణ చేసి రైతులకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధరల ఇస్తున్నారన్నారు. నేడు రైతులకు ధరల పక్కన పెడితే కనీసం చెరుకు కటింగ్ చేసుకునే పరిస్థితులు లేవన్నారు.

# బిబిసి కార్యాలయాల్లో ఐటి సోదాలు

జెపిసి పోతున్నదని తెలిపారు. కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ మాట్లాడుతూ తమ పార్టీ అదాని వ్యవహారంపై సంయుక్తపార్లమెంటరి కమిటీ విచారణను డిమాండ్‌చేస్తోంటే ప్రభుత్వం బిబిసి వెంటపడుతోందని ఎద్దేవాచేసారు. కేంద్ర ప్రభుత్వం వినాశకాలే విపరీతబుద్ధి అన్నట్లు వ్యవహరిస్తోందని ఆయన ఈసందర్భంగా మాట్లాడుతూ మేం అదాని అంశంపై జెపిసి డిమాండ్‌చేస్తుంటే ప్రభుత్వం మాత్రం బిబిసి వెంటపడుతోందని విమర్శించారు. బిబిసి కార్యాలయాల్లో సోదాలకు సంబంధించి బిజెపి కూడా స్పందించింది. బిబిసి భారత్‌పై విషపూరిత ప్రచారంచేస్తోందని, ఈ ప్రచారానికి కాంగ్రెస్ అజెండా కూడా మద్దతుగా ఉన్నదని విమర్శించింది. ఈ ప్రచారం మొత్తం కాంగ్రెస్ మద్దతుతోనే జరుగుతోందని బిజెపి జాతీయ ప్రతినిధి గౌరవ్ భాటియా అన్నారు. ప్రపంచంలోనే బిబిసి అత్యంత అవినీతికరమైన సంస్థ అని విమర్శించింది బిజెపి ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ ఇందిరాగాంధీ హయాంలో బిబిసిని భారత్‌లో నిషేధించిన అంశాన్ని గుర్తుచేసారు. ప్రధానిమోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ దేశాల్లో మంచి ప్రతిష్టతో ముందుకుపోతుంటే బిబిసి కావాలనే విషం చిమ్ముతోందని ఆయన విమర్శించారు. అదేసమయంలో రాహుల్ గాంధీ, ఆపార్టీ నాయకులు, ఇతర విపక్షాలు కూడా భారత్ అభివృద్ధి చెందడంపట్ల ఎంతో బాధపడుతున్నట్లుగా ఉందని ఆయన ఎద్దేవా చేసారు.

# 250 విమానాల కొనుగోలు

డియా చేపట్టిన తొలి ఆర్డర్‌కాగా ఎయిర్‌ఇండియాను సాధించినతర్వాత చేపట్టిన తొలి ఆర్డర్‌కూడా ఇదే. 17 ఏళ్లక్రితం బోయింగ్‌నుంచి 68, ఎయిర్బస్ నుంచి 43విమానాలను ఎయిర్‌ఇండియా కొనుగోలు చేసింది. అంతేకాకుండా తాజాగా 250 ఎయిర్బస్, 220 బోయింగ్ విమానాల కొనుగోలు విలువ మొత్తం 150 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. వచ్చే ఎనిమిదేళ్లపాటు వీటిని తయారీ సంస్థలు డెలివరీచేస్తాయి.

ఎయిర్‌బస్‌తో ఎయిర్‌ఇండియా ఒప్పందంపై ప్రధానిమోడీ ప్రశంసలుకురిపించారు. ఈ ఒప్పందం కారణంగా భారత్‌ఫ్రాన్స్ మధ్య వ్యూహాత్మక బంధం మరింత బలోపేతం అవుతున్నదన్నారు. పౌరవిమానయానరంగంలో మరింత వృద్ధిచెందాలన్న భారత ఆకాంక్షలను చేరుకోవడంలోనూ ఈ డీల్ ఉపయోగపడనుందన్నారు. గడచిన 8 ఏళ్లలో విమానాశ్రయాల సంఖ్య 74నుంచి 147కి పెరిగిందన్నారు. ఉడాన్ స్కీంద్వారా మారుమూల ప్రాంతాలకుసైతంవిమాన సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రజల సామాజిక ఆర్థిక అభివృద్ధికి దోహదంచేసిందని, రానున్న 15 ఏళ్లలో భారత్‌కు దాదాపు రెండువేల విమానాలు అవసరం ఉంటుందన్నారు. భారత్‌ఫ్రాన్స్ స్నేహపూర్వక బంధానికి ఈ ఒప్పందం మరోమైలురాయి అవుతుందని ఫ్రాన్స్ అద్యక్షుడు మ్యాక్రాన్ అన్నారు.

**SINGAM KUIL GREEN TUESDAY**
**DrawDate on:14/02/23**

| DAY - SINGAM SERIES Dr No:174 | DAY - KUIL SERIES Dr No:174 |
|---|---|
| 1st Prize Rs.100000/- 764655 | 1st Prize Rs.100000/- 185167 |
| 2nd Prize Rs.7000/- 72206 | 2nd Prize Rs.7000/- 49014 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16576 20667 34901 50292 51273 | 00343 01819 17534 31196 36672 |
| 68919 86281 89232 95366 97338 | 45314 47843 50125 51063 81434 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1686 1986 2902 3131 3527 4720 4772 | 0213 2180 4646 5072 5181 5579 6510 |
| 5031 5226 6027 | 6775 7394 7854 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3448 3927 4361 4544 6723 7485 8028 | 3727 3843 4323 4669 5482 6182 6656 |
| 8378 9014 9939 | 8927 9767 9846 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0096 1610 3318 4891 5844 7445 9227 | 0193 1280 3566 4588 5924 7296 8961 |
| 0378 1634 3421 4899 6035 7663 9281 | 0254 1371 3600 4614 6076 7433 8971 |
| 0642 1637 3453 4966 6242 7800 9436 | 0273 1845 3629 4663 6198 7584 9024 |
| 0653 1785 3556 5001 6309 7836 9475 | 0391 1959 3640 4665 6324 7585 9043 |
| 0698 1806 3726 5212 6432 7841 9496 | 0484 2081 3784 4781 6415 7643 9094 |
| 0764 1917 3763 5283 6513 8241 9630 | 0716 2143 3815 4974 6442 7699 9256 |
| 0790 1954 3986 5322 6618 8413 9668 | 0771 2187 3949 4987 6481 7732 9417 |
| 0819 1997 4067 5420 6635 8474 9864 | 0854 2200 3963 5002 6691 7873 9769 |
| 0821 2037 4156 5500 6697 8523 9910 | 0881 2432 4076 5010 6826 8166 9804 |
| 0930 2092 4581 5532 6774 8593 9915 | 1007 2802 4090 5425 6892 8291 9968 |
| 1004 2200 4714 5656 6896 8633 | 1081 2829 4124 5432 6922 8420 |
| 1190 2373 4788 5660 6901 8778 | 1188 2896 4185 5751 6948 8545 |
| 1302 2631 4826 5718 7014 8812 | 1202 2929 4201 5824 6958 8561 |
| 1439 2775 4857 5719 7030 9126 | 1231 3016 4407 5916 7133 8562 |
| 1501 2805 4889 5838 7304 9165 | 1264 3087 4467 5919 7243 8800 |

**ROSA DEAR SUPER TUESDAY**
**DrawDate on:14/02/23**

| DAY - ROSA SERIES Dr No:174 | DAY - DEAR SERIES Dr No:174 |
|---|---|
| 1st Prize Rs.100000/- 691743 | 1st Prize Rs.100000/- 564469 |
| 2nd Prize Rs.7000/- 13082 | 2nd Prize Rs.7000/- 90179 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04145 24893 32640 40082 41777 | 11621 20981 33968 37732 46939 |
| 41892 47633 59690 80498 96933 | 48389 56176 61898 63497 87481 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1166 1327 2320 2555 4368 4391 6089 | 0218 0663 1079 2120 5178 5670 7602 |
| 7892 8554 8626 | 7972 8418 9817 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0041 0056 2540 3974 4021 4563 5513 | 1291 3072 6152 6900 8184 8553 8766 |
| 7024 7518 9024 | 9209 9226 9809 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0021 1704 3023 4813 5946 7419 9358 | 0013 1651 4192 5620 7030 8068 9372 |
| 0038 1744 3039 4830 6065 7587 9373 | 0256 1823 4199 5717 7046 8073 9606 |
| 0296 1748 3070 4843 6357 7708 9424 | 0310 2030 4272 5933 7180 8219 9627 |
| 0376 2054 3382 4851 6413 7785 9508 | 0345 2222 4312 5965 7232 8318 9638 |
| 0490 2096 3423 4958 6488 7825 9589 | 0346 2248 4364 5974 7246 8337 9711 |
| 0571 2110 3618 5082 6494 7912 9719 | 0428 2484 4382 5986 7318 8408 9798 |
| 0653 2211 3621 5312 6495 8037 9776 | 0482 2661 4687 5990 7416 8497 9833 |
| 0845 2249 3784 5375 6560 8198 9929 | 0672 2696 4776 6123 7427 8630 9890 |
| 0919 2295 4050 5505 6619 8340 9951 | 0880 3084 4802 6162 7589 8882 9897 |
| 0934 2583 4051 5585 6624 8401 9997 | 0898 3208 4930 6453 7812 8960 9917 |
| 1351 2646 4064 5601 6661 8594 | 1339 3302 5170 6456 7868 8973 |
| 1526 2679 4102 5660 6673 8743 | 1340 3311 5551 6639 7901 9094 |
| 1677 2810 4119 5793 6832 9014 | 1369 3485 5573 6839 7924 9192 |
| 1681 2853 4485 5828 7112 9214 | 1402 3561 5587 6913 7999 9236 |
| 1683 2854 4567 5857 7391 9264 | 1580 3882 5603 6965 8002 9342 |

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
**DrawDate on:14/02/23**

| DAY - THANGAM SERIES Dr No:174 | DAY - VAIRAM SERIES Dr No:33 |
|---|---|
| 1st Prize Rs.100000/- 239128 | 1st Prize Rs.50000/- 328584 |
| 2nd Prize Rs.7000/- 93910 | 2nd Prize Rs.7000/- 06485 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14482 15408 19823 22227 41745 | 11136 26144 26490 30508 35035 |
| 56430 84843 85171 95581 97476 | 37104 61370 68927 73403 80346 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0537 1505 2105 2367 4497 5014 5299 | 0486 0528 1076 2380 3154 4130 4262 |
| 6239 8694 8725 | 4921 7202 9668 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0600 4024 4415 5886 6124 6283 6345 | 0021 1354 1641 3030 3368 4355 5013 |
| 7295 7334 9295 | 7975 8549 9404 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0026 1275 2311 3969 5108 7550 8573 | 0120 1236 3769 5645 6544 7717 8725 |
| 0044 1276 2381 4043 5250 7570 8839 | 0235 1244 4069 5649 6671 7908 8912 |
| 0138 1329 2410 4099 5470 7580 8880 | 0316 1358 4127 5662 6735 8018 9243 |
| 0308 1494 2710 4236 5696 7784 8896 | 0417 1457 4356 5836 6838 8022 9391 |
| 0362 1526 2777 4278 5832 7788 8986 | 0461 1865 4466 5901 6868 8096 9423 |
| 0369 1563 2857 4320 5870 7924 9049 | 0482 2045 4504 5949 7001 8119 9446 |
| 0451 1658 2928 4371 5991 7991 9372 | 0625 2086 4543 5954 7169 8120 9496 |
| 0596 1743 2975 4420 6253 8000 9850 | 0684 2095 4674 5967 7254 8154 9617 |
| 0650 1842 2985 4596 6567 8110 9889 | 0798 2176 4824 6020 7306 8189 9640 |
| 0706 1875 3112 4707 6568 8350 9890 | 0817 2197 4883 6071 7312 8359 9837 |
| 0800 1906 3275 4875 6815 8368 | 0819 2326 4979 6088 7343 8537 |
| 0828 2168 3406 4885 6895 8420 | 0829 2613 5187 6098 7523 8539 |
| 1024 2209 3450 4988 7049 8495 | 0894 2766 5252 6134 7525 8566 |
| 1139 2242 3800 4995 7071 8496 | 1105 3249 5311 6305 7633 8638 |
| 1201 2301 3922 5030 7307 8562 | 1227 3281 5626 6539 7690 8644 |

**NALLANERAM MANI CHANCE TUESDAY**
**DrawDate on:14/02/23**

| DAY - NALLANERAM SERIES Dr No:174 | DAY - MANI SERIES Dr No:33 |
|---|---|
| 1st Prize Rs.50000/- 542920 | 1st Prize Rs.50000/- 941352 |
| 2nd Prize Rs.7000/- 91830 | 2nd Prize Rs.7000/- 46290 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08052 15107 16178 29373 44688 | 06438 07603 24861 28466 36180 |
| 46844 52053 57333 75772 92837 | 48291 71591 77822 83730 84552 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1277 1691 3887 4672 5186 5806 6311 | 1707 2664 3031 5525 6568 7937 8193 |
| 7856 8092 9949 | 8367 8608 9515 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1092 2568 3625 4253 4516 5204 5506 | 0306 2085 3242 5940 6794 7175 7507 |
| 5749 6402 9956 | 9136 9366 9437 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0014 1074 2126 3836 5338 7106 8720 | 0081 1870 3493 4853 5905 7920 9067 |
| 0050 1098 2437 4113 5520 7116 8750 | 0162 1881 3618 4929 6107 7996 9135 |
| 0311 1176 2481 4308 5585 7156 8781 | 0203 1953 3769 5155 6312 8097 9308 |
| 0391 1280 2929 4310 5703 7206 8900 | 0464 2024 3902 5251 6423 8155 9416 |
| 0408 1294 2983 4364 5867 7498 8904 | 0469 2109 3978 5308 6739 8329 9463 |
| 0409 1332 3006 4417 6143 7862 8910 | 0670 2139 4162 5317 6761 8376 9466 |
| 0448 1337 3037 4471 6184 7916 9347 | 1055 2275 4252 5405 6922 8384 9469 |
| 0459 1412 3084 4472 6245 7985 9468 | 1134 2367 4358 5406 7137 8694 9690 |
| 0552 1442 3189 4575 6404 8208 9598 | 1227 2568 4413 5447 7214 8752 9942 |
| 0684 1479 3325 4591 6406 8259 9691 | 1267 2634 4430 5516 7326 8776 9968 |
| 0790 1517 3394 4613 6430 8429 | 1275 2668 4473 5527 7359 8791 |
| 0808 1656 3525 4716 6617 8483 | 1337 2818 4553 5536 7406 8817 |
| 0962 1899 3599 4798 6877 8566 | 1513 3005 4636 5577 7491 8852 |
| 1005 2072 3793 4906 6929 8632 | 1643 3186 4638 5578 7757 8860 |
| 1068 2097 3800 5009 7035 8634 | 1747 3401 4739 5658 7826 9002 |

**KUMARAN VISHNU MOON TUESDAY**
**DrawDate on:14/02/23**

| DAY - KUMARAN SERIES Dr No:174 | DAY - VISHNU SERIES Dr No:174 |
|---|---|
| 1st Prize Rs.50000/- 275845 | 1st Prize Rs.50000/- 134817 |
| 2nd Prize Rs.7000/- 59181 | 2nd Prize Rs.7000/- 54409 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00068 08199 19316 21745 26153 | 18022 18209 18923 21252 21811 |
| 28364 30398 36872 44594 68872 | 31474 53269 66843 69574 73819 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0075 0680 2405 2656 3545 4367 5858 | 1304 2064 3567 4421 4707 4974 7414 |
| 5986 6030 7733 | 7467 8843 9046 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0732 1028 1049 3785 3854 4717 5107 | 0702 0722 1522 2810 3195 4399 5281 |
| 6300 6532 7898 | 6441 8735 8779 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0097 1791 3588 5780 7133 8379 9342 | 0375 1801 3207 4627 6079 7473 9124 |
| 0159 2008 3829 5794 7148 8435 9345 | 0387 1885 3289 4642 6138 7502 9279 |
| 0297 2185 4375 5927 7184 8504 9366 | 0427 1893 3341 4772 6167 7629 9338 |
| 0521 2244 4390 5940 7187 8746 9441 | 0509 1948 3515 4921 6338 7882 9466 |
| 0549 2303 4427 5966 7269 8797 9465 | 0662 1970 3606 5115 6492 8024 9548 |
| 0630 2455 4790 5990 7277 8808 9519 | 0769 1992 3676 5122 6539 8107 9566 |
| 0635 2490 4796 6026 7334 8819 9587 | 0921 2168 3776 5191 6737 8173 9666 |
| 0755 2831 4848 6038 7374 8861 9615 | 0987 2221 3936 5208 6806 8184 9748 |
| 0801 2835 4967 6116 7462 8882 9627 | 1088 2250 4044 5318 6857 8400 9873 |
| 0894 2892 5081 6117 7540 8986 9809 | 1258 2296 4121 5334 7018 8648 9890 |
| 1168 3052 5165 6130 7549 9025 | 1362 2332 4166 5416 7170 8728 |
| 1320 3098 5243 6402 7567 9081 | 1364 2508 4274 5435 7208 8802 |
| 1336 3376 5319 6486 7591 9204 | 1536 2817 4330 5731 7216 8808 |
| 1618 3525 5532 7053 7603 9295 | 1687 2858 4394 6031 7237 8825 |
| 1647 3575 5590 7123 7944 9319 | 1707 2919 4447 6037 7375 8986 |

**SWARNALAXMI LION CORAL TUESDAY**
**DrawDate on:14/02/23**

| SWARNALAXMI SERIES Dr No:174 | DAY - LION SERIES Dr No:33 |
|---|---|
| 1st Prize Rs.50000/- 952147 | 1st Prize Rs.50000/- 638490 |
| 2nd Prize Rs.7000/- 52968 | 2nd Prize Rs.7000/- 51854 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17219 17708 28631 39443 41636 | 16703 27620 38747 49474 51381 |
| 52365 63801 74320 85229 96521 | 62414 73292 73766 84221 95109 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0979 2901 4558 5514 6910 7502 7863 | 1669 2622 2641 3069 3220 4756 5212 |
| 8028 8801 9736 | 6122 6211 6930 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1890 2617 3539 5869 5879 7508 7669 | 0270 0345 0574 1241 4225 4358 5930 |
| 8834 9052 9260 | 6197 8762 9626 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0030 1036 2836 3750 5113 6152 8690 | 0074 1449 2907 4249 5939 8031 8969 |
| 0056 1091 2859 3754 5198 6206 8731 | 0151 1451 2915 4270 6106 8050 8970 |
| 0342 1094 2872 3950 5226 6509 8830 | 0325 1478 3174 4363 6343 8057 8973 |
| 0343 1550 2911 3984 5361 6955 9061 | 0354 1532 3203 4535 6454 8252 9081 |
| 0354 1796 3037 4026 5395 6996 9139 | 0468 1544 3285 4577 6469 8298 9261 |
| 0518 1833 3173 4033 5462 7062 9414 | 0555 1648 3384 4691 6696 8301 9348 |
| 0525 2034 3191 4140 5463 7097 9658 | 0669 1744 3559 4782 6797 8330 9593 |
| 0618 2077 3216 4203 5504 7127 9794 | 0809 2016 3562 4986 6818 8369 9841 |
| 0630 2232 3226 4450 5522 7487 9861 | 0898 2082 3637 5353 6867 8413 9864 |
| 0691 2257 3283 4484 5625 7646 9926 | 1139 2483 3711 5371 7300 8510 9913 |
| 0821 2261 3481 4531 5670 7767 | 1195 2489 3830 5512 7513 8610 |
| 0844 2519 3601 4635 5712 8012 | 1202 2543 3869 5534 7603 8831 |
| 0845 2587 3625 4653 5984 8157 | 1349 2589 3884 5579 7610 8844 |
| 0892 2610 3642 4766 6073 8230 | 1358 2645 4158 5605 7661 8882 |
| 0975 2628 3731 4889 6142 8443 | 1370 2881 4168 5822 8011 8893 |

# హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కమిటీ రద్దు



బెంగళూరులో ఏరో ఇండియా సందర్భంగా నిర్వహించిన రక్షణమంత్రుల సదస్సులో రాజ్‌నాథ్ తదితరులు

### జస్టిస్ లావు నాగేశ్వరరావు నాయకత్వంలో ఏకసభ్యకమిటీ ఏర్పాటు చేసిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ:** హైదరాబాద్‌క్రికెట్ అసోసియన్ కమిటీ రద్దు అయింది. భారత సర్వోన్నత న్యాయస్థానం తీర్పుచెపుతూ ప్రస్తుతం హెచ్‌సిఎలో ఉన్న కమిటీని రద్దుచేసి ఆస్థానంలో ఏకసభ్య కమిటీని నియమించింది. ఈ నూతన కమిటీకి జస్టిస్ లావునాగేశ్వరరావు నాయకత్వంలోపనిచేస్తుంది. ఇకపై హెచ్‌సిఎ వ్యవహారాలన్నీ ఈ కమిటీయే చూసుకుంటుందని స్పష్టంచేసింది. కొత్త కమిటీ ఆధ్వర్యంలోనే హెచ్‌సిఎ ఎన్నికలు నిర్వహించాలని సీనియర్‌న్యాయవాది సిద్ధార్థదవే కోరారు. గతంలో లావునాగేశ్వరరావు ఆధ్వర్యంలోనే ఇండియన్ ఒలింపిక్‌సంఘం ఎన్నికలకళావాల ఖరారయిందని ఆయన సుప్రీంకోర్టుకు నవివరించారు. ఇప్పటికే ఐఒఎ ముసాయిదా రాజ్యాంగాన్ని పర్యవేక్షిస్తుననఆనరనికూడా తెలిపారు. ఆయన వాదనలు విన్న సుప్రీంకోర్టు సానుకూలంగా స్పందించింది. జస్టిస్ లావునాగేశ్వరరావుఇచ్చే నివేదికను బట్టి తదుపరి ఆదేశాలు జారీచేస్తామని ప్రకటించింది. హెచ్‌సిఎలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయని చాలా రోజులుగా ఆరోపణలు వస్తున్న సంగతి తెలిసిందే. టీమిండియా మాజీ కెప్టెన్ అజహారుద్దీన్ నేతృత్వంలోఉన్న హెచ్‌సిఎపై ఇదే కమిటీలోనిమరికొందరు విమర్శల వర్షం కురిపించారు. అలాగే గత ఏడాది టి20 మ్యాచ్ సమయంలో టికెట్ల అమ్మకాలపరంగా పెద్ద రగడ జరిగింది. అన్ని టికెట్లు ఆన్‌లైన్లఓ అమ్మాలని డిమాండ్లు వచ్చాయి. అయితే వీటిని అజహర్ కార్యవర్గం పట్టించుకోలేదు. దీనిపై తెలంగాణ క్రీడామంత్రి కూడా సీరియస్ అయ్యాయి. టికెట్ల అమ్మకాల్లో లోపాలుంటే సహించబోమన్నారు. మరికొన్ని రోజుల్లోనే ఐపిఎల్‌ప్రారంభం కానున్న నేపథ్యంలో ఉప్పల్‌స్టేడియంలో మ్యాచ్‌లు ఉంటాయి. వీటి టికెట్లను ఎలా అమ్ముతారో అని ఇప్పటికే కొందరు సందేహాలు వెలిబుచ్చారు. ఇలాంటిక్రమంలో సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. వర్గపోరుతో హెచ్‌సిఎలో కుమ్ములాటలు జరుగుతున్నాయని వినిపిస్తున్న నేపథ్యంలోకొత్త కమిటీ అయినాపరిస్థితిని చక్కదిద్దుతుందన్న ఆశలతో క్రికెట్ ఫాన్స్ ఎదురుచూస్తోంది.

# తెలంగాణలో 11వేల సభలకు ప్లాన్

## బిజెపి భయంతోనే కాంగ్రెస్, బిఆర్ఎస్ దగ్గరవుతున్నాయి

### బిజెపి తెలంగాణ ఇంచార్జ్ తరుణ్‌చుగ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసేందుకు బిజెపి అన్ని ప్రయత్నాలు చేస్తుందని బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్ అన్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలో త్వరలోనే జన సంఘ్ సభలు నిర్వహిస్తామన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్‌తో రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ భేటి అయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఫీల్డ్ నుంచి వెళ్లిపోయిందని ఎద్దేవా చేశారు. ఎవరైనా గెలుస్తామని చెప్తారు. కానీ కాంగ్రెస్ నేతలు ఓడిపోతామని చెపుతున్నారని అన్నారు. ఓడిపోతామని తెలిసికూడా యాత్రలు ఎందుకూ అంటూ ప్రశ్నించారు. 119 స్థానాల్లో బిజెపి గెలుస్తుందని, ఎన్నికలకు ముందు సపరేటుగా పోటీ చేసి ఎన్నికల తరువాత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామంటే అది ప్రజలను మోసం చేయడమే అన్నారు. మోడి నిజాయితీ పరులు కాబట్టి ప్రజలు మాకే ఓటేస్తారని ధీమా వ్యక్తంచేశారు. సిఎం కెసిఆర్ ఇంకా ఈటల రాజేందర్ తన మనిషి అనుకుంటున్నారన్నారు. తెలంగాణ నూతన సచివాలయంపై మరోసారి స్పందించారు. సచివాలయం డోమ్ కూల్చివేస్తామన్న మాటలకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. తెలంగాణ సచివాలయంపై తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టి పడే విధంగా రూపొందిస్తామన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, లెఫ్ట్ పార్టీలు కలిసి పోటీ చేస్తాయని, దీనిపై ఢిల్లీలో ఒప్పందం కుదుర్చుకున్నాయన్నారు. అనంతరం తరుణ్‌చుగ్ మాట్లాడుతూ త్వరలోనే ప్రజాసంగ్రామ యాత్ర రెండో దశ మొదలవుతుందన్నారు. మార్చి 31వ తేది వరకు ఈ సమావేశాలు సభలు నిర్వహిస్తామన్నారు. ప్రధానమంత్రి బహిరంగ సభ త్వరలో నిర్ణయిస్తామన్నారు. తెలంగాణ ప్రజలకు ప్రధానమంత్రిపై, బిజెపిపై నమ్మకం ఉందన్నారు. ప్రధానమంత్రి నేతృత్వంలో తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కారు వస్తుందన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ అవినీతి, కుటుంబ పాలన కొనసాగుతుందని మండి పడ్డారు. తెలంగాణలో అవినీతి గల్లీ స్థాయి నుంచి ఢిల్లీ పంజాబ్ స్థాయి వరకు వచ్చిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ప్రజల సమస్యలపై కాకుండా కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధానిని విమర్శించేందుకు పెట్టుకున్నారన్నారు. సిఎం కెసిఆర్ డిప్రెషన్‌లో ఉన్నాడని, కాంగ్రెస్ పార్టీ వెంటిలేటర్‌పై ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ కలలుగనేది ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కలలు కంటుందని వ్యంగ్రాస్థాలు సంధించారు. కుటుంబ పాలన, అవినీతి పాలన, రైతుల వ్యతిరేక పాలన, నిరుద్యోగ వ్యతిరేక పాలన బిఆర్ఎస్ ప్రభుత్వానిది అన్నారు. బిఆర్ఎస్ పార్టీ బీ టీం కాంగ్రెస్ పార్టీ అని, ప్రధానమంత్రి నరేంద్రమోడి అధ్యక్షతన బిజెపి తెలంగాణ అధికారంలోకి వస్తుందన్నారు. 119 స్థానాల్లో బిజెపి పోటీ చేస్తుందన్నారు. పార్టీ స్టేట్ చీఫ్ బండి సంజయ్ నేతృత్వంలో ప్రజాగోస బిజెపి భరోసా నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా 11వేల సభలు నిర్వహించనున్నట్లు చుగ్ చెప్పారు. ప్రతి పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో 100కు తగ్గకుండా సభలు జరుపుతామని స్పష్టం చేశారు. ఈ మీటింగ్స్‌కు కేంద్ర మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు హాజరవుతారని అన్నారు. చివరగా హైదరాబాద్‌లో ప్రధాని మోడి అధ్యక్షతన భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నట్లు తరుణ్‌చుగ్ చెప్పారు. రాష్ట్రంలో బిజెపి బలోపేతం కోసం బండి సంజయ్ నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజా సంగ్రామ యాత్ర ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నారని ప్రశంసించారు.

## వారం - వర్జ్యం

**15-2-2023 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ

దశమి రా.12-51; జ్యేష్ఠ రా.08-32

వర్జ్యం లేదు

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులు అధిక శ్రమ చేయాల్సి ఉంటుంది. చిరు వ్యాపారులకు పోటీ.

**వృషభం:** హోల్ సేల్ వ్యాపారులకు సామాన్యం. ఉత్సాహంగా గడుస్తుంది.

**మిథునం:** స్త్రీలకు శుభ యోగం. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**కర్కాటకం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. స్థిరాస్తులు లభిస్తాయి.

**సింహం:** ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తి. చర్చలు వాయిదా.

**కన్య:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఉద్యోగం లభిస్తుంది. సొంతింటి స్వప్నం సాకారం.

**తుల:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రముఖులతో పరిచయం.

**వృశ్చికం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. అనుకోని ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**వృశ్చికం:** పెట్టుబడులు లాభిస్తాయి. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. గృహ ప్రాప్తి.

**మకరం:** ఆరోగ్య సమస్యలుంటాయి. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కుంభం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. వివాదాలకు దూరంగా ఉండండి.

**మీనం:** సాహస నిర్ణయాలు అమలు. అన్ని వ్యవహారాల్లో మీదే విజయం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నేటి నుంచి మూడవ రైల్వే లైన్ నిర్మాణం పనులు

## రైలు రవాణా వ్యవస్థకు అంతరాయం

## పలు రైళ్ల రద్దు

## మరికొన్ని పాక్షికం..

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ డివిజన్, ఖాజీపేట-బల్హార్షా సెక్షన్ లోని మకొడి-విరుర్ రైల్వే స్టేషన్ల మధ్య జరుగుతున్న 3వ రైల్వేలైన్ నిర్మాణపు పనులు తుది దశకు చేరుకున్నాయి. దీంతో ఈ రైలు వర్గానికి రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధాన పరిచే నాన్-ఇంటర్లాకింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను రద్దు చేయడం తోపాటు మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఖాజీపేట నుంచి బల్హార్షా వెళ్లే నెంబర్ 17035 ఎక్స్‌ప్రెస్ రైలును ఫిబ్రవరి 15 నుంచి 24 వరకు రద్దు చేశారు. అలాగే బల్హార్షా నుంచి ఖాజీపేట వెళ్లే నెంబర్ 17036 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 16 నుంచి 25 వరకు, సికింద్రాబాద్ నుంచి సిర్పూర్ కాగజ్ నగర్ వెళ్లే నెంబర్ 12757 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15 నుంచి 24 వరకు, సిర్పూర్ కాగజ్‌నగర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 12758 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15 నుంచి 24 వరకు నాందేడ్ నుంచి నిజామాబాద్ వెళ్లే నెంబర్ 07854 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 14 నుంచి 24 వరకు, నిజామాబాద్ నుంచి నాందేడ్‌వెళ్లే నెంబర్ 07853 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 16 నుంచి 25 వరకు, కాచిగూడ నుంచి కరీంనగర్‌వెళ్లే నెంబర్ 07793 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 15 నుంచి 24 వరకు కరీంనగర్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07794 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 14 నుంచి 24 వరకు, పూర్ణా నుంచి ఆదిలాబాద్‌వెళ్లే నెంబర్ 07776 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్, కాచిగూడ నుంచి నిజామాబాద్ వెళ్లే నెంబర్07596 ఎక్స్‌ప్రెస్, నిజామాబాద్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07593 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్, ఖాజీపేట నుంచి సిర్పూర్ కాగజ్‌నగర్ వెళ్లే నెంబర్ 17003 ఎక్స్‌ప్రెస్, బల్హార్షా నుంచి ఖాజీపేట వెళ్లే నెంబర్ 17004 ఎక్స్‌ప్రెస్‌ను, సిర్పూర్ టౌన్ నుంచి కరీంనగర్ వెళ్లే నెంబర్ 07766 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను కరీంనగర్ నుంచి నిజామాబాద్ వెళ్లే నెంబర్ 07894 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 14 నుంచి 24 వరకు రద్దు చేశారు. కరీం నగర్ నుంచి సిర్పూర్ నగర్ వెళ్లే నెంబర్ 07765 ఎక్షప్రెస్‌ను, నిజామాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే నెంబర్ 07893 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 16 నుంచి 25 వరకు రద్దు చేశారు.

**పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు:** దోన్ నుంచి నిజామాబాద్ వెళ్లే నెంబర్ 11409 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును ఈ నెల 14 నుంచి 24 వరకు నాందేడ్-నిజామాబాద్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. నిజామాబాద్ వెళ్లే నెంబర్ 11409 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును ఈ నెల 14 నుంచి 24 వరకు నాందేడ్-నిజామాబాద్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. నిజామాబాద్ నుంచి పూణే వెళ్లే నెంబర్ 11410 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15 నుంచి 24 వరకు, పంఢాపూర్ నుంచి నిజామాబాద్ వెళ్లే నెంబర్ 01414 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 15 నుంచి 24 వరకు, నిజామాబాద్ నుంచి పంఢాపూర్ వెళ్లే నెంబర్ 01413 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15 నుంచి 25 వరకు నిజామాబాద్-నాందేడ్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. ఆదిలాబాద్ నుంచి పర్లి వెళ్లే నెంబర్ 07775 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 16 నుంచి 25 వరకు ఆదిలాబాద్-పూర్ణల మధ్య, భద్రాచలం నుంచి బల్హార్షా వెళ్లే నెంబర్ 17033 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15 నుంచి 24 వరకు వరంగల్లు- బల్హార్షాల మధ్య, సిర్పూర్ టౌన్ నుంచి భద్రాచలం వెళ్లే నెంబర్ 17034 ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 15 నుంచి 24 వరకు సిర్పూర్ టౌన్-వరంగల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లురైల్వే వర్గాలు తెలిపాయి.

# రైళ్లపై రాళ్లు విసరడం చట్టరీత్యా నేరం

## రైల్వే ఆస్తులకు నష్టం కలిగించవద్దు

## ప్రజలకు దక్షిణ మధ్య రైల్వే విజ్ఞప్తి

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** రైళ్లపై రాళ్ల విసరడం, రువ్వడం వంటి దుశ్చర్య కార్య కలాపాలకు పాల్పడటం ద్వారా రైల్వే ఆస్తులకు నష్టం కలిగించ వద్దని దక్షిణ మధ్య రైల్వే ప్రజానీకానికి విజ్ఞప్తి చేసింది. జాతీయ ఆస్తులలో అంతర్భాగమైన రైల్వే శాఖ ఆస్తులపై, రైళ్లకు విఘాతం, రైల్వే వ్యవస్థకు నష్టం కలిగించే సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఉంటుందని దక్షిణ మధ్య రైల్వే హెచ్చరించింది. కేవలం సేవ దృక్పథ భావంతో, అనేక విపత్కర పరిస్థితుల్లో దేశ ప్రజల అవసరాలను, దేశాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని జాతీయ రైల్వే 160 సంవత్సరాలుగా దేశ ప్రజలకు విశిష్ట సేవలందిస్తున్న రైల్వే శాఖకు చెందిన రైళ్లపై, వందేభారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లపై గుర్తు తెలియని వ్యక్తులు రైళ్లపై రాళ్ల వినడం/రువ్వడాన్ని రైల్వేశాఖ తీవ్రంగా పరిగణిస్తుందని ఈ తరహా సంఘటనలు, సంఘ వ్యతిరేక, విద్రోహ చర్యల కారణంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలగటమే కాకుండా, రైల్వే వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైల్వే శాఖ పేర్కొంది. కావున రైళ్లపై రాళ్ల విసరడం/రువ్వడం వంటి దుశ్చర్య కార్యకలాపాలకు పాల్పడటం ద్వారా రైల్వే ఆస్తులకు తీవ్ర స్థాయిలో నష్టం వాటిల్లుతుందని, రైల్వే ఆస్తులకు ఎలాంటి నష్టం కలిగించ వద్దని ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే ప్రజలకు విజ్ఞప్తి చేసింది.



జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతున్న ఎఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

# మావోయిస్టుల ప్రాబల్యం తగ్గింది

## గిరిజన యువతకు ఉపాధి కల్పనపై పోలీసులు కృషి

## రంపచోడవరం ఎఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** తూర్పుమన్యంలో మావోయిస్టులు ప్రాబల్యం తగ్గిందని రంపచోడవరం ఎఎస్పి అధిరాజ్‌సింగ్ రాణా అన్నారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా వచ్చారు. ఎఎస్పికి రాజవొమ్మంగి, జెడ్డంగి ఎస్ఐలు పుష్పగుచ్ఛాలను ఇచ్చి ఆహ్వానించారు. అనంతరం జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఆయుధ గదిని చూసారు. స్పందన సెల్‌ను చూసి, రికార్డుల తనిఖీలను నిర్వహించారు. పాత్రికేయులుతో మాట్లాడుతూ గిరిజన యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా జిడి కానిస్టేబుల్స్‌కు ఎంపికలో గిరిజన యువకులకు రంపచోడవరంలో వైటిసి సెంటర్ నందు ఉచిత వసతులతో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. స్ఫూర్తి, ప్రేరణ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. గంజాయి, సారా వంటి అసాంఘిక కార్యక్రమాల జోలికి వెళ్ళకుండా పరివర్తన అనే కార్యక్రమం ద్వారా తమ పోలీసులు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు నిబంధనలు పాటించని వాహనదారులకు అపరాధ రుసుం వేస్తున్నామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపటంపై ప్రత్యేక దృష్టి సారించి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను వాహన తనిఖీల్లో చేస్తున్నారన్నారు. ఏరియా డామినేషన్, కల్వర్టు చెకింగ్ వంటి విధులను చేస్తున్నారని తెలిపారు. పాత నేరస్థులు మరలా నేరాలకు పాల్పడితే పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. గంజాయి, సారా వైపు వెళ్ళే వారిని నివారిస్తూ ప్రత్యామ్నాయ జీవనోపాధులు కల్పనకు పోలీసులు కృషి చేస్తున్నామని వివరించారు. ఈకార్యక్రమంలో ఎఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా, ఎస్ఐలు కె.షరీఫ్, తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, అడిషినల్ ఎస్ఐ యం.యస్. యన్.రాజు,ఎఎస్ఐలు వై.యస్.లత, పి.సత్తిబాబు, హెడ్‌కానిస్టేబుల్‌లు కిషోర్, కేశవ్,మధన్, పాండురంగ, కానిస్టేబుల్ గంగాధర్ పాల్గొన్నారు.

# దేశంలో టెర్రరిజం తగ్గుముఖం

## రాజధానిగా విశాఖ మంచి నిర్ణయం

## తిరుమలలో అఖిలభారత ఉగ్రవాద వ్యతిరేక కూటమి చైర్మన్ బిట్టా



**తిరుమల,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలో నరేంద్రమోడీ నాయకత్వంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత భారతదేశంలో టెర్రరిజం తగ్గుముఖం పట్టిందని, ఇతర దేశాలకు భారత్ ధీటుగా నిలబడుతోందని అఃలభారత ఉగ్రవాద వ్యతిరేక కూటమి చైర్మన్ మణీందర్ సింగ్ జీత్ బిట్టా వ్యాఖ్యానించారు. నార్కో టెర్రరిజాన్ని అంతమొందించడానికి విద్యార్థులకు మంచి విద్యను అందించాలన్నారు. ఉగ్రవాదం పట్ల ప్రధాని మోదీ ఎక్కడా రాజీపడటం లేదని అన్నారు. భారతదేశం అభివృద్ధి ధ్యేయంగా పనితీరు సాగిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలను కలుపుకుని కేంద్ర బలగాలు పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాల ముందు వచ్చినప్పటికంటే ఆంధ్రప్రదేశ్ ఇప్పుడుబాగా అభివృద్ధి చెందిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వం మంచి పరిపాలన అందిస్తోందని బిట్టా కితాబిచ్చారు. విశాఖ రాజధానిగా నిర్ణయించడం మంచి నిర్ణయమని అన్నారు. పేదప్రజలకు అందిస్తున్న పథకాలు దేశానికే ఆంధ్రప్రదేశ్ ఆదర్శవంతంగా ఉం దన్నారు. టర్కీపాలకులు పాకిస్థాన్‌కు అనుకూలంగా ఉన్నా ఆపద సమయంలో మాన వత్వంతో భారత్ ఆదుకుంటుందన్నారు. తమిళ నాడు ప్రభుత్వం ఎల్‌టిటిఇ ప్రభాకరన్ విధానాలకు అనుకలమా?లేక భారతదేశపు విధానాలకు అనుకూలమా అనేది స్పష్టం చేయాలని పేర్కొన్నారు. రాజీవ్‌గాంధీని చంపినవారిని కూడా విడిచిపెట్టామని బిట్టా తెలిపారు. విద్యార్థులకు మంచి విద్యను అందించినపుడే భారతదేశం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అఖిలభారత ఉగ్రవాద వ్యతిరేక కూటమి చైర్మన్ బిట్టా మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆయన వేం కటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు శ్రీవారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం బిట్టా అతిధిగృహంలో మీడి యాప్రతినిధులతో పలు అంశాలపై మాట్లాడారు.

# కన్నుల పండువగా కైలాసనాథుని ధ్వజారోహణం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శాస్త్రోక్తంగా, కన్నుల పండుగా కైలాసనాథుని తిరునాళ్ళకు ధ్వజపూజలు నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్నం 1 గంటకు పూజల్ని ప్రారంభించారు. సోమవారం సాయంత్రం భక్త కన్నప్ప ధ్వజారోహణ తరువాత బ్రహ్మోత్స వాలకు శ్రీకారం కాగా స్వామి ధ్వజారోహణ ప్రారంభోత్సవం అని చెప్ప వచ్చు. ఉదయం పట్టణ ప్రజలకు దాతలు అందించిన కొత్త వెండిపల్లకీల్లో స్వామి అమ్మవార్లు దర్శనమిచ్చి ఆలయానికి చేరుకున్న తరువాత స్వామి గర్భగుడి ఎదురుగా స్థానిక సంప్రదాయం మేరకు పంచమూర్తుల్ని ప్రతిష్టించారు. వెండిపల్లకిలో భోళాశంకరుని, దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారిని పడమర దిక్కుగా ప్రతిష్టించగా ఎదురుగా ధ్వజ స్థంభం తూర్పు అభిముఖంగా దర్శన మిచ్చింది. అలాగే ఉత్తరాభిముఖంగా వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని దక్షిణాభిముఖంగా వినాయకుని ప్రతిష్టించారు. ఆలయ ప్రధానర్చకులు సంబంధం, కరుణాకర్ గురుకుల్స్ పర్యవేక్షణలో దీక్షా గురుకుల్స్ డాక్టర్ స్వామినాధన్(చియ్యా) గురుకుల్ వరదా గురుకుల్, వేదపండితులు,పౌరోహితులు అర్ధగిరి, శ్రీనివాస శర్మ వేదమంత్రాల్ని పఠిస్తుండగా అష్టదిక్పాలకులు,పంచపాలకులు,వరుణదేవుని కలశాల్ని ప్రతి ష్టించారు. వాటి ముందు ప్రధాన కలశాన్ని దాని ముందు హోమాన్ని ఏర్పాటు చేశారు. శాస్త్రోక్తంగా సంకల్పం జరిపారు. స్వామి అమ్మవార్లకు పండ్లు,పత్రి,పూలతో కూడిన పళ్ళెముల్ని ఊరేగింపుగా నాయకులు, అధికారులు తీసుకొని ధ్వజస్థంభం నుంచి స్వామి గర్భగుడిలో ప్రదక్షిణలు జరిపారు. అనంతరం మళ్ళీ హోమాలు జరిపారు. ఆలయ సంప్రదాయం మేరకు సుమారు రెండు గంటలకుపైగా వేదపండితుల వేదఘోషతో కార్యక్రమాలు సాగాయి. అనంతరం శాస్త్రోక్తంగా మొదట ఆలయం నుంచి ధ్వజ మింటిని ఆధిరోహించారు.ఆ తాడుతో పాటు ధ్వజ సంకేతం కల్గిన పటాన్ని ధ్వజస్థంభంమీదికి అధిరోహింపజేసారు. అనంతరం భక్తి శ్రద్ధలతో పూజలు, వేదమంత్రాలతో పునీతమైన కలశాల్లోని నీటితో ధ్వజస్థంభానికి అభిషేకాలు జరిపారు.బలి ముద్దల నివేదన జరిపాక ఉత్సవర్లకు ధూపదీప నైవేద్యం సమర్పించారు.అనంతరం గర్భాలయంలో మూలవిరాట్టుకు దీపారాధన జరిపారు. దాంతో ధ్వజారోహణ కార్యక్రమాలు ముగిశాయి. అనంతరం ధ్వజస్తంభానికి పూలవర్షంతో కనువిందు చేయడం కమనీయదృశ్యంగా మారింది. ఈ కార్యక్రమాల్లో ఉభయదారులు బయ్యా నాగమ్మకుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఏర్పాట్లను ఇఒ వికె సాగర్‌బాబు వ్యక్తిగతంగా పర్యవేక్షించారు. వచ్చిన భక్తులకు ఉభయదారులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా ఇఇ మురళీధర్ రెడ్డి, డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,శానిటరీ ఇన్స్పెక్టర్ రఘునాథ్‌రెడ్డి, ఎఇఒలు సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్,వెంకటమునిరెడ్డి సుదర్శనం, పిఆర్ఓ సుబ్రమణ్యం రెడ్డి పర్యవేక్షణలో ,వారి సిబ్బంది పర్యవేక్షించారు.

కాగా ఈ కార్యక్రమాలకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,స్థానిక శాస నసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సతీమణి బియ్యపువాణి, తనయ పవిత్రారెడ్డి, సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ,శ్రీదేవి,పాలమంగళం నీల,గోపి గౌడ్,పాలమంగళం రవి, తదితరులు పాల్గొన్నారు.



ధ్వజస్థంభంపై చీరలు అధిరోహించిన అనంతరం పూలవర్షం

# చంద్రబాబు పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

**కాకినాడ,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** నేటినుండి మూడు రోజులపాటు కాకినాడజిల్లాలోని పలు గ్రామాల్లో తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు,ఏపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపడుతున్న పర్యటనను విజయవంతం చేయాలని జగ్గంపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే,టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ,కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కుమార్‌లు కోరారు.చంద్రబాబు పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని వారు తెలిపారు.15వ తేదీ సాయంత్రం గం: 3.00లకు మధురపూడి విమానాశ్రయం చేరుకుంటారని,అక్కడనుండి రోడ్డు మార్గాన కోరుకొండ,గుమ్మళ్ళదొడ్డి మీదుగా గోకవరం చేరుకుని,అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి,నివాళులర్పించి స్థానిక ప్రజలతో మాట్లాడతారని తెలిపారు.అనంతరం కొత్తపల్లి మీదుగా జగ్గంపేట చేరుకుని ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, బహిరంగ సభలో పాల్గొంటారన్నారు.15న రాత్రి జగ్గంపేటలో బస చేసి,16నఉదయం జగ్గంపేట నియోజకవర్గం పార్టీ శ్రేణులతో ఫోటో షూట్‌లో పాల్గొంటారన్నారు.అనంతరం పెద్దాపురం నియోజకవర్గనకు బయదేరి వెళ్తారని నెహ్రూ,నవీన్‌కుమార్‌లు తెలిపారు.అనంతరం చంద్రబాబు పాల్గొనే సభా ప్రాంగణం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చియ్య చౌదరి,మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కేశోపనిషత్తుకు నిదర్శనం శ్రీకాళహస్తీశ్వరాలయ నిర్మాణం

## చారిత్రక కట్టడాలకు కొలువు శ్రీకాళహస్తీశ్వరాలయం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని దర్శించటానికి దేశవిదేశాల నుంచి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు.పురాతనమైన, అపూరవమైన కళాఖండాలను కాపాడటానికి ఎప్పటికప్పుడు పాలకులు ఎంతో కృషిచేస్తున్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన కార్యనిర్వహాణాధికారి వికె సాగర్‌బాబు,ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్థానిక శాసన సభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి సూచనలతో ఇటు శివరాత్రి బ్రహోత్సవాల్ని, మరో వైపు పరిపాలనా సంస్కరణల్ని అమలు చేస్తూ,తిరుపతి హాథీరాంజీమఠం అదనపు బాధ్యతల్ని పర్యవేక్షించుకుటూ మహాశివరాత్రి నిర్వహిస్తున్నారు. సాధారణంగా పురాతనమైన ఆలయాలను పురావస్తుశాఖ స్వాధీనం చేసుకున్నపుడు వాటి ప్రాధాన్యతను వివరిస్తూ శిలాశాసనాలు ఏర్పాటు చేస్తున్నారు. అయితే కోట్లు రూపాయలు ఆదాయ వనరు లు కల్పిస్తున్న దివ్యక్షేత్రంలో కనీసం గోపురాలకు సంబంధించిన సమాచారం లేకపోవటం గమనించదగ్గ విషయం. ఈ గోపురాన్ని ఎవరునిర్మించారు.ఎప్పుడు నిర్మించారు అనే వివరాలు కూడా లేదు. దాంతో ఇక్కడకువచ్చిన భక్తులు కేవలం ' సర్పదోష నివారణ ' పూజలకే పరిమితమౌతున్నారు.

**కేశోపనిషత్తుకు నిదర్శనంగా నిర్మించిన ఆలయం:** కేసోపనిషత్తుకు'నిదర్శనంగా,మానవుడు ఆచరించాల్సిన ధర్మాలకుఅనుగుణంగా ఆలయనిర్మాణంజరిగింది. అయితే ఈచరిత్రను భక్తులకు వివరించే గైడ్స్ కూడా కరువయ్యారు. దాంతో ' సర్పదోష నివారణ' పూజలు మినహా ఇక్కడకు వచ్చినభక్తులకు ఎలాంటి సమాచారం అందటంలేదు. దాంతో చారిత్రక కట్టడాల ప్రాధాన్యత చెప్పే దిక్కులేదు.

**ఏక శిలాస్తంభం గురించి తెలిసేదెలా?:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సుమారు 40 అడుగుల ఎత్తున ఏకశిలా స్తంభాన్ని 1516లో విజయయాత్రను సాగిస్తు శ్రీకాళహస్తికి వచ్చిన శ్రీకృష్ణదేవరాయలు తన విజయచిహ్నాంగా ఏర్పాటు చేశారు.దానిపై రాతి నంది విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.అలాగే భక్తుల సౌకర్యార్ధం ఆయన 16 కాళ్ళ మండపానికి సమీపంలో నేడు రాహు-కేతు దోషనివారణ సాధారణ పూజలు జరిపే మండపాన్ని నిర్మించారు.దీనిని నూరుకాళ్ళ మండపం లేదా రాయలవారి మండపం అని పిలిచేవారు.నేడు ఆ పేరు కనుమరుగు అయింది.రాయల వంశంలో చివరి రాజు అచ్యుత దేవరాయులు శ్రీకాళహస్తిలో రాజుగా పట్టాభిషేకం జరిపించుకున్నారు.ఆయన పట్టాభిషేక మహోత్సవం జరుపుకున్న మండపమే కోటా మండపం.అయితే ఈ పేర్లను తారుమారు చేసి నేటి అవసరాలకు దేవస్థానం వాడుకొంటుంది.దాంతో పవిత్రత అట్టకెక్కింది.సుమారు 15సంవత్సరాల క్రితం ఆలయంలో శిల్పకళ ఎంతో ఆకర్షణీయంగా ఉండేది.ఈ శిల్పాలల్లో నాటి రాజుల చరిత్ర,జీవనవిధానం బావితరాలకు తెలిసేలా ఉండేది.కాని నేడా పరిస్థితి లేదు.ఎక్కడ చూసినా గేట్లు,దార్లులంటూ గ ందరగోళం సృష్టిస్తున్నారు.ఒకనాడు ఆలయంలో ప్రధానద్వారాల వద్ద నిలబడితే ఎంతో కన్నుల పండుగగా ఉండేది.ఏకశిల విజయస్తంభం, ధ్వజస్థంభం చూడటానికి ఉండేది.నేడు ఇక్కడ ఇనుప గ్రిల్స్ వేసి స్తంభాలను బందించినట్లు చేశారు.గతంలో చూడని వారునేడు ఆ భాగ్యం కొల్పొయారు.

**రాయలవారి గోపురం:** శ్రీకాళహస్తిలో మరో చూడదగ్గ గోపురం.పట్టణానికే తలమానీకంగా సుమారు 15 కిలోమీటర్ల వరకు దర్శనమిచ్చే ఈ రాజగోపురాన్ని శ్రీకృష్ణాదేవరాయులు నిర్మించారు.ఈ గోపురం నుంచి శివరాత్రి బ్రహోత్సవాల్లో స్వామిఅమ్మవార్లు వస్తారు.దీనిని నాడు సుమారు 139అడుగుల ఎత్తుతో నిర్మించారు.దీన్ని నిర్మాణానికి ధర్మరాజుల ఆలయం వద్ద నుంచి రాంప్ వేసినట్లు చెబుతారు.అయితే గోపురం నిర్మాణానికి పనిచేసినా కూలీలు పగలంతా కష్టపడి సాయంత్రం సువర్ణముఖి నదిలో మునిగితే వారుపడ్డ కష్టానికి తగినట్టు బంగారం దొరికేదని ప్రశస్తి అలాంటి మహోన్నతమైన కట్టడం 500 సంవత్సరాల పాటు దేదీప్యమానంగా భక్తుల మనోభావాలకు ప్రతీకగా నిలిచి చివరకు గత ఏడాది మే 26రాత్రి కుప్పకూలింది. ఇక్కడ సుమారు రూ.60కోట్లతో నవయుగ కన్‌స్ట్రక్షన్స్ వారు నూతన రాజగోపురాన్ని నిర్మించారు.దీనికి చుట్టు బంధించినట్లు గ్రిల్స్ ఏర్పాటు చేశారు.ఆహ్లాదకర వాతావరణం ఉన్నాచూడటానికి అవకాశం లేకుండా ఉంది.

**శివయ్యగోపురం:** ఆలయంలో బిక్షాలగోపురం నుంచి ప్రవేశించి బాలజ్ఞానాంబిక గోపురం నుంచి లోపలికి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది పాతాళ వినాయకుడు. ఆ ఆలయానికి ఎదురుగా ఉన్న గోపురం శివయ్య గోపురం.ఉత్సవాల సందర్భంగా స్వామి అమ్మవార్లు ఈ గోపురం నుంచి బయటకువెళతారు.

**తిరుమంజనం వారి గోపురం:** ఆలయంలో స్వామి అమ్మవార్లనుదర్శించుకొని బయటకు వచ్చే భక్తులకు దర్శనమిచ్చేది తిరుమంజనం వారి గోపురం ఈ గోపురం గుండా స్వామి అమ్మవార్ల సద్యోముక్తి ఉత్సవానికి పవిత్ర సువర్ణముఃః నదివద్దకు వెళతారు.గతంలో ఈ గోపురం పక్కనేఆలయ జీర్ణోద్ధారణకు కృషిచేసిన నాటుకోటుచెట్టియార్ రామనాథం చెట్టియార్ నిలువెత్తు విగ్రహం ఉండేది.దానిని నేడు దక్షిణ గోపురం వద్దకు మార్చారు.

**దక్షిణగోపురం:** నేడు ఇది విఐపిల రహదారిగా మారింది.గతంలో ఆలయానికి అతిధి గృహాలు లేని రోజుల్లోఈ గోపురం పవిత్రకు సూచకంగా ఉండేది. కాని నేడు ఈమార్గం గుండానే విఐపిలు,అధికారులు,పాలకులు వస్తుంటారు. పూర్వం బిక్షాల గోపురం నుంచి వచ్చే విఐపిలు నేడు దక్షిణ గోపురం గుండా ప్రవేశిస్తున్నారు.అయితే ఈ గోపురానికి సంబంధించిన ప్రాశస్త్యంను ఎవరూ పట్టించుకోరు. అవసరమైతే గోపురంలో కూడా దుకాణాలు ఏర్పాటుకు అనుమతిస్తారు. ఇలా ఎంతో ప్రాశస్త్యం కల్గిన ఆలయాన్ని శివరాత్రి రోజు దర్శించుకోవటం పుణ్యఫలానికి నిదర్శనంగా చెప్పవచ్చు.



శ్రీకాళహస్తిలో శ్రీకృష్ణదేవరాయలచే ఏర్పాటు చేసిన రాతి విజయస్థంభం

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శంకుస్థాపనలు



**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రమంత్రి ఏపీలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అమరావతి పట్టణ ప్రాంతంలో ఆయన కేంద్ర పురావస్తు శాఖకు చెందిన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసారు.అంతకు ముందు పట్టణంలో వేంచేసియున్న పురాతన శ్రీఅమరలింగేశ్వరస్వామి వారి ఆలయాన్ని సందర్శించి, పూజలు జరిపారు. ఆయనకు ఈ సంప్రదాయ రంగా ఆలయ పాలక వర్గం, అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అమరలింగేశ్వరస్వామివారి ఆలయం ఎంతో పురాతనమైందన్నారు.ఈ ప్రాంత విశిష్టతను అనుగుణంగా అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు.అందుకు అవసరమైన నిధులను అందిస్తామన్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్నివిధాలుగా సహకరిస్తోందన్నారు. రాష్ట్ర మంత్రి ఆర్కే రోజా, బీజేపి అధ్యక్షుడు సోము వీర్రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రూ.84లక్షలతో తిరుపతి ఎస్వీహైస్కూల్ మైదానం అభివృద్ధి

**తిరుమల,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి సంబంధించి తిరుపతిలో ఉన్న ఎస్వీహైస్కూల్ మైదానాన్ని 84లక్షల రూపాయలతో అభివృద్ధిచేయనున్నామని టిటిడి జెఇఒ సదాభార్గవి తెలిపారు. ఈ మైదానంలో టిటిడి ఉద్యోగులు రెగ్యులర్‌గా పలురకాల క్రీడలు ఆడుకునేందుకువీలుగా తీర్చిదిద్దే పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. టిటిడి ఉద్యోగులు ఎస్వీ మైదానంలో ప్రస్తుతం క్రికెట్, వాలీబాల్, షటిల్ కోర్టులతో బాటు రిక్రియేషన్ హాల్లో టేబుల్ టెన్నీస్, క్యారమ్స్, చెస్ క్రీడలూ ఆడేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. రానున్న ఆరునెలల్లో ఇతరక్రీడా పరికరాలను సమకూర్చి, గోడలకు క్రీడాంశాలతో కూడిన చక్కటి పెయింటింగ్‌తో మైదానాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఉద్యోగులుసంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండి భక్తులకు మరింత మెరుగైన సేవలందించాలని జెఇఓ సదాభార్గవి కోరారు.ఈ కార్యక్రమంలో టిటిడి ఉద్యోగసంఘాల నాయకుడు చీర్లకిరణ్ డిప్యూటీ ఇఒ స్నేహలత, ఇఇ మురళి పాల్గొన్నారు.



# అందరికీ మంచిజరగాలని ప్రార్థించా

## తిరుమలలో తెలంగాణ మంత్రి హరీశ్‌రావు

**తిరుమల,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుప్రజలందరికీ శుభాలు కలగాలని, సుఖసంతోషాలతో ఉండాలని కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు తెలంగాణ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. మంగళవారం ఉదయం కుటుంబసమేతంగా తిరుమలకు చేరుకుని ఏడుకొండల వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఎపి ఎఫ్‌సిఐ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడిగా గొర్లె శ్రీనివాసనాయుడు



**విజయవాడ,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారత ఆహార సంస్థకు కన్సల్టేటివ్ సభ్యుడిగా గొర్లె శ్రీనివాస నాయుడు నామినేట్ చేయబడ్డారు. ఈ నియామక పదవి కాలం రెండు సంవత్సరాల వరకు అమలులో ఉంటుంది. ఈక్రమంలో గొర్లె శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ బడుగు బలమీన వర్గాలకు చెందిన నాకు రెండవసారి ఈ పదవి ఇచ్చిన పార్లమెంట్ (రాజ్యసభ) సభ్యులు జివిఎల్ నరసిం హారావుకు కృతజ్ఞతలు తెలియచేశారు.

అలాగే కేంద్ర వినియోగదారుల వ్యవ హారాలు, ఆహారం,ప్రజా పంపిణీ మంత్రి పీయూష్ గోయల్, సహాయ మంత్రి అశ్విని కుమార్ చౌటిలు తనను కమిటీ సభ్యునిగా నామినేట్ చేసినందుకు ధన్య వాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో రైతులకు గిట్టుబాటు ధరలు వచ్చేటట్లు చేస్తూ రైతన్నలు పంపించే పాడికి రవాణా ఖర్చులు, గన్ని బ్యాగ్‌లు అందేటట్లు అధికా రులతో సమన్వయం చేస్తూ రైతులు అభివృద్ధికి కృషి చేస్తానని తెలియచేశారు.

# సీనియర్ జర్నలిస్టు మారేమండ సీతారామయ్య మృతి



సీతారామయ్య(ఫైల్)

**హైదరాబాద్, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** సీనియర్ జర్నలిస్టు మారేమండ సీతారామయ్య (72) మంగళవారం ఉదయం 10:30కి నిజాంపేట ప్రగతినగర్‌లోని తన నివాసంలో గుండె సంబంధిత సమస్యతో కన్నుమూశారు. ఆయనకు భార్య సీతా రత్నకుమారి, కూతురు సంధ్యా మాధురి, కుమారుడు నవీన్‌కుమార్ ఉన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంకు చెందిన సీతారామయ్య ఈనాడు, ఆంధ్రభూమి, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, వార్తతోపాటు వివిధదినపత్రికల్లో పనిచేశారు. కథారచయితగా కూడా ఆయన సుపరిచితులు. స్టాక్‌మార్కెట్ స్పెషలిస్టుగా రాణించిన మారేమండ పలు బిజినెస్ పత్రికలను కూడా నిర్వహించారు. కాగా సీతారామయ్య కుమార్తె అమెరికా నుంచి రావడం ఆలస్యం కారణంగా అంత్యక్రియలను 16న నిర్వహించనున్నట్లు ఆయన కుమారుడు నవీన్ కుమార్ తెలిపారు.


VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

e-Auction Notice

Rc. No.21/2022/F1/plots Dated.14.02.2023

The VMRDA, Visakhapatnam is proposed to sell the following plots available in various layouts of VMRDA to the public, on "as is where is basis" and applications are invited through GOAP e-auction portal (https://Konugolu.ap.gov.in) as detailed below:-

| | | |
|---|---|---|
| For 37 Plots | Registration from 15-02-2023 to 24-02-2023 | Auction date 27-02-2023 |

For more details visit at VMRDA website www.vmrda.gov.in / Email: e.auctionvmrda@gmail.com/(Help desk Konugolu portal) 08645-246370/71/72/73/74. VMRDA, Contact details: 9989999479, land line No.0891-2755554

Sd/- METROPOLITAN COMMISSIONER, VMRDA

వార్త

ముందుచూపు మరీ మించకూడదు. అసలే లోపిస్తే తెలివితక్కువ అవుతుంది.

-సి సెసిల్

# మహిళా రక్షణ ప్రశ్నార్థకం?

భారతదేశం అంటే సంస్కృతీ, సంప్రదాయాలకు పుట్టినిల్లుగా పదేపదే ఎంతో గొప్పగా చెప్పుకుంటాం. కానీ సమాజంలో పూజ్యనీయులైన మహిళల ధన,ప్రాణ రక్షణ విషయంలో చెప్పుకోదగిన గౌరవమర్యాదలతో ప్రవర్తించలేకపోతున్నాం. మాటల్లోచూపే పూజ్యభావాలే చేతల్లో చూపలేకపోతున్నాం. చట్టసభల్లో మహిళాబిల్లు ఏనాడో అటకెక్కించారు. అన్నిరంగాల్లోనూ సగభాగం మహిళలకు ఇవ్వాలని ప్రతిపాదనలు కాగితాలకే పరిమితం అవుతున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తు అయితే మహిళారక్షణ విషయంలో విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. జరిగిన, జరుగుతున్న సంఘటనలు దీనికి బలం చేకూరుస్తున్నాయి. చట్టం తన పని తను చేసుకుపోతున్నదని పాలకులు పదేపదే చెపుతున్నా మహిళా రక్షణ విషయంలో పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేస్తున్నా మహిళలపై నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. మహిళలపై పెరుగుతున్న వేధింపులు, అత్యాచార సంఘటనలు, హత్యలు ఆవేదనకరం ఆందోళన కలిగిస్తున్నాయి. బయటకు చెప్పుకోలేక అటు పోలీసుస్టేషన్ గడప ఎక్కలేక తమలో తాము కృంగిపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ఇక కుల, మతవర్గాలకు అతీతంగా సమాజాన్ని తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతుంటే మరోపక్క మూర్ఖత్వంతో మూఢనమ్మకాలు కులవ్యవస్థపై ఉన్న భ్రమలతో నేటికీ కన్నతల్లిదండ్రులే హత్యలకు పాల్పడుతున్నారు. సమాజం ఎటువైపు నడుస్తున్నదో అర్థంకాదు. ఇక ప్రేమ వివాహం పేరుతో చేస్తున్న మోసాలు అన్నీ ఇన్నీకావు. మోసపోయిన యువతులు మౌనం వహించినవారి ఇంటిముందు ధర్నాలు, నిరాహారదీక్షలు చేసిన సంఘటనలు కోకొల్లలు. కొందరు మోసపోయిన వారు పోలీసు స్టేషన్‌కు వెళ్లలేకకొందరు కుమిలి కుమిలి ఆత్మహత్యలవైపు మొగ్గుచూపుతున్నారు. ఇక వేధింపుల గురించి చెప్పక్కర్లేదు. ఈ సంఘటనలలో ఎక్కువశాతం నిందితులు మద్యం, మాదకద్రవ్యాలు సేవించి ఆ మత్తులో వారేం చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో దారుణాలకు ఒడిగడుతున్నారు. దళిత అంధ బాలికపై ఒక యువకుడు గంజాయి మత్తులో అసభ్యంగా ప్రవర్తించడంతో పెద్దలు మందలించినందుకు ఆదివారం రాత్రి బాలిక ఇంట్లోకి జొరబడి కత్తితో విచక్షణారహితంగా నరికి చంపిన దారుణసంఘటన చోటు చేసుకున్నది. అసలే విధివంచిత చిన్నతనంలోనే కంటిచూపు కోల్పోయిన ఆ బాలికపై కన్నేసిన ఒక యువకుడు ఆదివారం సాయంత్రం ఇంట్లో ఎవరులేని సమయంలో ప్రవేశించి బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఆమె తీవ్రంగా ప్రతిఘటించడంతో వెళ్లిపోయాడు. ఈ విషయం తల్లిదండ్రులు వచ్చిన తర్వాత ఆ యువతి వారికి చెప్పింది.దీంతో అక్కడున్న ఇరుగుపొరుగువారు యువకుడిని గట్టిగా మందలించారు. తప్పుజరిగిందంటూ మళ్లీ చేయనంటూ బతిమాలుకొనడంతో పెద్దలు కూడా పోలీసులకు ఫిర్యాదు ఎందుకని సర్దిచెప్పడంతో వారు ఇంటికి వెళ్లిపోయారు. రాత్రి తొమ్మిదిగంటల సమయంలో తల్లి బయటకు వెళ్లడం గమనించిన యువకుడు కత్తితో ఇంట్లోకి జొరబడి ఆ యువతిపై దాడిచేసి తలపైన, మెడపైన ఇష్టానుసారంగా నరికాడు. ఆస్పత్రికి తరలించగా సోమవారం ఉదయం ఆ యువతి ప్రాణాలు కోల్పోయింది. పోలీసులు యథాప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వాస్తవంగా ఆ యువకుడికి గతంలో కూడా నేరచరిత్ర ఉన్నట్లు పలుకేసులు నమోదైనట్లు చెపుతున్నారు. ఇక తాను కోరిన భూమి తనకు ఇవ్వలేదని,నవమాసాలు మోసి కనిపెంచిన తల్లి తలనరికి చేతిలోపట్టుకొని పరిసరాల్లో తిరిగిన ఒక ప్రబుద్ధుడు ఆ తర్వాత జాతీయ పోలీసులకు లొంగిపోయాడు.జనగామజిల్లా మడికొండలో జరిగిన ఈ సంఘటన ఆ ప్రాంతంలో సంచలనం సృష్టించింది. పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. రోజు ఎన్నో కేసులు జరుగుతున్నాయి. కొన్ని పోలీసుల దృష్టికి రావడం లేదు. ఇలాంటి నేరాలు నిరోధించేందుకు ఎంతమంది పోలీసులను నియమించినా అదుపుకావడం కష్టతరమేనని విషయం కొంతమేరకు వాస్తవమే అయినా పోలీసులు,చట్టంపట్ల భయభక్తులు సన్నగిల్లడమే ఇందుకు కారణమని చెప్పొచ్చు. తాడేపల్లిపోలీసుస్టేషన్ పరిధిలో జరిగిన అంధబాలిక హత్య ఉదంతాన్ని తీసుకున్నా కూతవేటు దూరంలో పోలీసులు ఉన్నారు. చట్టపరంగా శిక్ష తప్పదని ఆ యువకుడికి కూడా తెలుసు. అయినా ఈ దారుణానికి ఒడిగట్టాడు. మాదకద్రవ్యాల మత్తే ఆ యువకుడిని అలా రాక్షసుడిని చేసిందని చెప్పొచ్చు. మద్యం, మాదకద్రవ్యాల మత్తులో చేయరానిపనులు,చేయకూడని దారుణాలకు ఒడిగడుతున్నారు.ఏదిఏమైనా మహిళలపై అఘాయిత్యాలు, హత్యలు, అత్యాచారాలు, వెంటబడి వేధించే కీచకులు పెచ్చరిల్లిపోతున్నారు.వీరిని రాక్షసులతోపోల్చడం రాక్షసులకే అవమానం. తెలుగురాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఈ సంఘటనలు పెరిగిపోతున్నాయి. హత్యలు, అత్యాచారాల పరిస్థితి నేరస్తులు కట్టడిచేయలేని నిస్సహాయతను చూస్తే ఎప్పటికీ ఈ నేరాలను నియంత్రించలేమోననిపిస్తున్నది. అలాని పాలకులు ఏమీచేయడం లేదని చెప్పడం లేదు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. చట్టాలను చేస్తున్నారు. కానీ ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. చట్టాలు చేసి చేతులు దులుపుకోకుండా ఆచరణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నించాలి. అవసరం అయితే చట్టాలకు మరింత పదును పెట్టాలి. పోలీసుశాఖలో రాజకీయ జోక్యాన్ని తగ్గించాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా మహిళా భద్రత ప్రశ్నార్థకమవుతుంది. ఇది దేశానికి ఏమాత్రం క్షేమంకాదు.

బాధ్యతగల వారికి సూది వెజ్జమంత దారి చాలును. బాధ్యతలేని వారికి ప్రపంచమంత వెడల్పు ద్వారం ఉన్నా చాలదు.



శామ్యూల్ జాన్సన్

మానవాళికి అద్భుతాలపైన గల అభిలాషయే మూఢనమ్మకాలకు హేతువు.



డేవిడ్ హ్యూమ్

# జాతీయ ప్రత్యామ్నాయ వ్యూహం ఫలించేనా?

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రసాధనకోసం రెండు దశాబ్దాలక్రితం పార్టీ పెడుతుంటే హేళన చేసిన గళాలే ఇప్పుడు జాతీయ ప్రత్యామ్నాయ శక్తి కోసం భారత రాష్ట్రసమితి ఏర్పాటు చేస్తుంటే అవేవ్యాఖ్యలు అవే హేళనలు. కానీ భారత రాష్ట్రసమితి ప్రకటించిన కొద్ది నెలల్లోనే వివిధ రాష్ట్రాలనుండి బిఆర్‌ఎస్‌లో చేరడానికి మద్దతు తెలపడానికి అనూహ్య స్పందన వస్తుంది. నాడు టిఆర్‌ఎస్ కేంద్రంగా రాష్ట్ర సాధన కోసం అడుగులు వేసి గమ్యాన్ని ముద్దాడిన విధంగానే నేడు దేశ రాజకీయాలలో గుణాత్మకమార్పు కోసం జాతీయ ప్రత్యామ్నాయ నిర్మాణపరంపరలో బిఆర్‌ఎస్ నివేదికగా కెసిఆర్ మలచబోతున్న తీరుపై దేశం ఆసక్తిగా ఎదురుచూస్తుంది.

డాక్టర్ తిరునవారిశేషు

పంతొమ్మిదివందల డెబ్భైఏడు తర్వాత భారతదేశ జాతీయ రాజకీయాలలో జనతాపార్టీ, జనతాదళ్, భారతీయ జనతాపార్టీ వివిధ రాష్ట్రాలలో కాంగ్రెస్‌ని ఎదిరించి అధికారంలోకి వచ్చిన బలమైన ప్రాంతీయ రాజకీయ పార్టీలు కాంగ్రెస్ పార్టీ ఏకఛత్రాధిపత్యానికి గండి కొట్టాయి. భారతదేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ అటు కేంద్ర రాజకీయాలలో ఇటు అనేక రాష్ట్రాలలో తన పూర్వపు వైభవాన్ని ప్రాబల్యాన్ని కోల్పోతుంది. 2014 తరువాత వరుసగా కేంద్రంలో మోడీ నాయకత్వంలో భారతీయజనతా పార్టీ రెండుసార్లు అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర రాజకీయాలలో బలమైన పార్టీగా బిజెపి ఎదిగింది. కానీ తెలంగాణ బెంగాల్, బీహార్, తమిళనాడు, ఢిల్లీ, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్ లాంటి అనేక కీలక రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బలమైన ప్రాంతీయ పార్టీలు మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలను విభజన రాజకీయాలను వ్యతిరేకిస్తున్నాయి. మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఫెడరల్ స్ఫూర్తికి భిన్నంగా బలమైన కేంద్రం బలహీన రాష్ట్రాలు అనేక పందాలో పనిచేస్తుందని భావిస్తున్న ప్రాంతీయ పార్టీల నేతలు ముఖ్యంగా కెసిఆర్ మోడీకి వారి విధానాలకు వ్యతిరేకంగా దేశంలో గుణాత్మకమైన మార్పు తీసుకురావాలనే సంకల్పంతో బలమైన జాతీయ ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిని తీసుకొచ్చే క్రమంలో భారత రాష్ట్ర సమితిని దాని అజెండాను ప్రజల ముందు పెడుతున్నారు. ఉత్తరాది ఆధిపత్యం ఉన్న జాతీయ రాజకీయాలలో దక్షిణాది పార్టీల నాయకుల పాత్ర నామమాత్రం అనే చెప్పాలి. ఈ దేశానికి 14 మంది ప్రధానులుగా పనిచేస్తే దక్షిణాది నుండి కేవలం ఇద్దరు మాత్రమే ప్రధాన మంత్రులుగా పనిచేశారు. కానీ సందర్భం, అవకాశం వచ్చినప్పుడు దక్షిణాదికి చెందిన నాయకులు ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన నాయకులు జాతీయ రాజకీయాలలో తమదైన ముద్రవేసి తమ ప్రత్యేకతను విలక్షణతను చాటుకున్నారు. అలాంటి వారిలో సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల కాంగ్రెస్ పార్టీకి జాతీయ అధ్యక్షుడిగా భారత రాష్ట్రపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నీలం సంజీవరెడ్డి, దేశాన్ని క్లిష్ట పరిస్థితుల ఉండి బయటపడేసి ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన మాజీ ప్రధాన మంత్రి పివి నరసింహారావు, నేషనల్ ఫ్రంట్‌ద్వారా కాంగ్రెస్‌కి వ్యతిరేకంగా బలమైనజాతీయ ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసిన ఎన్‌టిరామారావు జాతీయ రాజకీయాలను తమదైన శైలిలో ప్రభావితం చేసిన వారే. మళ్లీ ఇప్పుడు కెసిఆర్ రూపంలో ఒక తెలుగు వాడు జాతీయ రాజకీయాలలో క్రియాశీలకంగా వ్యవహరించడానికి బిఆర్‌ఎస్‌తో ముందుకు కదులుతున్న వేళ చరిత్రను పునరావృతం చేయబోతున్నారనే చర్చ రాజకీయ వర్గాలలో విస్తృతంగా జరుగుతుంది. దేశంలో గుణాత్మకమైన మార్పు కోసం బలమైన రాజకీయ ప్రత్యామ్నాయంద్వారా ఈసారి దేశంలో రైతు రాజ్యం అజెండాను కెసిఆర్ ప్రతిపాదిస్తున్నారు. హాలం పట్టిన చేతులు కలంపట్టి ప్రభుత్వాలలోకి వస్తే దీర్ఘకాలికంగా దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం దొరికి





దేశం అమెరికా, చైనాల స్థాయిలో అభివృద్ధి చెందుతుందని విశ్వసిస్తున్నారు. వ్యవసాయ సంస్కరణలు రైతు సమస్యల పరిష్కారం దేశవ్యాప్తంగా రైతుబంధు ద్వారా రైతులకు పెట్టుబడి సహాయం, దేశంలో నిర్మించాల్సిన ప్రాజెక్టులు సాగులోకి తీసుకురావలసిన భూమి, రైతాంగానికి ఉచిత విద్యుత్, దళిత సాధికారత కోసం దేశవ్యాప్తంగా దళితబంధు, ప్రభుత్వరంగాల బలోపేతం లాంటి విధానాలు దేశ ప్రజలను నాయకులను ఆలోచింపచేస్తున్నాయి. దేశంలో అన్నిరకాల వనరులుఉన్నా అభివృద్ధిచెందాల్సిన స్థాయిలో దేశం అభివృద్ధి చెందకపోవడానికి ఇప్పటివరకు భారతదేశాన్ని పాలించిన పార్టీలదే పూర్తి బాధ్యతగా భావిస్తున్నకెసిఆర్ తాను ప్రతిపాదిస్తున్న అజెండాతో దేశవ్యాప్తంగా బిఆర్‌ఎస్‌ని విస్తరించి జాతీయ రాజకీయాలలో తనదైన ముద్రవేయాలని భావిస్తున్నారు. బలమైన అజెండా రూపకల్పనలో భాగంగా కెసిఆర్ దేశంలోని మేధావులు, విషయ నిపుణులు వివిధరంగాలకు చెందిన నిష్ణాతులు మేధావులు రైతుసంఘాలు, కార్మిక సంఘాల నాయకులతో విస్తృతమైన సంప్రదింపులు చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత జరిగిన రెండు శాసనసభ ఎన్నికలలో విజయం సాధించిన కెసిఆర్ 2023లో జరిగే శాసనసభ ఎన్నికలలో విజయంపై పూర్తి ధీమాతో ఉన్నారు. 2024లో లోక్‌సభ ఎన్నికలకు ముందు కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో సాధించే హ్యాట్రిక్ విజయం జాతీయ రాజకీయాలలో కెసిఆర్ మరింత బలం పెంచుకోవడానికి దోహదం చేస్తుందనటంలో సందేహంలేదు. తెలంగాణ రాష్ట్రంలో తాము అనుసరిస్తున్న విధానాలు సంక్షేమ కార్యక్రమాలు మరొకసారి విజయం సాధించడానికి సోపానాలుగా నిలుస్తాయని భావిస్తున్న కెసిఆర్ తాను తెలంగాణలో అనుసరిస్తున్న విధానాలను దేశవ్యాప్తం చేసి తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే నినాదంతో బలమైన జాతీయ ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిని నిర్మించాలని కెసిఆర్ బలమైన ఆకాంక్షగా కనిపిస్తుంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రసాధనకోసం రెండు దశాబ్దాలక్రితం పార్టీ పెడుతుంటే హేళన చేసిన గళాలే ఇప్పుడు జాతీయ ప్రత్యామ్నాయ శక్తి కోసం భారత రాష్ట్రసమితి ఏర్పాటు చేస్తుంటే అవేవ్యాఖ్యలు అవే హేళనలు. కానీ భారత రాష్ట్రసమితి ప్రకటించిన కొద్ది నెలల్లోనే వివిధ రాష్ట్రాలనుండి బిఆర్‌ఎస్‌లో చేరడానికి మద్దతు తెలపడానికి అనూహ్యస్పందన వస్తుంది. నాడు టిఆర్‌ఎస్ కేంద్రంగా రాష్ట్ర సాధన కోసం అడుగులు వేసి గమ్యాన్ని ముద్దాడిన విధంగానే నేడు దేశ రాజకీయాలలో గుణాత్మకమార్పు కోసం జాతీయ ప్రత్యామ్నాయ నిర్మాణపరంపరలో బిఆర్‌ఎస్ నివేదికగా కెసిఆర్ మలచబోతున్న తీరుపై దేశం ఆసక్తిగా ఎదురుచూస్తుంది. ఖమ్మంలో నిర్వహించిన తన మొదటి బహిరంగ సభతో ప్రారంభమైన బిఆర్‌ఎస్ ప్రస్థానం నాందేడ్ మీదుగా భువనేశ్వర్ వైపు పయనిస్తూ దేశవ్యాప్త ప్రయాణానికి సిద్ధమవుతుంది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర నుండి ప్రజాప్రతినిధులు టిఆర్‌ఎస్‌లో చేరడం, ఛత్తీస్‌గఢ్ నుండి అమిత్ జోగి, గుజరాత్‌నుండి మాజీ ముఖ్యమంత్రి శంకర్ సింగ్ వాగేలా బిఆర్‌ఎస్‌లో చేరడానికి సిద్ధపడటం,ఆమ్ ఆద్మీపార్టీ సమాజ్ వాది పార్టీ, వామపక్షాలు,జనతాదళ్ సెక్యులర్ విసికె లాంటి పార్టీలు టిఆర్‌ఎస్‌తో కలిసి నడవడానికి అంగీకరించడం, దేశంలోని మరొక తొమ్మిది రాజకీయ పార్టీలు భవిష్యత్తులో కెసిఆర్ ప్రతిపాదిస్తున్న అజెండాతో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తితో కలిసివచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. కెసిఆర్ లాంటి సుదీర్ఘరాజకీయ అనుభవం ఉన్న నాయకుడు ఉద్యమనేత దేశ రాజకీయాలలో గుణాత్మకమైనమార్పు సాధనలో విజయం సాధిస్తే అది దేశానికి ఉపయోగం. ●

# ‘శ్రీ గంధం’ అక్రమ రవాణాను ఆపలేరా!

దాసరి ఆళ్వారస్వామి

తెలుగు రాష్ట్రాల్లో శ్రీగంధం చెట్ల దొంగతనాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి.ఈవిషయంలో చర్యలు తీసుకోమని సంబంధిత అధికారులకు రైతులు మనవి చేసుకుం టున్నారు. తెలంగాణ శ్రీగంధంరైతు పరస్పర సహకార పొదుపు సంఘం 2021లోనే తెలంగాణ రాష్ట్ర చీఫ్‌సెక్రటరీకి వినతి పత్రం సమర్పించుకుంది. శ్రీగంధం పెంపకం వల్ల రైతులకు ఆదాయం సమకూరటంతో పాటు ప్రభుత్వాలకు వివిధ రూపాల్లో ఆదాయం సమకూరుతుం దని ఆ వినతిపత్రంతో వివరణలు ఇచ్చారు. ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి కె.రవీంద్రరెడ్డి,అధ్యక్షులు పి ఇస్తారపురెడ్డి,ఆంధ్రప్రదేశ్ శాండల్ వుడ్ అండ్ రెడ్ శాండర్స్ గోయర్స్ అసోసియేషన్ 2022 నుంచి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఆంధ్ర క్రిమినల్ చీఫ్ కన్జర్వేటివ్ ఆఫ్‌ఫారెస్ట్స్,ఎపిలకు వినతి పత్రాలు పంపుతూ శ్రీగంధం చెట్ల దొంగతనాలు అరి కట్టించాలని కోరుతూ, ఆ దొంగతనాల వల్ల ప్రభుత్వాలు లక్షల రూపాయలు కోల్పోతున్నాయని వివరణ ఇచ్చారు. ఈ సంస్థ జి.పి.రావు రాష్ట్రాల ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పిం చుకున్నా శ్రీగంధం ఎగుమతి అవకాశాలు మెరుగుపడలేదు. సరికదా దొంగతనాలు మాత్రం పెరిగిపోతూఉన్నాయి. రైతులకు నిద్రపట్టని పరిస్థితి ఏర్పడింది. తెలంగాణలోని కోదాడ, మహబూబ్‌నగర్, శంషాబాద్ లాంటి చోట్ల శ్రీగంధం చెట్లు నరుక్కు పోవడంతో రైతులు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఆంధ్రాలోని కృష్ణా, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో కూడా శ్రీగంధం చెట్లు దొంగలు నరుక్కుపోగా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడమే కాకుండా ఆ సంస్థ అధ్యక్షులు జి.పిరావు, రాష్ట్ర డిజిపి ఫారెస్ట్ కన్జర్వేటివ్‌లకు కూడా ఆ దొంగతనాలను అదుపు చేయమని విన్నవించుకున్నారు. దొంగలను అదుపు చేసిన సంఘటనలు ఇంతవరకూ వెలుగు చూడలేదు. దొంగత నాలు మాత్రం పెరిగిపోతున్నాయి. జి.పి.రావు శ్రీగంధం దొంగి లించడం వల్ల ప్రభుత్వాలకు జిఎస్టీ, ఇతర సుంకాల ద్వారా ఎంతమేరకు నష్టం వాటిల్లుతుందో వివరణ ఇవ్వడం కూడా జరిగింది. తెలంగాణలో అడ్డాకుల మండలం, ముత్యాలం పల్లెకు చెందిన విజయభాస్కరరెడ్డి పొలంలోని తొమ్మిది శ్రీగంధం చెట్లను దొంగిలించిన సంగారెడ్డి జిల్లా ఝుతాసంగం మండలం,



పూర్వనాయక తండాకు చెందిన రాథోడ్ రవీందర్, రాథోడ్ శ్రావన్, రాథోడ్ గోపాల్‌ను అరెస్టు చేసి, రిమాండుకు తరించినట్లు భూత్పూరు సి.ఐ రజితారెడ్డి మీడియాకు తెలిపారు. రమేష్ రాథోడ్ ఖుర్దాస్ అనే మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు కూడా సి.ఐ వివరించారు. ఇంతకు మించి శ్రీగంధం దొంగలను అరెస్టు చేసిన సంఘటనలు వెలుగు చూడలేదు. ఇటీవల కృష్ణాజిల్లా, నూజివీడు డిఎస్‌పి అశోక్ కుమార్ గౌడ్ శ్రీగంధం రైతుల సదస్సును ఏర్పాటు చేసి శ్రీగంధం చెట్లను కాపాడుకోవడానికి రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.ఏ గ్రామంలో ఏ రైతు ఎన్ని శ్రీగంధం చెట్లు పెంచుతున్నారో తెలుసుకునేందుకు పోలీసుశాఖ ప్రయత్నా లు చేస్తుందన్నారు. నూజివీడుకు సమీపంలోని ఒక గ్రామం రెండు రోజుల క్రితం శ్రీగంధం చెట్ల దొంగతనం జరగడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. పోలీసులు ఈ విషయంలో చర్యలు చేపట్టకుంటే శ్రీగంధం సాగు ఆగిపోతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ శ్రీగంధం రైతుల సహకారసంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఆంధ్రచీఫ్ సెక్రటరీ పంపిన పత్రంలో శ్రీగంధం అతి విలువైనది.అనేక నాణ్యమైన ఉత్పత్తుల తయారు చేయడానికి పనికివస్తుంది. విదేశాలకు ఎగుమతి చేసే అతి విలువైనది అని వివరించారు. అలాంటి శ్రీగంధం దొంగలు పెరిగిపోతున్నారు. ఇందిరాపార్కు నుంచి జూపార్కు నుంచి శ్రీగంధం చెట్లు దొంగిలించబడ్డాయి. ఈ సంఘటనలతో భయ కంపితులైన రైతుల పొలాల్లో కూడా ఈ చెట్లు దొంగిలించడం ప్రారంభమైంది. ఈ దొంగతనాలను అరికట్టి రైతుల ఆస్తులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్నికోరారు. రక్షణ సెల్ఫ్‌ప్రొటెక్షన్ ఏర్పాటు చేసి లైసెన్స్ ఆయుధాలను కూడా అందించాలని విన్నవించుకున్నారు. శ్రీగంధం సాగులో ఉన్న ప్రాంతాల్లోని పోలీసు స్టేషన్ల పరిధిలో రాత్రిపూట గస్తీ పెంచాలని కూడా విన్నవించారు. శ్రీగంధం లైసెన్స్ దారులను గుర్తించి వారి వద్ద ఉండే స్టాక్ రిజిస్టర్లు పరిశీలించి, వారు ఏ రైతు వద్ద శ్రీగంధం కొంటున్నారు? ఎవరికి అమ్ముతున్నారు? అనే వివరాలను ప్రభుత్వ అధికారులు సేకరించగలిగితే రైతుల చెట్లను నరుక్కు పోతున్న స్మగ్లర్ల చర్యలు తగ్గి, దొంగతనాలు తగ్గుతాయని కూడా వివరించారు. శ్రీగంధం రైతులకు ‘నైట్ విజన్’ సిసి కెమెరాలు సబ్సిడీతో అందించి సోలార్‌ఫెన్సింగ్లను, సోలార్ కెమెరాలను కూడా సబ్సీడీతో అందించాలి. శ్రీగంధం నూనెతీసే పరిశ్రమలు కూడా ప్రభుత్వం స్థాపించాలని ఆ వినతి పత్రంలో సూచించారు. ఇవి నెరవేరితే శ్రీగంధం సాగు పెరుగుతుంది. ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుంది. ●

# ఉక్కు ప్రైవేటీకరణపై రెండేళ్లుగా ఆందోళనలు

రామకిష్టయ్య సంగనభట్ల

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో పెద్దఎత్తున ఉద్యమించి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు సిద్ధమైన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి, ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మరో ఉద్యమానికి తెరలేచి రెండుళ్ల అయింది. ఈ ఉద్యమాన్ని తెన్నేటి విశ్వనాథం నాయకుడై ముందుండి నడిపించారు. తాటికొండ ఎమ్మెల్యే టి.అమృతరావు, ప్రత్తి శేషయ్య లాంటి నాయకులు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ ఉద్యమంలో భాగంగా 32మంది ప్రాణాలర్పించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ తెన్నేటి విశ్వనాథం నడిపిన ఉద్యమం ఫలితంగా నాటి దేశ ప్రధాని ఇందిరాగాంధీ 1970 ఏప్రిల్ 10 విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పనున్నట్లు పార్లమెంటులో ప్రకటించింది. కర్మాగారం కోసం కురుపాం జమీందారులు ఆరువేల ఎకరాలను, 1970లో దానం చేశారు. 1970 జూన్‌లో ఏర్పాటు చేసిన స్థల పరిశీలన కమిటీతో కర్మాగారపు ప్రణాళికలు మొదలు అయ్యాయి. 1971 జనవరి 20న ఇందిరాగాంధీ చేత కర్మాగారం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. 26వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ కర్మాగారం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి పదివేల కోట్ల రూపాయలతో 20 ఎకరాల భూమినిచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకరించింది. 1977లో నిర్మాణం మొదలైంది. 1979లో రష్యాతో ఒప్పందం కుదుర్చుకున్నారు. రూ. 3,897.28 కోట్ల అంచనాతో 3.4 మిలియన్ టన్నుల సామర్థ్యంగల కర్మాగార నిర్మాణం ప్రారంభించారు. కానీ నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఎదురు కావడం, ప్రభుత్వాలు మారడం వలన ఇది పూర్తవడానికి 20ఏళ్ల పట్టింది. పూర్వసంయుక్త రష్యాసహకారంతో నివేదికలో అనేక మార్పులు చేర్పులు జరిగాయి. నాటి సిఎం బ్రహ్మానందరెడ్డి కృషికి 1980లో ఇందిరాగాంధీ చొరవతోడై ఫలితంగా 80 నుండి 1983 వరకు విశాఖ ఉక్కు కర్మాగారం వేగం పుజుకుంది. రష్యాతో సాంకేతిక ఒప్పందం చేశారు. 1980 నవంబరులో దస్తూర్ అండ్ కోసమగ్ర నివేదిక సమర్పించింది. కోక్ ఒవెన్, సెగ కొలిమి, సింటర్ ప్లాంటల్ల రూపకల్పనకై పూర్వపు రష్యా దేశంతో 1981 ఫిబ్రవరిలో ఒప్పందం కుదిరింది. 1982జనవరిలో సెగ కొలిమి నిర్మాణానికి, ఉద్యోగస్తుల పట్టణానికి శంకుస్థాపన జరిగింది. 1982 ఫిబ్రవరిలో రాష్ట్రీయ ఇస్పాత్‌నిగం లిమిటెడ్ ఏర్పడింది. 1982 ఏప్రిల్ నెలలో వైజాగ్ స్టీల్, భారతీయ ఉక్కుసంస్థగా విడివడిగా గుర్తింపు పొందినది. వైజాగ్ స్టీల్‌గా ప్రసిద్ధమైన విశాఖ ఉక్కు కర్మాగారం భారత దేశంలోని అత్యాధునికమైన ప్రభుత్వరంగ ఉక్కు తయారీదారు. ఇది విశాఖపట్టణం నగరానికి దాదాపు 26 కిలోమీటర్ల దూరంలో, జర్మనీ సోవియట్ రష్యాల సాంకేతిక సహకారంతో నిర్మించబడింది. 1987 డిసెంబరు నాటికి కర్మాగారం నిర్మాణం పూర్తయింది. 1990 సెప్టెంబరులో ఉత్పత్తి ప్రారంభమైంది. అప్పటికి నిర్మాణ వ్యయం రూ.9వేల కోట్లకు చేరుకుంది. 1992ఆగస్టు 8న అప్పటి



ప్రధాని పి.వి నరసింహారావు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని జాతికి అంకితం చేశారు. మొదట్లో ఉక్కు ఉత్పత్తిలో దేశంలోనే మొదటగా నిలిచింది. 1994లో మొదటిసారిగా రూ.50 కోట్ల నికర లాభాలను ఆర్జించింది. కానీ కర్మాగారం నిర్మాణం కోసం నిధులు లేకపోవడంతో ఇతర సంస్థలపై ఆధారపడటంతో 1998-2000 సంవత్సరంలో ఖాయిలాపరిశ్రమగా మిగిలింది. ఈ సందర్భంగా ఉక్కు కార్మిక సంఘాలు అనేక ఉద్యమాలు చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిఉక్కు వడ్డీలను ఈక్విటీగా మార్చడం జరిగింది. ఆ తర్వాత ఉక్కు ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంటూ ప్రపంచ శ్రేణి ఉక్కు కర్మాగారంగా నిలబడింది. కర్మాగారం ఉత్పత్తులు మన్నిక కలిగినవిగా దేశ, విదేశాలలో పేరుగన్నవి. సంస్థ రాబడిలో 80 శాతం జపాన్, జర్మనీ, అమెరికా సంయుక్త రాష్ట్రాలు దుబాయ్, సింగపూర్, ఆస్ట్రేలియా,దక్షిణ అమెరికా దేశాలకు చేయబడుతున్న ఎగుమతుల ద్వారానే వస్తున్నది. 33వేల ఎకరాలలో విస్తరించి ఉన్న వైజాగ్ స్టీల్, భారతదేశంలో తీర ప్రాంతంలో ఉన్న ఏకైక ఉక్కు కర్మాగారం. 3.6 ఎంటిగా ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని 6.3 ఎం.టికి పెంచే రూ.8,692 కోట్ల విస్తరణ ప్రాజెక్టును నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ 2009 మే 29న ప్రారంభించారు. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి పాలనలో దాని ఉత్పత్తిసామర్థ్యం పెంచారు. 2010 నవంబరు 10న నవరత్న హోదా పొందినది. కర్మాగారం విస్తరించి ఉన్న ప్రాంతం భారతదేశం, ఆసియా మైనర్ లలోనే అతిపెద్దది.సంవత్సరానికి 21మిలియన్ టన్నుల సామర్థ్యం ఉన్నప్పటికీ విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ముడిపదార్థాల కొరత, కొవిడ్ 19 మహమ్మారి, మార్కెట్ తిరోగమన కారణాల వల్ల 7.3 మిలి యన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యానికి తగ్గింది. విశాఖస్టీల్ ప్లాంట్‌కు సొంత ఇనుప ఖనిజం గనులు లేకపోవడంవల్ల యేటా విశాఖ స్టీల్ సుమారు మూడువేలకోట్లు ఇనుప ఖనిజం కోసం అదనంగా ఖర్చుచేస్తున్నది. టాటా స్టీల్,స్టీల్ ఆథారిటీ ఆఫ్ ఇండియా, జిందాల్ స్టీల్, ఇతర ప్లాంట్లకు స్వీయ ముడిసరుకు సమకూర్పు లేకుండా, నేషనల్ మినరల్ కార్పొరేషన్ నిర్వహణలో బైలాదిలా గనులు, ఆస్ట్రియా నుండి ముడిబొగ్గు సరఫరాపై విశాఖప్లాంట్ ఆధారపడి ఉండటం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయి. ఇలా మరో రెండేళ్ల పాటు నష్టాలురావడం తథ్యమనే భావనతో కేంద్రం ప్రైవేటీకరణ నిర్ణయం తీసుకుంది. ప్రాణత్యాగంతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కుసంస్థ నేడు ప్రైవేట్‌పరం కావడాన్ని ప్రజలు జీర్ణించు కోలేకపోతున్నారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం విషయంలో అన్నిరాజకీయ పార్టీలు ఏకతాటిపైకి వచ్చాయి. విశాఖ ఉక్కు ఆంధ్రప్రదేశ్ ప్రజలహక్కు అనే నినాదం రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తోంది. వైజాగ్ స్టీల్‌ను ప్రైవేటీకరణ చేయవద్దంటూ అధికార వైఎస్సార్సీపీతోపాటు టిడిపి, వామపక్షాలు గళమెత్తాయి. సెంటర్ ఫర్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్, ఆల్‌ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, ఇండియన్‌నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌లతో కూడిన ఉమ్మడి కార్యాచరణకమిటీ పేరిట ఉద్యోగులు ప్రైవేటీకరణ చర్యకు వ్యతిరేకంగా ఆందోళనను ఉధృతం చేసే కార్యాచరణ చేపట్టారు. విశాఖస్టీలు కర్మాగారాన్ని అమ్మాలనే కేంద్రప్రభుత్వం ప్రయత్నాలను ఏడాదికాలంగా ఎదిరిస్తూనే ఉన్నారు. ●

# ప్రజావాక్కు



## ఎందుకీ బేలతనం?

మన రాష్ట్రరాజధాని ఏదంటే మాజీఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుగారు సూటిగాసమాధానం చెప్పలేని పరిస్థితి. కేంద్ర మంత్రిగా వారు స్వయంగా అమరావతి రాజధాని శంకుస్థాపన కార్యక్రమంలోపాల్గొన్నారు.విభజన హామీలవిషయంలో కూడా చిత్తశుద్ధితో కృషి చేశారు.అలాగే ప్రధానిగారు స్వయంగా అమరావతి రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆయన రాష్ట్రానికి రెండు సార్లుపర్యటనకు వచ్చినాఅమరావతి పురోగతిపై పెదవి విప్పలేదు. అయితే ముఖ్యమంత్రి గారి సోదరిపై తెలంగాణ పోలీసులు దురుసుగా ప్రవర్తించిన వైనాన్ని మాత్రం ముఖ్యమంత్రి వద్ద ప్రస్తావించడం వారి ప్రాధాన్యతలకు అద్దం పడుతున్నది. ఇంతటి భావదారిద్ర్యం గతంలో ఎన్నడూ చూడలేదు. అందరి ఆమోదంతో శాసన వ్యవస్థ ద్వారా ఏర్పడిన రాష్ట్రరాజధాని అమరావతి? అదేన్యాయస్థానం ధృవపరిచింది. అమరావతి రాష్ట్ర రాజధానా కాదా అన్నది కోర్టు విచారణలో లేదు. కోర్టు విచారణలో ఉన్నది శాసన వ్యవస్థ అధికారం మీదనే? ఇంకా ఈ పెద్దలు ముఖం చాటేయడం ఏమిటో ఎలా అర్థం చేసుకోవాలి? వీరి వ్యవహారశైలితో ప్రజలకు వీరిపై మరింత చులకన భావన కలుగుతుందని చెప్పకతప్పదు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## రేసు కోర్టు నిర్మించాలి

తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ నగర రోడ్‌లపై నిర్వహిస్తున్న ఫార్ములా రేసుచూసేందుకు ముచ్చటగా ఉన్నా ప్రజలకు ఇబ్బందిగా ఉంటుంది.అలాగే ఫార్ములారేసు నిర్వహించాలంటే రోడ్‌లు విస్తారంగా ఉండాలి. పైగా ఫార్ములా రేసు ఒక పెద్ద నగరాలకు బ్రాండ్‌గా ఉంటుంది. కావున తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ నగర శివార్లలో రేసు కోర్టు అద్భుతంగా నిర్మించి ఫార్ములా రేసు పోటీలు నిర్వహిస్తే బాగుంటుంది. అలాగే జాతీయ అంతర్జాతీయ క్రీడల నిర్వహనకు హైదరాబాద్‌లో మైదానాలు నిర్మించాలి.

-డి.చాంద్‌బాషా,కర్నూలు

## పరాజయాలకు ఫుల్‌స్టాప్ పడేనా!

రాహుల్‌గాంధీ ఈ మధ్య చేసిన భారత్‌జోడో యాత్రకు మంచి స్పందన లభించింది. లక్షలాది మంది జనంతోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఆయనతో కలిసి నడిచారు. తమ మద్దతును ప్రకటించారు. దీంతో కాంగ్రెస్ నాయకుల్లో ఉత్సాహం పెరిగింది. రాహుల్ చేసిన పాదయాత్ర ఎన్నికలలో పార్టీ విజయానికి దోహదపడుతుందని వారు నమ్ముతున్నారు. ఏమవుతుందో ఏంటో?

-మిథునం, హైదరాబాద్

## సముద్రంలో చేరుతున్న వ్యర్థ జలాలు

తీర ప్రాంతాల్లోని కొన్ని పరిశ్రమలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తుండడంతో వ్యర్థజలాలన్నీసాగరాన్ని చేరుతున్నాయి. పరిశ్రమలు వ్యర్థాలు, జలాలను శుద్ధిచేశాకనే బయటకు వదిలిపెట్టాలి. అలాచేయక యధేచ్ఛగా వదిలి వేస్తుండడంతో సముద్ర జీవరాశులు మృత్యువాతపడడమే కాక సమీప భూగర్భజలాలు కూడా కలుషితం అవుతున్నాయి. తాగేందుకు ఈ జలాలను ఉపయోగిస్తున్న ప్రజలు కిడ్నీ, కేన్సర్ వంటి అనారోగ్య సమస్యలు, వివిధరకాల చర్మవ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు. పరిశ్రమలు ఎఫిలియంట్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ఏర్పాటు చేసుకునివ్యర్థాలను,కలుషిత జలాలను శుద్ధిచేయాలి. లేదా వ్యర్థాలు ఆవిరయ్యేలాజీరోలిక్విడ్ డిశ్చార్జ్,మల్టిపుల్ ఎఫెక్ట్ ఎవాపరేటర్ యంత్రాలను ఏర్పాటు చేసుకోవాలి. కొన్ని పరిశ్రమలు ఈ నిబంధనలను పాటించక సముద్రాన్ని కలుషితం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## వైద్యసదుపాయాలు పటిష్టం చేయాలి

తెలుగురాష్ట్రాల్లో అనేకప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీశైలం, తిరుపతి, మంత్రాలయం,బ్రహ్మంగారి మఠం, యాగంటి, మహానంది, కాళహస్తి, ద్వారకాతిరుమల,అన్నవరం ఇలాఅనేక పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ఈ పుణ్యక్షేత్రాలకు దేశంలో అన్ని ప్రాంతాల నుంచి యాత్రికులు వస్తుంటారు. యాత్రికుల కోసం మెరుగైన వైద్య సదుపాయాలు కూడా ప్రభుత్వం కల్పించాలి. ఒక్కొక్కసారి యాత్రలకు వచ్చిన యాత్రికులు అస్వస్థతకు గురవుతుంటారు. వారికి వైద్యం అవసరం. ఆంధ్రప్రదేశ్ వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడతల,రజని ఈవిషయాలను గమనించి పుణ్యక్షేత్రాలలో వైద్యసదుపాయాలు మెరుగుపరచాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

## మంత్రిగారి గుడ్డు కథ!

రాష్ట్రంలో ఈ-కార్ రేసులు ఎప్పుడు నిర్వహిస్తారన్న ప్రశ్నకు మంత్రి అమర్‌నాథ్ గారి గుడ్డు కథ విచిత్రంగా ఉంది. వారి భాషలోనే చెప్పాలంటే ఆ కోడినాలుగు సంవత్సరాలుగా బొక్కుతాంది కానీ గుడ్లు పెట్టిన దాఖలాలు లేవు. పాత కోడి పెట్టిన గుడ్లను కూడా పొదగడం ఇష్టం లేక పొడిచి ధ్వంసం చేసింది. మరి ఈనిజం మంత్రిగారికి అర్థం అవుతుందా?రాష్ట్రం ఏర్పాటై ఎనిమిది సంవత్సరాలు అయింది. పాలకుల నిర్వాకంతో రాష్ట్రానికి రాజధానే లేకుండాపోయింది. ఇలా కోడి కత్తి, కోడి గుడ్డు, గొడ్డలి వేటు వంటి కథలు చెప్పుకొని ప్రజలు తృప్తిపడాలి.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## పిల్లల భవిష్యత్ కు తల్లితండ్రులు ఇచ్చే ఆస్తి విద్య మాత్రమే - కలెక్టర్ హిమాన్షు శుక్లా.



**అమలాపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త.**
ప్రభుత్వం విద్యా వ్యవస్థ కు అందిస్తున్న ప్రాచుర్యాన్ని తల్లి తండ్రులకు వివరించి పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఇచ్చే ఆస్తి ఒక్క విద్య మాత్రమేనని తెలియపరచి బడి బయటి పిల్లలను తిరిగి బడిలో చేర్పించాల్సిన బాధ్యతను మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు తీసుకోవాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా సూచించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక కలెక్టరేట్ లో సమావేశపు హాలులో మంగళవారం అకాడమిక్ అండ్ నాన్ అకాడమిక్ ఎంఈఓలు, ఏపిఎంలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటో తరగతి నుండి 8వ తరగతి వరకు కోనసీమ జిల్లా వ్యాప్తంగా 17 కేటగిరీలలో 753 మంది బడి బయట పిల్లలు ఉన్నారని, వీరు ఏ కారణాలు చేత డ్రాప్స్ అవుట్సు గా మిగిలారో తెసుకుని వారిని తిరిగి పాఠశాల లో చేర్పించాలన్నారు. 14 సంవత్సరాలు పైబడిన ఆడపిల్లలు బాల్య వివాహాలు చేసుకున్న వారిని తిరిగి వసతి గృహాల్లో చేర్పించి 18 సంవత్సరాల వరకు విద్యను అభ్యసించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉన్నత విద్యా విధానంలో కూడా డ్రాప్ అవుట్స్ పై ప్రత్యేక ఫోకస్ పెట్టి గ్రాడ్యుయేషన్ పూర్తి చేయించే వరకు చర్యలు తీసుకో వాలని ఉన్నత విద్యాశాఖ అధికారు లను కలెక్టర్ శుక్లా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఎన్వి రవి సాగర్, డి ఆర్ డి ఎ పి డి వి శివశంకర్ ప్రసాద్, సిపిఓ వెంకటేశ్వర్లు, గ్రామ వార్డు సచివాలయ నోడల్ అధికారి భీమేశ్వరరావు, జిల్లా ఒకేషనల్ ఎడ్యుకేష నల్ ఆఫీసర్ సత్యనా రాయణ రెడ్డి, ఎంఈఓ లు ఏపీఎంలు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో చంద్రబాబు పర్యటనకు సర్వం సిద్ధం



- పసుపు మయంగా మారిన జగ్గంపేట
- టిడిపికి పూర్వ వైభవం తెచ్చేందుకు నెహ్రు నవీన్‌లు కృషి
- కార్యకర్తల్లో నూతనోత్తేజం తేవడమే లక్ష్యం

**జగ్గంపేట/గండేపల్లి ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త):**
జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జగ్గంపేట పర్యటనకు సర్వం సిద్ధం చేశారు. రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున జగ్గంపేటను పసుపు మయంగా మార్చే విధంగా అన్ని ఏర్పాట్లు చేశారు. జగ్గంపేట కోటలో తెలుగుదేశం పార్టీ జండా రెపరెపలాడే విధంగా చేసి గత రెండు దశాబ్దాలుగా జగ్గంపేట నియోజకవర్గ టిడిపి శ్రేణుల్లో ఉన్న అసంతృప్తిని తొలగించి



రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచి జగ్గంపేట టిడిపి కంచుకోట, నెహ్రూ ఇలాఖా అనే విధంగా చేసేందుకు తండ్రి, కొడుకులు నెహ్రూ,నవీన్ లు

తరువాయి 6లో..



# శభాష్.. అనిల్ నెహ్రూ



- తాత, తండ్రి అడుగుజాడల్లో అనీష్ నెహ్రూ
- చంద్రబాబు కాన్వాయిలో సోషల్ మీడియాకు 30 కార్లు కేటాయింపు

నెహ్రూ కుటుంబం ఏదయినా మాటిచ్చిందంటే ఆ మాటకే కట్టుబడి ఉంటుంది అని చెప్పడానికి ఎటువంటి సందేహం లేదని నెహ్రూ మనవడు,నవీన్ తనయుడు అయినటువంటి అనీష్ నెహ్రూ నిరూపించారు. టిడిపి

6 లో..



## జిల్లాలో ఏడు మండలాల పరిధిలో రూ.130.15 లక్షలతో వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్

:జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత



**రాజమహేంద్రవరం ఫిబ్రవరి 14, ప్రభాత వార్త బ్యూరో**
జిల్లాలోని రాజమహేంద్రవరం డివిజన్ లో 4 మండలాల్లో రూ.78.75 లక్షలతో, కొవ్వూరు డివిజన్ పరిధిలో 3 మండలాల్లో రూ.51.40 లక్షలతో తూర్పు, పశ్చిమ వాటర్ గ్రిడ్ ద్వారా త్రాగునీరు అందచేసే ప్రాజెక్ట్ కు పరిపాలన పరమైన అనుమతులు రావడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా గ్రామీణ నీటి సరఫరా సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ డి. బాలశంకర్ రావు తదితరులతో ప్రాజెక్ట్ అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత జిల్లా పరిధిలోని ఏడు మండలాలలో ఉన్న 101 గ్రామ పంచాయతీలకు చెందిన

తరువాయి 6లో..

# అక్రమ చెరువుల దందాపై అధికారుల్లో కదలిక





**వార్త కథనానికి స్పందన.. అక్రమ తవ్వకం దారులకు నోటీసులు..**

**అయినవిల్లి, ఫిబ్రవరి 14 ( ప్రభాత వార్త ) :**
అక్రమ చెరువుల దందాపై అధికారులు ఎట్టకేలకు కదలిక వచ్చింది.. అక్రమంగా తవ్వకాలు చేస్తున్న వారికి అధికారులు నోటీసులు పంపారు.. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తాగునీటి కాలుష్యానికి మూలకారణమైన రొయ్యల చెరువుల తవ్వకం యథేచ్ఛగా సాగిపోతూనే ఉంది. అనుమతులు లేనిదే చెరువులు తవ్వితే కఠినచర్యలు తీసుకుంటామని రెవెన్యూ, మత్స్యశాఖాధికారులు హెచ్చరిస్తున్నా చెరువుల తవ్వకం ఆగకపోవడం వెనుక కొంతమంది అధికారుల మామూళ్ల వసూళ్లు, రాజకీయ నాయకుల ఒత్తిడే కారణంగా చెబుతున్నారు. జిల్లాలో గత ఏడాది కాలంగా చెరువుల తవ్వకానికి అనుమతులివ్వడం లేదు. ఇటీవల అయినవిల్లి మండలంలో చెరువుల తవ్వకం ప్రారంభం కాగా పోతుకుర్రు గ్రామ ప్రజలు అధికారులపై కన్నెర్ర చేశారు. జిల్లాలో రొయ్యల సాగుకు అనుమతులు తక్కువే. జిల్లాలో తీరప్రాంతంలో తప్ప మరెక్కడా రొయ్యల సాగుకు అనుమతులు లేవు. వరిసాగుతో రైతులకు తీవ్ర నష్టాలు, కష్టాలు తప్పకపోవడంతో నెమ్మదిగా రొయ్యల సాగు చేపట్టారు. ముందుగా నేదునూరు, అయినవిల్లి,విలస,కె జగన్నాధపురం, గ్రామాలలో ప్రారంభమైన రొయ్యల సాగు పోతుకుర్రు క్రమేణా మండలమంతటా చేపలు, రొయ్యల సాగు విస్తరించింది. సుమారు లక్షా 50 వేల ఎకరాల్లో ఆక్వా సాగు చేస్తుండగా దాదాపు 50 వేల ఎకరాలకు పైగా రొయ్యల సాగు చేస్తున్నట్లు అనధికారిక అంచనా. రొయ్యలు, చేపల చెరువుల్లోని కలుషిత నీరు డ్రయిన్లలోకి వెళ్లే అవకాశం లేకున్నా..
యథేచ్ఛగా చెరువులు తవ్వి ఆక్వా సాగిని

తరువాయి 6లో..





## కలెక్టర్ కృత్తికా శుక్లా ను కలిసిన ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానంలో సాగు తాగునీటి సమస్యను పరిష్కరించాలని వినతి..**

**యానం ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**
యానం నియోజకవర్గం యానంలో గత కొద్ది రోజులుగా సాగు, తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని వాటి పరిష్కారానికి నీటి విడుదలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం కాకినాడ జిల్లా కలెక్టర్ ను ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్, పరిపాలన అధికారి మునిస్వామి కలిసి విజ్ఞప్తి చేశారు. సాగునీరు తక్కువ విడుదలవుతున్నాడంతో నియోజవర్గ పరిధిలో ధాల్వా పంట పొలాలు ఎండిపోయి, రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యపై స్పందించిన కలెక్టర్ శుక్ల ధవలేశ్వరం ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. యానాం లో పంట పొలాలు దెబ్బతినకుండా సాగినీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియోజవర్గంలో సుమారు 300 ఎకరాల్లో దాల్వపంటను వేల రూపాయల పెట్టుబడులతో రైతులు సాగు చేశారని గత కొద్ది రోజులుగా నీటి లభ్యత తగ్గిపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, అదేవిధంగా చెరువుల్లో సైతం నీటిమట్టం తగ్గిపోతుంది అని ఫ్రెంచ్ కెనాల్ నుంచి నీటి విడుదలను పెంచాలని ఎమ్మెల్యే అశోక్ కోరారు.


# బ్లాక్ మెయిలర్స్.. గుండెల్లో గుబులు..



**అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారి పని పట్టేందుకు చర్యలు..**
**ఎమ్మెల్సీ తోట ఎఫెక్ట్..?**

**మండపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**
ఆర్‌టీఐ చట్టం పేరిట మండపేటలో భవన యజమానులను బ్లాక్‌మెయిల్ చేసి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇరువురిపై పోలీస్ కేసులు నమోదు నేపథ్యంలో బ్లాక్ మెయిలర్స్ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఇంకా పట్టణంలోనూ తమ గ్రామాల్లోను ఇటువంటి బ్లాక్‌మెయిలర్స్ ఉన్నారని గ్రామాలు, మండల కేంద్రాల నుంచి వైసీపీ నాయకులు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు దృష్టికి తెస్తున్నారు. నియోజకవర్గంలో ప్రజలను బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న వారి వివరాలను సేకరిస్తున్నట్టు తెలిసింది. పారదర్శకత, అధికారుల్లో జవాబుదారీతనాన్ని పెంచేందుకు ప్రభుత్వం తెచ్చిన సమాచార హక్కు చట్టాన్ని పక్కదారి పట్టించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఫిర్యాదుల నేపథ్యంలో గాడు సత్యనారాయణ, సయ్యద్ హుస్సేన్‌లపై నాలుగు రోజుల క్రితం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో సత్యనారాయణను పోలీసులు అరెస్టుచేసి

తరువాయి 6లో..



# జీవామృతంతో విత్తన శుద్ధి..

**పోషక విలువలుగల పంటలు.. అధిక దిగుబడులు..**
**చీడపీడల నివారణకు "బ్రహ్మాస్త్రం"..**
**జిల్లా ప్రాజెక్టు మేనేజరు ఎలియాజర్..**



**అంబాజీపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త..**
బీజామృతంతో శుద్ధి చేసిన విత్తనాలు చీడపీడలు చోకకుండా పోషక విలువలు, రసాయన రహిత ఉత్పత్తులతో పాటు అధిక దిగుబడులు అందిస్తాయని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, కాకినాడ జిల్లా ప్రాజెక్టు మేనేజరు జె. ఎలియాజర్ తెలిపారు. కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం ఇరుసుమండ గ్రామం చిన్నంవారిపేటలో ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ సేద్య సంస్థ సహకారంతో నిర్వహించిన సహజ ప్రకృతి వ్యవసాయ సంబంధిత ఎరువుల ప్రాజెక్ట్ వర్క్ షాపులో ఎలియాజర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఒడిస్సా రాష్ట్రంలోని పర్లాకిమిడిలోని సెంచూరియన్ యూనివర్శిటీలో అగ్రికల్చర్ బీఎస్సీ చదువుతున్న ఇరుసుమండ

తరువాయి 6లో..

## జాతీయ స్థాయి బాస్కెట్ బాల్
# పోటీలకు మౌనిక ఎంపిక..



**అంబాజీపేట, ఫిబ్రవరి 14, (ప్రభాతవార్త)..**
జాతీయ స్థాయి అండర్–14 బాస్కెట్ బాల్ పోటీలకు అంబాజీపేట కొర్లపాటివారిపాలెంకు చెందిన మీసాల మౌనిక ఎంపికైనట్లు బాస్కెట్ బాల్ కోచ్, పీడీ రెడ్డిపల్లి ప్రసాద్ తెలిపారు.ఇటీవల ఏలూరు జిల్లా నూజివీడులో జరిగిన ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఫెడరేషన్ అండర్–14 బాస్కెట్ బాల్ పోటీలలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జట్టు తరఫున మౌనిక పాల్గొ%శ%ని తెలిపారు.ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభను కనబర్చడంతో జాతీయ స్థాయికి ఎంపికైందన్నారు. త్వరలో జరిగే జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో పాల్గొంటుందని ప్రసాద్ చెప్పారు. మౌనిక అమలాపురం శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో 8వ తరగతి చదువుతుందన్నారు. జాతీయ స్థాయికి ఎంపికైన మౌనికకు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.వి.రవిసాగర్, గ్రామస్తులు, క్రీడాభిమానులు అభినందనలు తెలిపారు.



## గోల్డ్ మెడల్ విజేతలకు సన్మానం

**కాట్రేనికోన ఫిబ్రవరి14(ప్రభాతవార్త):**
ఇటీవల స్టేట్ స్కూల్ గేమ్స్ లో అండర్17 వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి, నేషనల్ కు ఎంపికైన తిమ్మాపురం కుచెందిన దొమ్మేటి వేణు సాగర్, దొమ్మేటి వేణు మణికంఠ సోదరులు ను కోచింగ్ ఇచ్చిన ముమ్మిడివరం హెల్త్ లైఫ్ జిమ్ కోచ్ వాసంశెట్టి నరేష్ ను గ్రామపెద్దలు నాయకులు సన్మానం చేసి అభినందించారు.. ఈ కార్యక్రమంలో విత్తనాల వెంకటరమణ నాగిడి నాగేశ్వరరావు, వెంట్రు సుధీర్, శీలం సూర్య నారాయణ, నాగేశ్వరరావు రిటైర్డ్ ఉపాధ్యాయులు రెడ్డి వీరాస్వామి , విత్తనాల బుజ్జి, కడలి వెంకటసత్యనారాయణ వాసంశెట్టి రాజేశ్వరరావు, సంసాని గంగాధర్, విత్తనాల నవీన్,దొమ్మేటి వెంకటేశ్వరరావు, వనచర్ల బాబీ,కముజురాంబాబు,చొల్లంగి రవి తదితరులు పాల్గొన్నారు

## గ్రహణం మొర్రి పిల్లలకు ఉచిత ఆపరేషన్లు....

**అమలాపురం రూరల్, ఫిబ్రవరి 14,( ప్రభాతవార్త):**
గ్రహణం మొర్రి పిల్లలకు ఉచిత ఆపరేషన్లు చేసేందుకు బసవతారకం స్మైల్ ట్రైన్ సెంటర్, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి వైద్యులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సమగ్ర శిక్షాభియాన్ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ ముమ్మిడివరం ఎంఆర్ సీలో ప్రత్యేక క్యాంప్ నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ జిల్లా సహిత సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ తెలిపారు. డాక్టర్ ముకుంద రెడ్డి నేతృత్వంలో గ్రహణం మొర్రి పిల్లలను గుర్తించి ఉచితంగా ఆపరేషన్లు చేస్తారన్నారు. 16వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు క్యాంప్ కొనసాగుతుందన్నారు. పిల్లలకే కాకుండా 50 సంవత్సరాల లోపు వారికి కూడా గ్రహణ మొర్రి ఆపరేషన్లు చేస్తారని, ఈ అవకాశాన్ని గ్రహణం మొర్రి పిల్లలు, పెద్దలు సద్వినియోగం చేసుకునేలా ప్రతి ఒక్కరు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఇతర వివరాలకు సెల్ 7075404424 నంబరుకు సంప్రదించాలన్నారు.

## ఆయుష్మాన్ భారత్లో భాగంగా సైకిల్ ర్యాలీ



**ఏలేశ్వరం ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త):**
ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా యర్రవరం గ్రామంలో డాక్టర్ బి చంద్ర కిరణ్ ఆధ్వర్యంలో హెల్త్ మేళా నిర్వహించారు. దీనిలో భాగంగా సైకిల్ ర్యాలీ ఏర్పాటు చేశారు.ఈసైకిల్ ర్యాలీకి స్థానిక సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు, జడ్పీటీసి నీరుకొండ రామకుమారి సత్యనారాయణలు జండా ఊపి ప్రారంభించారు . ఈ సందర్భంగా వైద్యాధికారి చంద్ర కిరణ్ మాట్లాడుతూ ప్రతిరోజు సైకిల్ తొక్కడం వల్ల బిపి షుగర్ వంటి పలు రోగాలు రాకుండా నివారించుకోవచ్చు అని తెలిపారు.సర్పంచ్ బీశెట్టి,జడ్పీటీసి నీరుకొండ మాట్లాడుతూ సైకిల్ తొక్కడంవల్ల ఆరోగ్యానికి ఎంతో మంచిదని తెలిపారు. మద్యపానం ధూమపానం వంటి మత్తు పదార్థాల దూరంగా ఉండటం వల్ల క్యాన్సర్ వంటి రోగాలు దరి చేరకుండా ఉంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు కొంత సమయం వ్యాయామం చేయాలని దానివల్ల పలు రకాల వ్యాధులు అరికట్టవచ్చని సూచించారు ఈ కార్యక్రమంలోఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి రాజకుమారి, ఎం పి హెచ్ ఓ భాస్కర్, ఎం ఎల్ హెచ్ పి .సౌజన్య, ఏసుబాబు, రాజేంద్రప్రసాద్ తో పాటు ఒకటి రెండు సచివాలయాల ఆరోగ్య సిబ్బంది,ఏ యన్ ఎం , లక్ష్మీదేవి, నాగమణి, ప్రశాంతి, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలో అందరితో పని చెయ్



**కోరుకొండ ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త)**
రాజానగరం నియోజకవర్గంలో నేను తెలుగుదేశం పార్టీ నాయకుడనని చెప్పుకుంటూ బర్రెబాబురావు కార్యక్రమాలు చేయడం, పార్టీ నాయకులకు తెలియపరచకుండా ఎందుకు పనిచేస్తున్నావని,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తన కాల నాగేశ్వరరావు అన్నారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పార్టీ అభిమానిగారా..మీకు స్వాగతం పలుకుతాం కానీ రాజమహేంద్రవరం నుండి వచ్చి ఇక్కడ కార్యక్రమాలు ఎందుకుచేస్తున్నారని అన్నారు.పార్టీనియమనిబంధనలుపాటిస్తూ పార్టీలోకి రావాలని అన్నారు.ఈకార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు గుడ్ సీడ్ సాయం.

**ఉప్పలగుప్తం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త.**
ఉప్పలగుప్తం.కిత్తన చెరువు పంచాయతీ సీతారామపురంలో సోమవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో ఎలిపే లోవరాజుకు చెందిన తాటాకిల్లు పూర్తిగా దగ్ధమైంది. కట్టుబట్టలతో మిగిలి ఉన్న లోవరాజు కుటుంబానికి గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్, అమలాపురం నియోజకవర్గ వైస్సార్ సిపి నాయకుడు కుంచే రమణారావు మంగళవారం సాయం అందించారు.బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు, బియ్యం,బట్టలు,వంట సామాగ్రిని గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు కుంచే అర్జున్ రావు, పరమట రాజేష్, పోలినాటి భీమేష్,దోనిపాటి రాంబాబు,కుంచే అర్జున్ లు అందజేశారు.

## ఘనంగా శ్రీదేవి అమ్మ జన్మదిన వార్షికోత్సవ వేడుకలు



**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త.**
స్థానిక శ్రీదేవి మార్కెట్ లో వేంచేసియున్న శ్రీదేవి అమ్మ వారి జన్మ దిన వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు అమ్మ వారికి క్షీరాభిషేక,పసుపు,కుంకుమలతో, అభిషేకించి,విశేష పూల అలంకరణలతో విశేష పూజా విధులు నిర్వర్తించారు. అధిక సంఖ్యలో భక్తులు పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మ వార్ని దర్శించుకున్నారు.

# జగ్గంపేటలో చంద్రబాబు పర్యటనకు సర్వం సిద్ధం

(మొదటి పేజీ నుంచి)
విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. దీనిలో భాగంగా టిడిపి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ను తీసుకువచ్చి నాయకులు, కార్యకర్తలతో మమేకమయ్యే విధంగా చేయడం తో పాటు ప్రతీ గ్రామ నాయకులు చంద్రబాబు తో ఫొటోలు దిగేవిధంగా ఏర్పాటు చేశారు.రానున్న ఎన్నికలకు దిశానిర్దేశం తో పాటు విజయోత్సవ సభగా ఉండేవిధంగా జన సమీకరణ చేస్తున్నారు. రాజస్థాన్ బాహుబలి ఎద్దుల బండి ప్రత్యేక ఆకర్షణగా నిలిచే విధంగా ఏర్పాటు చేశారు.రాష్ట్రం లో ఏ కార్యక్రమం చేసినా అది నెహ్రూ కే సాధ్యం అనే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఏది ఏమైనా చంద్రబాబు పర్యటనతో జగ్గంపేట నియోజకవర్గ టీడీపీ శ్రేణుల్లో ఉతర్సాహం తీసుకు వచ్చేందుకు సమాయత్తమయ్యారు.



## శభాష్ అనీష్ నెహ్రూ
### అంటున్న టిడిపి సోషల్ మీడియా సైనికులు

(మొదటి పేజీ నుంచి)
కష్టకాలంలో ఉన్నప్పుడు అనీష్ నెహ్రూ సారధ్యంలో జగ్గంపేట నియోజకవర్గ సోషల్ మీడియా గ్రూపులను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సమావేశంలో కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల. నవీన్ కుమార్ సోషల్ మీడియా సైనికులకు ఒక భరోసా ఇవ్వడం జరిగింది. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు మీరు కష్టపడి పార్టీ కోసం పని చేయండి మీకు ఏ కష్టం వచ్చినా నేను ముందుంటానని అప్పుడే తెలియజేశారు. మీయొక్క విలువైన సమయాన్ని నాకు ఇవ్వండి అని నవీన్ కుమార్ చెప్పడం జరిగింది. నన్ను కలవడానికి ఏ నాయకుడు పర్మిషన్ అవసరం లేదని టీడీపీ సోషల్ మీడియా లో పనిచేసిన ప్రతి ఒక్కరూ నా కుటుంబ సభ్యులేనని తెలిపారు. మనం అధికారంలోకి వచ్చిన నాడు ప్రతీ ఒక్కరికీ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ఆనాడే సోషల్ మీడియా సైనికులకు మాట ఇవ్వడం జరిగింది. అధికారం చేపట్టడానికి కొన్ని నెలల సమయం ఉన్నప్పటికీ ఇప్పటి నుండే సోషల్ మీడియాకు ప్రత్యేక స్థానం కల్పించే కార్యక్రమం జరుగుతుంది. ఈనెల 15వ తారీఖున జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన లో భాగంగా టిడిపి సోషల్ మీడియాకు ప్రత్యేక స్థానం కల్పించనున్న అనిష్ నెహ్రూ. చంద్రబాబు పర్యటన నిమిత్తం జగ్గంపేట సోషల్ మీడియా సైనికులకు 30 కార్లను టిడిపి సోషల్ మీడియా సైనికులకు కేటాయించడం జరిగింది. సోషల్ మీడియా సైనికులు జగ్గంపేట నుండి బయలుదేరి, మధురపూడి ఎయిర్. పోర్ట్ కు చేరుకుంటారు. చంద్రబాబు పాల్గొనే ప్రతీ కార్యక్రమాన్ని అతి దగ్గరగా ఎప్పటికప్పుడు దగ్గరనుంచి చంద్రబాబుతో అతి సమీపంగా ఉండే విధంగా సోషల్ మీడియాకు అవకాశం కల్పించడం జరిగింది. కార్యక్రమం మొదలుకొని జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలంలో ప్రారంభమై జగ్గంపేట మండల కేంద్రం చేరుతుంది. ఈ కార్యక్రమంలో చంద్రబాబు కాన్వాయ్ వెంట అతి దగ్గరగా ఫాలో అవ్వడానికి ప్రత్యేకంగా సోషల్ మీడియా సైనికులకు అనీష్ నెహ్రూ సారధ్యంలో నియోజవర్గంలో30 కార్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విధంగా సోషల్ మీడియా సైనికులకు పెద్ద పీఠ వెయ్యడంపై టిడిపి సోషల్ మీడియా సైనికులు ఎంతగానో గర్వపడుతున్నారు. తాత యొక్క రాజకీయ వ్యూహాలను, తండ్రి యొక్క తెగవను కలిపి అనీష్ నెహ్రూ ముందుకు తీసుకెళ్లడంపై తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా సైనికులు ఎంతో గర్వంగా ఉందని, ఇంత భారీ కార్యక్రమంలో పెద్ద నాయకులకు కూడా దక్కని అవకాశం ఒక సోషల్ మీడియా సైనికులకే దక్కిందని, మమ్ములను గుర్తుపెట్టుకుని, ప్రత్యేక గుర్తింపు కల్పించడంపై జగ్గంపేట నియోజకవర్గం సోషల్ మీడియా సైనికులు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. రాబోవు కాలంలో మరింత ఉత్సాహంతో టిడిపి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్తామని, అదే విధంగా అధికార పార్టీ యొక్క నిరంకుశ పాలనను, దురాగతలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతామని తెలిపారు.

## జిల్లాలో ఏడు మండలాల పరిధిలో రూ.130.15 లక్షలతో వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్

(మొదటి పేజీ నుంచి)
178 నివాస ప్రాంతాలు ( హబిటేషన్స్) కు రక్షిత తాగునీరు అందచేసే తూర్పు, పశ్చిమ వాటర్ గ్రిడ్ పనులకు చెంది పరిపాలన ఆమోదం పొందడం జరిగిందన్నారు. రాబోయే 30 సంవత్సరాల అవసరాలకు అనుగుణంగా త్రాగు నీరు అందించే సామర్థ్యం కలిగి ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలోని రాజమండ్రి రూరల్ 10 గ్రామాలు 40 నివాస ప్రాంతాలు కడియం లో 11 గ్రామాలు 32 నివాస ప్రాంతాలు, అనపర్తి 11 గ్రామాలు 19 నివాస ప్రాంతాలు , బిక్కవోలు గ్రామాలు 28 నివాస ప్రాంతాలు ల ద్వారా 4,62,203 మందికి రూ.78.75 లక్షలతో రక్షిత త్రాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా కొవ్వూరు డివిజన్ పరిధిలోని నిడదవోలు నియోజకవర్గం లో గ్రామీణ ప్రాంతం నిడదవోలు మండలం లో 23 గ్రామాలు 25 నివాస ప్రాంతాలు, పెరవలి లో 18 గ్రామాలు 28 నివాస ప్రాంతాలు, ఉండ్రాజవరం లో 15 గ్రామాలు 16 నివాస ప్రాంతాలు లో ఉన్న 2,27,403 మందికి రూ.51.40 లక్షలతో రక్షిత త్రాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు.

## జీవామృతంతో విత్తన శుద్ధి..

(మొదటి పేజీ నుంచి)
గ్రామ మాజీ సర్పంచి చిన్నం లక్ష్మి, బాల విజయారావుల కుమార్తె చిన్నం వీన నిర్వహిస్తున్న బయో రీసోర్స్ సెంటర్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి పొరల్లో ఉన్న చెడు బ్యాక్టీరియాను నాశనం చేయకుండా మిత్ర బ్యాక్టీరియాను అభివృద్ధి చేసేందుకు ఘన, ద్రవ జీవామృతాలను వినియోగించాలన్నారు. విపరీతంగా రసాయన ఎరువుల వాడకం వలన భూమి తన సహజసిద్ధ సారాన్ని కోల్పోకుండా 18 నుండి 30 రకాల విత్తనాలను భూమిలో చల్లి, దుక్కిలో కలియ దున్నాలన్నారు. ఒక ఎరకాకు సరిపడా జీవామృతం తయారు చేసేందుకు 200 లీటర్ల నీరు, 4 కేజీల బెల్లం, 2 కేజీల శెనగపిండి, 20 లీటర్ల దేశీయ గోమూత్రం, గోవు పేడ, పుట్టమట్టి కలిపి మూడు రోజులు నిల్వ ఉంచాలని తెలిపారు. ఉదయం, సాయంత్రం రోజుకు రెండుసార్లు గోడ గడియారం తిరిగే డైరెక్షన్లో జీవామృతాన్ని కలియ తిప్పాలన్నారు. తయారైన జీవామృతంతో ప్రతీ మూడు లీటర్ల జీవామృతంలో 100 లీటర్లు నీరు కలిపి పంటలపై పిచికారి చేయాలన్నారు. తెగుళ్ళు, పురుగుల నివారణకు నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, అగ్నిహాస్త్రం, పసుపురంగు అట్టలు, లింగాకార బుట్టలను వినియోగించాలన్నారు. ప్రకృతి వ్యవసాయ ట్రైనర్ చిన్నం వీన మాట్లాడుతూ పని అనుభవ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో అవగాహన పెంచుకునేందుకు గైడ్ పీడీ ఎలియాజర్ అందిస్తున్న సలహాలు ఎంతో ఉపకరించాయన్నారు. స్థానిక ప్రకృతి వ్యవసాయ విభాగం సిఆర్పి జె.నాగవేణి సహకారంతో కషాయాలు, ఘన, ద్రవ జీవామృతాలు తయారుచేసి రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. గైడ్ ఎలియాజర్ సలహాతో రసాయన ఎరువులు సేంద్రియ ఎరువుల వాడకంలోని తేడాలను గుర్తించేందుకు 60 సెంట్లు భూమిని రెండు భాగాలుగా చేసి పెసర పంటను వేసామన్నారు. జీవామృతాలను, బ్రహ్మాస్త్రంలను క్షేత్రస్థాయిలో తయారుచేసి రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చిన్నం వీన తెలిపారు. బ్రహ్మాస్త్రం వాడిన పంటలు చీడపీడలను ఆశించకుండా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధిస్తున్నామని రైతులు తెలుపుతున్నారని సిఆర్పి నాగవేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్పీలు కె.మల్లీశ్వరి, టి.దుర్గా లక్ష్మీ, ఎం.దుర్గాభవాని, డి.వెంకట నాగమణి, ఎం. సరిత శ్రీలక్ష్మి, కె.అరుణ, రైతుల చిన్నం బాల విజయరావు, వక్కల%శీ%క బుల్లియ్య, ఆకుల నాగేశ్వరరావు, గెల్లా అశోక్, పెదపూడి శ్రీనులు పాల్గొన్నారు

## మహాశివరాత్రి ఉత్సవ విధులపై కార్యదర్శులతో సమావేశం



**రాజవొమ్మంగి, ఫిబ్రవరి14, ప్రభాతవార్త**
ఈనెల 18వ తేదీ మహాశివరాత్రి సందర్భంగా జడ్డంగి గ్రామంలో స్వయంభూ వెలసిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయం వద్ద భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఏడు పంచాయతీలకు చెందిన కార్యదర్శులు, వలంటీర్లు సంయుక్తంగా మూడు రోజులపాటు ఆలయం వద్ద నిర్వహించాలని రాజవొమ్మంగి ఎంపీడీవో కోసు బాపన్నదొర ఆదేశించారు. మంగళవారం రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. మూడు రోజులపాటు విధులను నిర్వహించాల్సి వారి వివరాలను కార్యదర్శులకు అందించారు. ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాను మండలపరిషత్ నోటీసు బోర్డులో ప్రదర్శించారు. ఇదే కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించి కన్సల్టెంట్ రిథమ్ యాప్ లో పెండింగ్ లో ఉన్న 294 మంది విద్యార్థుల వివరాలను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కోసు బాపన్నదొర, కొప్పు విక్టోరియా ప్రమీలరాణి, సీఆర్పీ డి.శ్రీనివాస్, ఏ కోటేశ్వరరావు, యు శ్రీనివాస సుబ్రహ్మణ్యం, ఎన్. వంశీ. కృష్ణారెడ్డి, రొంగర కిషోర్, సుమ్మర్ల రాంబాబు, వి గోవిందరాజు, ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు

## దూసరపాములో అడవి రాజులు పండుగ



**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**
అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ దూసరపాము గ్రామ సర్పంచ్ చీడి. శివ ఆధ్వర్యంలో మంగళవారం అడవి రాజుల పండుగని నిర్వహించారు. సర్పంచ్ పొలంలో ఓ చెట్టు క్రింద వెదురుతో చేసిన చిన్న బాణాలను ఉంచి, అత్తెసరుని నైవేద్యంగా పెట్టి అడవిరాజులబాబుకు పూజలను చేసి, మొక్కులను తీర్చుకున్నారు. అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, మంతెన. ముసలయ్య, కనిగిరి రాజబాబు, కలవలపల్లి రాంబాబు, డిప్యూటీ తహశీల్దారు అల్లు సత్యనారాయణ, విఆర్వోలు సీతారపు నానాజీ, కనిగిరి ద్రాక్షాయనీరావు, భారీ ఎత్తున ప్రజలు అన్నదానంలో పాల్గొన్నారు.

## గోల్డెన్ టెంపుల్ సృష్టికర్త శ్రీ నారాయణి అమ్మవారిని దర్శించుకున్న ఆదిత్య అధినేతలు



**గండేపల్లి ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త):**
ఆదిత్య విద్యా ప్రాంగణం సూరంపాలెం: ఆదిత్యా విద్యా సంస్థల అధినేత డా ఎన్ శేషారెడ్డి,శ్రీమతి నల్లమిల్లి లక్ష్మీ రాజ్యం దంపతులు తమిళనాడు లో గల వేలూరు సమీపంలో ఉన్న ప్రముఖ పుణ్య క్షేత్రం అయిన గోల్డెన్ టెంపుల్ ను దర్శించి లక్ష్మి దేవి అమ్మ వారి అనుగ్రహం పొందడం జరిగింది . ఈ సందర్భంగా గోల్డెన్ టెంపుల్ సృష్టికర్త అయిన శ్రీ నారాయణి అమ్మవారిని కాకినాడకు రావలిసినదిగా డా. శేషారెడ్డి దంపతులు ఆహ్వానించారు. దానికి శ్రీ నారాయణి అమ్మవారు భవిష్యత్ లో కాకినాడ విచ్చేసి కాకినాడ ప్రజలను ఆదిత్యా విద్యా సంస్థల లో గల విద్యార్థులను ఆశీర్వదించుటకు తప్పక వస్తానని అంగీకారం తెలియజేసినట్లు డా. శేషారెడ్డి తెలిపారు.

## గురుకుల పాఠశాలలో
# సమస్యలు పరిష్కారానికి చర్యలు..



**అల్లవరం.ఫిబ్రవరి14, ప్రభాత వార్త.**
గోడి గురుకుల బాలుర పాఠశాలలో సమస్యలు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా సమన్వయ అధికారి అంగడి మురళీ కృష్ణ స్పష్టం చేశారు. అల్లవరం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల పరిషత్ అధ్యక్షుడు ఇళ్ళ శేషగిరిరావుతో సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా సమన్వయ అధికారి అంగడి మురళి కృష్ణ,రాష్ట్ర టెక్నికల్ అధికారి యోగేంద్ర, గురుకుల పాఠశాల బాలుర ప్రిన్సిపాల్ సాయిబాబు లు గురుకుల పాఠశాలలో సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో గ్రౌండ్ లెవిలింగ్ పనులు చేసేందుకు కాంట్రాక్టర్ అందుబాటులో రాని పరిస్థితి నెలకొందన్నారు.డ్రైన్, లెవిలింగ్ పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి రోజు వంట విభాగములో చెత్త ఎక్కువగా నిల్వ ఉంటుందని ఆ సమస్యను మండల అభివృద్ధి అధికారితో మాట్లాడి పరిష్కరించాలని ఎంపీపీ ని కోరారు. పాఠశాలలో సెప్టిక్ ట్యాంక్ క్లిన్ చేసేందుకు రాజమండ్రి నుండి వచ్చిన బృందాన్ని ఆ సమయంలో స్థానికంగా క్లిన్ చేసేవాళ్ళు అడ్డుకోవడంతో నెలల తరబడి ట్యాంకులలో వ్యర్థాలు ఉండడంతో డ్రైన్ సమస్య ఎదురవుతుందన్నారు. ఎంపీపీ శేషగిరిరావు గురుకుల పాఠశాలలో బాత్రూమ్ సంబంధించి తలుపులు, వాటర్ పైపులు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని పీఆర్ జేఈ సంపన్ ను ఆదేశించారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు చర్మ వ్యాధులపై ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ ఎన్.శ్యామ్ ప్రసాద్, ఎమ్.కె సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గంలో మౌలికసదుపాయాలకల్పనకు అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే గొల్లపల్లి
### రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**యానం ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం లో మౌలికసదుపాయాల కల్పనకు అధికప్రాధాన్యతనిస్తూ లక్షలాది రూపాయిల ఖర్చుతో రోడ్డుల నిర్మాణాలకు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ తెలిపారు.మంగళవారం దరియాలతిప్ప లో ఎమ్మెల్యే ల్యాడ్ నిధులతో చేపట్టిన సిసి రహదారుల క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఒఎన్ సిసి సంస్థ ద్వారా వచ్చిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సిఎస్ఆర్) నిధులతో 17 పనులు చేసేందుకు అనుమతి లభించిందని వాటిని సైతం త్వరితగతంగా ప్రారంభించి పూర్తిచేస్తామన్నారు. పట్టణ పరిధిలో వివిధ లేఅవుట్లలో, గృహాలు నిర్మాణం చేసుకున్నప్పటికి వాటిలో కనీస సదుపాయాలు ఉండటంలేదని దీంతో నివాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తనకు పలు పిర్యాదులు అందుతున్నాయని ఆవిధంగా వారి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు ఆ ప్రాంతాల్లో సైతం విద్యుత్, రహదారుల నిర్మాణాలను దశలవారీగా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి మునిస్వామి, పిడబ్ల్యుడి ఏఈ నాగరాజు ,మున్సిపల్ ఇంఛార్జి కమీషనర్ ఖండపల్లి రామకృష్ణ, నాయకులు పండు సిద్ధార్థకుమార్, సబ్బతి శ్రీను. లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ మెయిలర్స్ గుండెల్లో గుబులు..

(మొదటి పేజీ నుంచి)
రిమాండ్కు తరలించగా, హుస్సేన్ పరారీలో ఉన్నాడు. తమను కూడా వీరిద్దరూ బ్లాక్మెయిలింగ్ చేసినట్టు రెండు రోజుల క్రితం ఇరువురు వ్యక్తులు ఇచ్చిన ఫిర్యాదులపై మరో రెండు కేసులు నమోదయ్యాయి. పీడీ యాక్టు నమోదు చేయనున్నట్టు పోలీసులు తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్సీ తోట ఎప్పుడు ముందుంటారు. అదే ఒరవడితో ఎన్నో ఏళ్లుగా మండపేట ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని బాధితులు ఆయన దృష్టికి తేవడంతోనే వీరి ఆగడాలకు చెక్ పెట్టారని తెలుస్తోంది.. దీంతో నియోజకవర్గ ప్రజల నుంచి ఆయనకు అభినందనలకు వెల్లువెత్తుతున్నాయి. మండపేటలో గతంలో ఏ నాయకుడు చేయలేని పనిని దమ్మున్న నాయకుడిగా పేరొందిన ఎమ్మెల్సీ తోట చేసి చూపించారని వారి బాధితులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారట. తాపేశ్వరం, ఇప్పనపాడు, పాలతోడు, ద్వారపూడి, ఏడిద, రాయవరం, చెల్లూరు, మాచవరం, వెంటూరు, కోరుమిల్లి తదితర గ్రామాల్లో కొందరు ఆర్టీఐ పేరిట అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, వారి పని కూడా పట్టాలని ఆ గ్రామాలకు చెందిన ప్రజలు ఫోన్చేసి కోరినట్టు తెలిసింది. దీంతో అటువంటి వారి వివరాలను ఎమ్మెల్సీ తోట సేకరిస్తున్నారని సమాచారం. ఎవరెవరు అధిక సంఖ్యలో ఆర్ టీ ఐలు పెట్టి అధికారులను ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్న వారి వివరాలను అధికారులను ఆరా తీస్తుండడం తెలిసి బ్లాక్మెయిలర్స్ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. అదే విధంగా పట్టణంలో వీరిద్దరే కాకుండా పలువురు ఆర్టీఐ చట్టాన్ని అడ్డు పెట్టుకొని బ్లాక్మెయిలింగ్ పాల్పడ్డారని వారి బాధలు కూడా లేకుండా చూస్తే మండపేట, నియోజక వర్గంలోని ప్రజలు అధికారులు ఊపిరి పీల్చుకుంటారని ఎమ్మెల్సీకి విన్న విస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఆర్ టీ ఐ చట్టాన్ని తమ చుట్టంగా చేసుకుని ప్రభుత్వ కార్యాలయాలపై ఫిర్యాదులతో అటు అధికారులను ఇటు ప్రజలను భయ బ్రాంతులకు గురి చేసిన వారు కూడా మరికొంత మంది ఉన్నారని వారి చిట్టా కూడా బయటకు తీయాలని కోరుతున్నారు. ఇంత కాలానికి బ్లాక్ మెయిలర్లనుంచి విముక్తి కలిగినట్లైందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అక్రమ చెరువుల దందా పై అధికారుల్లో కదలిక..

(మొదటి పేజీ నుంచి)



పంట కాలువల్లోకి వదలడం వల్ల తాగునీరు కలుషితమవుతోంది.అంతేగాకుండా రొయ్యల సాగుకు బోర్ల సాయంతో ఉప్పునీటిని ఉపయోగించడం వల్ల భూగర్భజలాలు ఉప్పగా మారి డెల్టా ప్రాంతంలో తాగునీటి కష్టాలు ఏర్పడుతున్నాయి. గతంలో అనేక గ్రామాల్లో తాగునీటి అవసరాలకు బోరు నీటిని ఉపయోగించుకోగా నేడు అలాంటి అవకాశం లేకుండా పోయింది. రొయ్యల సాగుకు తోడు వాటిని స్టోరేజ్ చేయడానికి ఎక్కడికక్కడ స్టోరేజీలు ఏర్పాటుచేయడం, రొయ్యలను కెమికల్స్తో శుభ్రం చేసిన నీటిని కాలువల్లోని వదలడం వల్ల నీటి కాలుష్యంతోపాటు వాతావరణ కాలుష్యం కూడా ఏర్పడుతోంది. చేపల సాగంటూ చెరువులు తవ్వి రొయ్యలు సాగు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ముడుపుల మత్తులో అధికారులు చర్యల తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తున్నాయి.రొయ్యల సాగు వల్ల మండలమంతటా ఉప్పునీటి కొయ్యగా మారిపోయే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రొయ్యల సాగు కారణంగా పక్కనున్న సారవంతమైన భూములు కూడా వరిసాగుకు పనిచేయడం లేదంటూ అనేకమంది రైతులు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. దీంతో చెరువుల తవ్వకానికి అనుమతులు నిలిపివేశారు. అయితే అయినవిల్లి మండలంలో చెరువుల తవ్వకాల విషయం బయటపడింది. గతంలో చేపల చెరువుల పేరుతో రొయ్యలు సాగుచేస్తున్న రైతులపై కూడా చర్యలు తీసుకోవాలని, అనుమతులు లేని ప్రాంతంలో రొయ్యల సాగును నిలుపుదల చేయాలని వరి పండించే రైతులు కోరుతున్నారు. పోతుకుర్రులో ఎటువంటి అనుమతి లేకుండా రొయ్యల చెరువులు తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. కొబ్బరి తోటలో ఉన్న చెట్లును తొలగించి రాత్రి సమయంలో జెసిబిలతో పదుల సంఖ్యలో ట్రాక్టర్లు ద్వారా మట్టిని రియల్ ఎస్టేట్ కు తరలిస్తున్నారని స్థానికులు అంటున్నారు. అక్రమ తవ్వకాలపై తాసిల్దార్ రియాజ్ హుస్సేన్ ను " ప్రభాత వార్త " వివరణ కోరగా పోతుకుర్రు గ్రామంలో రొయ్యల చెరువులు తవ్వకాలకు ఎటువంటి అనుమతి లేదని తెలిపారు. కొబ్బరి చెట్లను తొలగించి అనుమతుల లేకుండానే చెరువులు తవ్వుతున్నట్లు వెలువడిన " ప్రభాత వార్త " కథనానికి స్పందించిన తాసిల్దార్ రియాజ్ హుస్సేన్ సంబంధిత భూమి యజమానులకు నోటీసులు జారీచేయడం జరిగిందని తెలిపారు.కాగా రొయ్యల చెరువులు తవ్వకాలను నిలుపుదల చేయాలి స్థానికులు ఇప్పటికే కోర్టును ఆశ్రయించారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**ముమ్మిడివరం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

పురుగుల మందు తాగి అమలాపురం ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఒక వ్యక్తి సోమవారం రాత్రి మృతి చెందాడు ముమ్మిడివరం మండలం కునాలంక కు చెందిన నల్లా వెంకటేశ్వరరావు (వెంకన్న) 41 ఈ నెల 12వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్య దానికి పాల్పడ్డాడు వ్యవసాయ కూలీగా పనిచేసే వెంకటేశ్వరరావు భార్య భానుమతి 7 నెలల క్రితం కువైట్ వెళ్ళింది అక్కడ పనికి కుదిరిన యజమాని భానుమతిని ఫోన్లో మాట్లాడనివ్వటం లేదని ఇబ్బందులు పెడుతున్నాడని చెప్పడంతో వెంకటేశ్వరరావు గల్ఫ్ పంపిన ఏజెంట్ను నిలదీయగా అతను స్పందించకపోవడం భార్య ఫోన్లో మాట్లాడకపోవడంతో మనస్థాపం చెంది 12వ తేదీన పల్లవారిపాలెం వివేకానంద వారధి వద్ద పురుగుల మందు తాగి ఆపస్మారక స్థితికి చేరుకోవడంతో అతన్ని అమలాపురం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు వెంకటేశ్వరరావుకు ఒక అమ్మాయి ఒక అబ్బాయి ఉన్నాడు ఈ మేరకు ముమ్మిడివరం ఎస్సై కే సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## గ్రహణం మొర్రి కి వైద్య పరీక్షలు

**ముమ్మిడివరం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి, సమగ్ర శిక్ష డాక్టర్ ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో ముమ్మిడివరంలో ఈ నెల 16వ తేదీన స్క్రీనింగ్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు జిల్లా సహిత విద్య సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ తెలిపారు గ్రహణం మొర్రి స్క్రీనింగ్ క్యాంపు ముమ్మిడివరం మండల వనరుల కేంద్రంలో 16వ తేదీ ఉదయం 10 గంటల నుండి రెండు గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు ఆరు నెలల వయసు నుండి 50 సంవత్సరాల వయసుగల వారు ఈ శిబిరానికి హాజరు కావచ్చు అన్నారు గ్రహణం మొర్రి సంబంధించి ఆపరేషన్ చేయించుకున్న, చేయించుకోని వారు కూడా హాజరు కావచ్చు అన్నారు ఇతర వివరాలకు 9963654283 నెంబర్ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు



## ఆయుష్మాన్ భారత్

### సైకిల్ ఫర్ హెల్త్ ర్యాలీ

**సఖినేటిపల్లి, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:**

సఖినేటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయుష్మాన్ భారత్ సైకిల్ ర్యాలిని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ అధ్యక్షుడు,ఆసుపత్రి అభివృద్ధి కమిటి ఛైర్మన్ వీరా మల్లిఖార్జునరావు ప్రారంభించారు. ప్రతి రోజు సైకిల్ తొక్కడం ద్వారా శారీరక ఆరోగ్యంసమకూర్చుకోవాలని ఆయన తెలిపారు. సైకిల్ ర్యాలీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి మూడు తూముల వరకు సాగింది. ఈ కార్యక్రమములో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎస్.వి.వి.ఎస్.ఎన్.మూర్తి,ప్రధానోపాధ్యాయుడు నరహరశెట్టి సత్యనారాయణ, హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏ.ఎన్.ఎం.లు, హెల్త్ అండ్ వెల్నెస్ సి. హెచ్. ఓ లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## క్లాసికల్ స్వైన్ ఫ్లూ వ్యాధి నిరోధక టీకా లు

**కాట్రేనికోన ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:**

మండల పరిధిలో ని నడవపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న 70 పందులుకు క్లాసికల్ స్వైన్ ఫ్లూ వ్యాధినిరోధక టీకాల ను కాట్రేనికొన మండలపశువైద్యధికారి డాక్టర్ ఆకుల రమేశ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పెంపకం దారుల వద్దకు వెళ్లి వేయడం జరిగినది. ఈ సందర్బంగా డాక్టర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ మండలం లో 200 వరకూ టీ కాల డోసులు ఈ వారం రోజుల్లో వేస్తామని, అదనంగా టీ కాల అవసరం ఉన్నా వాటికీ కూడా తీసుకువస్తామని అన్నారు. పందుల పెంపకం దారులు అందరూ ఈ టీకా లను తప్పనిసరిగా వే యించాలని అయన తెలిపారు ఈ కార్యక్రమంలో నడవపల్లి పశు వైద్య సహాయకులు గొలకోటి గాంధీ పాల్గొన్నారు



## శ్రీ ధనలక్ష్మి కళ్యాణ లక్ష్మి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం భాగంగా హెూమములు

**యానాం ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం : యానాం గోపాల్ నగర్ లోని రామరాజు గార్డెన్లో వెలసిన శ్రీ ధనలక్ష్మి కళ్యాణ లక్ష్మి అమ్మవారి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం నిర్వాహకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. గురువారం వరకు విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమాలు జరుగుతాయన్నారు.చింతా బుల్లెయ్య వెంకటలక్ష్మి పుణ్య దంపతుల కుమారులచే గోపాల్ నగర్ లోని రామరాజు గార్డెన్ లో నిర్మించిన నూతన ఆలయంలో వాడపర్రు వాస్తవ్యులు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత శ్రీమాన్ సుదర్శనం వెంకట జనార్ధనాచార్యులు ఆధ్వర్యంలో చింతా వెంకట గణేష్, సీత మరియు చింత సాంబమూర్తి (శివ), నాగరత్నకుమారి పుణ్య దంపతులచే మంగళవారం శ్రీ ధనలక్ష్మి కళ్యాణ లక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచనం, ఋత్విగ్వరుణలు, దీక్షాధారణ, సర్వ దేవతా ప్రార్థన, చతుర్వేద పారాయణ యాగశాల ప్రవేశం యాగ మందిర పూజ,వాస్తుపూజ,అంకురార్పణ, అగ్ని ప్రతిష్టాపన,శాంతి హెూమములు,దిగ్దేవత బలి, ప్రధానం వంటి కార్యక్రమాలు ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ఘనంగా మల్లిడి వారి సత్తెమ్మతల్లి సంబరం



**అనపర్తి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :-**

అనపర్తి లోని మల్లిడి హరినాధ రెడ్డి ఇంట్లో మల్లిడి వారి సత్తెమ్మతల్లి అమ్మవారి సంబరం శనివారం నాడు ఉదయం పందిరి రాట ముహూర్తం తో మల్లిడి వెకటరెడ్డి, మల్లిడి సుబ్బారెడ్డి మరియు మల్లిడి సత్యనారాయణ రెడ్డి మల్లిడి తాతరెడ్డి వారి కొడుకులు మనవళ్ళు ఆధ్వర్యంలో వైభవం గా ప్రారంభమయ్యింది.శనివారం నాడు ద్వారపూడి రూరల్ మండలం కేశవరం గ్రామం మెయిన్ రోడ్ లో ఉన్న సత్తెమ్మతల్లిని పంబనాధం తో మేల్కొలుపుతారు. అక్కడనుంచి అనపర్తి చేరుకుని దేవిచౌక్ సెంటర్ నుంచి అమ్మవారిని చీరల మీద నడిపిస్తూ కాళ్ళకి నీరు పోస్తూ భక్తులు ఘనంగా స్వాగతం పలుకుతూ సాయిబాబా గుడి మీదుగా శేషగిరిరావు పేట లోని మల్లిడి హరినాధ రెడ్డి ఇంటికి చేరుకున్నారు.రెండవరోజు ఆదివారం నాడు తెల్లవారుజామునుంచి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ పూజలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాం అందుకున్నారు.మధ్యాహ్నం నుంచి అనపర్తి మెయిన్ రోడ్ మరియు వీధులలో అమ్మవారి ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఊరేగింపు లో గరగ నృత్యాలు, గుర్ర గేదెలు, బుట్ట బొమ్మలు, ఎలుగుబంటి వేషాలు, కాలికా నృత్యాలు, భారీ బాణాసంచా అందరినీ అలరించాయి.రాత్రికి సత్తెమ్మ తల్లి అమ్మవారి కధ చెప్పి అమ్మవారికి పొట్టేలు నైవేద్యం గా సమర్పించి మూడవ రోజు సోమవారం తెల్లవారుజామున అమ్మవారిని పంపించారు. ఈ కార్యక్రమంలో మల్లిడి వారి కుటుంబ సభ్యులు మల్లిడి శంకర్ రెడ్డి,మల్లిడి ప్రతాప్ రెడ్డి, మల్లిడి శ్రీనివాస్ రెడ్డి,మల్లిడి హరినాథ్ రెడ్డి, మల్లిడి సత్తిరెడ్డి, మల్లిడి తాతారెడ్డి, మల్లిడి చైతన్య సాయినాథరెడ్డి, మల్లిడి వెంకట రామారెడ్డి(గోకవరం)మల్లిడి మణికంఠ రెడ్డి, సతీష్ రెడ్డి, మల్లిడి వారి ఆడపడుచు నల్లమిల్లి సత్యవతి వాళ్ళ పెద్ద కుమారుడు సత్తిరెడ్డి చిన్నబ్బాయి వెంకటరెడ్డి నల్లమిల్లి వీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ పోటీలకు క్రీడాకారులు ఎంపిక

**అమలాపురం, పిబ్రవరి14,ప్రభాతవార్త**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 10వ రాష్ట్ర సీనియర్ మెన్ అండ్ ఉమెన్ పవర్ లిఫ్టింగ్ పోటీలు జరగ నున్నాయి.ఈ చాంపియన్షిప్ 2023 పోటీలను మార్చి 11మరియు12 తేదీల్లో అమలాపురంలో నిర్వహిస్తున్నామని కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు తెలిపారు.ఈపోటీలకు హెల్త్ అండ్ ఫిట్నెస్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పవర్ లిఫ్టింగ్ టీంను ఎంపిక చేయడం జరిగిందని అసోసియేషన్ అధ్యక్షులు ఎనుముల కృష్ణ పద్మరాజు తెలిపారు. మొత్తం 30మంది క్రీడాకారులను సీనియర్స్, మాస్టర్స్,ఉమెన్ మరియు బెంచ్ ప్రెస్ నాలుగు విభాగాలుగా ఎంపిక చేశారు.జిల్లా నలు మూలల నుంచి వచ్చిన సెలక్షన్ కమిటీ సభ్యులైన ఎంవి సముద్రం, వి నరేష్,ఎస్.త్రిమూర్తులు జి.గణేష్బాబు ఆధ్వర్యంలో ఎంపిక చేయడం జరిగింది. పోటీలకు ఎంపికైన పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో విజేతలై జాతియ స్థాయి పోటీలకు ఎంపికై మన ప్రాంత క్రీడా ప్రతిభను చాటాలని అసోసియేషన్ సెక్రెటరీ ఒంటెద్దు వెంకన్నాయుడు ఆకాంక్షించారు. ఎంపికైన క్రీడాకారుల వివరాలు ప్రకటించారు.ఉమెన్ విభాగంలో పి వందన,ఎం భావన,ఎం శ్రేయ,జి సుభద్ర వున్నారు.మాస్టర్స్ విభాగంలో సిహెచ్ కిరణ్ కుమార్, వి శివశంకర్ ప్రసాద్,బి అప్పన్న, సిహెచ్ శ్రీవెంకటరత్నం, జివిఎస్ఎన్.మూర్తి, డిఆర్కె శ్వరరావు, శివ ప్రసాద్ ఎంపికైయ్యారు.బెంజ్ ప్రెస్ విభాగంలో వి నరేష్,జివిస్ శేగిరిరావు,జి గణేష్ బాబు,ఐ సత్య నారాయణమూర్తి లను ఎంపిక చేశారు.మెన్ విభాగంలో ఎం వీరేంద్ర,వి లోవ కుమార్, పి క్రాంతి,ఎం కుమార్,కె నీరజ్,బి యశ్వంత్, జి సచిన్, ఎస్ శివ బాబు,వై ఉదయ్ కిరణ్,బి శివసాయి వీరబాబు,బి సూర్య ప్రకాష్,ఎస్ కృష్ణవంశీ,డి వేణు మనికంట,కె బాబి,బి దుర్గాప్రసాద్,డి వేణు సాగర్,డి రాజేష్,ఎవివి సత్యనారాయణ,జి సతీష్ కార్తికేయ లతో పాటు కెప్టెన్ గా ఎం వీరేంద్ర,వైస్ కెప్టెన్ గా లోవ కుమార్ లను టీం కోచ్ గా ఎంవి సముద్రం, మేనేజర్ గా వి నరేష్ లను ఎంపిక చేశారు.ఈ టీమ్ మెంబర్స్ అందరినీ అసోసియేషన్ ప్రతినిధులు ఎనుముల, వెంకన్నాయుడు, నగబేరి కృష్ణమూర్తి,ముంగర ప్రసాద్,కంకిపాటి జిమ్ క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

## ధాన్యం బకాయిలను చెల్లించాలంటూ రైసుమిల్లు ఎదుట రైతుల ఆందోళన

**ఈనెల 15వ తేదీన రైసుమిల్లు వేలానికి ఏర్పాట్లు**

**తమ బకాయిలు చెల్లించే వరకు వేలం ఆపాలంటున్న రైతులు**



**రావులపాలెం, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త) :**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం ఈతకోట శ్రీ కళ్యాణ చక్రవర్తి రైసుమిల్లు ఎదుట ధాన్యం బకాయిలను చెల్లించాలంటూ రైతులు మంగళవారం ఆందోళన చేపట్టారు. ఇప్పటికే మూతపడిన ఈ రైసుమిల్లును ఈనెల 15వ తేదీన ఈ వేలం వేసేందుకు స్టేట్ బ్యాంక్ అధికారులు ప్రకటన చేయడంతో పలువురు రైతులు రైసుమిల్లు గేటు వద్ద శిబిరం ఏర్పాటు చేసుకుని నిరసన తెలిపారు. 2019వ సంవత్సరంలో సుమారు రూ.10 నుంచి 16 కోట్ల విలువైన ధాన్యాన్ని రైసుమిల్లు యాజమాన్యానికి విక్రయించామని, అయితే ఇంతవరకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. అప్పటినుంచి వాయిదాలు వేస్తూ కాలయాపన చేసారన్నారు. ఈ నేపథ్యంలో బ్యాంకుకు బకాయిలు చెల్లించక పోవడంతో స్టేట్ బ్యాంకు అధికారులు రైసుమిల్లును స్వాధీనం చేసుకుని ఈనెల 15వ తేదీన వేలం వేసేందుకు సన్నాహాలు చేస్తున్నారన్నారు. తమకు బకాయిలు చెల్లించే వరకు వేలం పాట నిలిపివేయాలని, తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేసారు. వేలం పాటజరిపినా తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. తమకు న్యాయం చేయని పక్షంలో ఆత్మహత్యలే శరణ్యం అన్నారు. ఈ ఆందోళనలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. రైతుల బకాయిలు చెల్లించాలి : ఆకుల రైతుల ఆందోళనకు తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ మద్దతు తెలిపారు, రైతుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేసారు.

## గ్రాసిమ్పై ముదురుతున్న ఇరు పార్టీల వాదనలు

**బిక్కవోలు ప్రభాత వార్త పిబ్రవరి 14**



బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలోని గ్రాసిమ్ పరిశ్రమ విస్తరణ కు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ సభ తేదీ దగ్గర పడుతున్న కొద్దీ అధికార ప్రతి పక్ష పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం జరుగుతుంది. కాసుల కోసం ఎమ్మెల్యే పరిశ్రమ కు సపోర్ట్ చేస్తున్నారని, ప్రజారోగ్యం గురించి పట్టించుకోవడం లేదని, పరిశ్రమ వల్ల పర్యావరణ ముప్పు ఉందని, భవిష్యత్తు లో భూగర్భ జలాలు ఇంకి పోయి రైతుల కు అనేక ఇబ్బందులు వస్తాయని, పరిశ్రమ కు వచ్చే ఉప్పు వల్ల అనేక రకాల ఇబ్బందులు ఉన్నాయని పరిశ్రమ ను నిలుపుదల చేయాలనీ మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణా రెడ్డి విమర్శిస్తుంటే, పరిశ్రమ వల్ల చుట్టుపక్కల గ్రామాలు అభివృద్ధి చెందుతున్నవని దానిని చూడలేకే మాజీ ఎమ్మెల్యే విమర్శలు అని వైస్సార్సీపీ నాయకులు స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొల్లాటి ఇశ్రాయేలు ఈ రోజు పత్రికా సమావేశం లో విమర్శించారు స్థానికంగా ఏర్పాటు చేసిన పత్రికా సమావేశం లో మాట్లాడుతూ ఆయన మాజీ ఎమ్మెల్యే పై విరుచుకుపడ్డారు. 2014 ఎన్నికలలో కేపీర్ పరిశ్రమ వ్యతిరేక ఉద్యమం వల్లే టీడీపి గెలిచిందని గెలిచిన తరువాత పరిశ్రమ నిలుపుదల విషయం లో ఏ చర్యలు తీసుకొన్నారని ఆయన ప్రశ్నించారు.2019 మీ ప్రభుత్వం అధికారం లోనే పరిశ్రమ మూడు అంచెలు గా అభివృద్ధి పరచుకొనుటకు జిఓ ఇచ్చిందని ఆ జిఓ ప్రతులను సమావేశం లో ప్రదర్శించారు అదే విధంగా ఉద్యమసమయంలో కేసులు ముఖ్యమంత్రి హామీ మేరకు రద్దు కోరుతూ జిఓ విడుదల చేసారని కేసులో వున్న వారంతా ఒకేసారి కోర్టుకు హాజరు కావలసి ఉందని దానికోసమే కేసుల విషయం లో జాప్యం జరుగుతుందని వివరించారు. కేపీర్ వ్యతిరేక ఉద్యమ సమయంలో ఎన్నో కేసులు నమోదు అయ్యాయని, ఉద్యమం లోపాల్గొన్న అందరి పై ఏదో సందర్భంలో కేసులు నమోదు అయ్యాయని మరి ఉద్యమ గురించి ఎక్కువగా పాటుపడిన నల్లమిల్లి పై ఒక్క కేసు కూడా ఎందుకు నమోదు కాలేదు? అని ఆయన ప్రశ్నించారు. ఉద్యమం పేరు చెప్పి పబ్బం గడుపుకోవడానికి ఇది కేపీర్ యాజమాన్యం కాదని, ఎవరికి డబ్బు సంచులు రాలవని ఆయన వ్యాఖ్యనించారు. పొల్యూషన్ విషయం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చూసుకొంటుందని, పరిశ్రమ పూర్తి స్థాయి లో పనిచేప్పుడు పెండింగ్ వున్న ఉద్యోగ దరఖాస్తుదారులకు అవకాశాలు ఇస్తారని ఆయన తెలిపారు. ఏదో ఆశించి ఉద్యమం కోసం ప్రజలను రెచ్చగొట్టడం మంచిది కాదని తన అనునాయులను వెంటబెట్టుకొని ప్రజల తో సంబంధం లేని ఉద్యమాలు ఏదో ఆశించి చేసేవే అవుతాయనాయి ఆయన ఆరోపించారు. ఆయన వెంట సత్తి సత్తి బాబు ఉప్పుల అప్పారావు, పైడి శెట్టి రాము, రామకుర్తి సత్యనారాయణ జిగడ కొండయ్య, మరుకుర్తి శ్యామ్, అడపా చక్ర రావు, కుందేటి శ్రీను, పోకల సాయిబాబు, అల్లం వేంకటేశులు, రెడ్డి మణి కంఠ పాల్గొన్నారు.



## చంద్రబాబు పర్యటన విజయవంతం చేయండి

### -మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి

**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త):**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లో మూడు రోజుల పర్యటనను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి పిలుపునిచ్చారు. కాకినాడ రూరల్ నియోజవర్గం కరప మండలంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా వ్యతిరేక విధానాలపై కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బుధవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా కాకినాడ రూరల్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు పాల్గొని జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీకి ప్రజలలో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక వైసీపీ ప్రభుత్వం అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తుందని , జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు కలిగించిన తెలుగుదేశం పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరం..

### హెచ్.ఎం. నాగజ్యోతి..

**అంబాజీపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త..**


పాఠశాలలు, విద్యాభివృద్ధికి ప్రభుత్వ తోడ్పాటుతో పాటు దాతల సహకారం ఎంతో అవసరమని హెచ్.ఎం. వైఎస్ నాగజ్యోతి అన్నారు. మండలంలోని గంగలకుర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకంలో భాగంగా విద్యార్థులు భోజనం చేసేందుకు దాత కొల్లూరు కామేశ్వరి సూచన మేరకు వారి కుమారులు కొల్లూరి బాపూరావు, కొల్లూరి విశ్వనాథ%శీ%లు సుమారు రూ. 40 వేలు విలువైన 350 స్టీలు కంచాలను అందించారని హెచ్ఎం తెలిపారు. అలాగే పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు నండూరి సుబ్బారావు 10వ తరగతి విద్యార్థులకు సాయంకాలం జరిగే అదనపు తరగతుల నిర్వహణలో అల్పాహారం సమకూర్చేందుకు రూ. 20 వేలు అందించారు.9వ తరగతి విద్యార్థులకు నోట్ బుక్స్ సమకూర్చేందుకు అంగీకరించారని హెచ్ఎం నాగజ్యోతి తెలిపారు. దాతలను గ్రామ సర్పంచి కాండ్రేగుల శ్రీనివాస్, పి ఎం సి ఛైర్మన్, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఘనంగా సంజీవయ్య జయంతి

**సఖినేటిపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాత వార్త:**



ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి కార్యక్రమం రాజోలు తాలూకా సమిష్టి వ్యవసాయ సహకార సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు గెద్దం ప్రభాకరరావు అధ్యక్షతన ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు టాండన్ రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి గా, కేంద్రమంత్రి గా విప్లవాత్మక సంస్కరణలకు నాంది పలికి, అరు లక్షల ఎకరాలు పేదలకు పంపిణీ చేసిన ఘనత సంజీవయ్యకే దక్కిందని అన్నారు. కాపులకు రిజ్వేషన్లు కల్పించడం, పరిశ్రమలు, ఆనకట్టలు స్థాపన, ఎస్సీ బీసీ లకు ప్రమోషన్ లో రిజ్వేషన్లు వంటి వి ప్రవేశపెట్టిన సమతా మూర్తి సంజీవయ్య అని కొనియాడారు.ముఖ్య అతిది నాగేశ్వరరావు,సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల తపొబ్రహ్మాం, పైడిపర్తి నారాయణ కుమార్, తరపట్ల రవికుమార్, కంకటాల శ్రీను, చింతా శేషు, యేసయ్య, జంపన ప్రసాదరావు, నల్లి సత్యం,చింతా కుమార్ రాజ్, తాడి మోహన్ రావు, మత్తి జయబాబు తదితరులు పాల్గొన్నారు.




## సైకిల్ తొక్కు...ఆరోగ్యం పట్టు..

### సైకిల్ తొక్కితే ఆరోగ్యంతో పాటు ప్రకృతి సంరక్షణ..

**అంబాజీపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త..**

ప్రతిరోజు సైకిల్ తొక్కడం ద్వారా వ్యాధినిరోధక శక్తిని పెంచుకోవడంతోపాటు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం అవుతారని వైద్యాధికారులు ఎ.ఇంద్రావతి, జి.వి.గీతాంజలిలు అన్నారు. ఆరోగ్య మేలా కార్యక్రమంలో భాగంగా ముక్కామల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సైకిల్ తొక్కండి...ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోండి.. ప్రకృతిని కాపాడంటూ ... పాఠశాల విద్యార్థులచే మంగళవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ సైకిల్ తొక్కడం వల్ల గుండెకు సంబంధించిన వ్యాధులతో పాటు దీర్ఘ కాలిక వ్యాధులకు స్వస్తి చెప్పవచ్చున్నారు. ఒత్తిడిని దూరం చేసి మానసికొల్లాసానికి దోహదపడుతుందన్నారు. వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతీ ఒక్కరూ రోజుకు గంట పాటు సైకిల్ తొక్కడం ఆరోగ్యానికి ఎంతో సహకరిస్తుందన్నారు. అనంతరం స్థానిక పీహెచ్సీ నుండి నాలుగు రోడ్ల సెంటర్ వరకు ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఎఎన్ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.

# విశేషంగా ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన

**ప్రత్తిపాడు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త..** కాకినాడ జిల్లా ప్రతిపాడు మండలం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఈ ఆదివారం రాత్రి ప్రదర్శించిన కోలాట ప్రదర్శన గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంది.. గ్రామానికి చెందిన యువతులు, చిన్నారులు కలిసి సుమారు 40 రోజులుగా శిక్షణ పొంది మొదటి ప్రదర్శనను గురువర్యుల ఆధ్వర్యంలో ప్రదర్శించడం జరిగింది.. ఈ కార్యక్రమాన్ని ప్రతిపాడు గ్రామానికి చెందిన కొట్టేటి శ్రీనివాసరావు శేషు కుమారి దంపతులు మరియు గనేశ్వరరావు రమాదేవి దంపతులు ఆధ్వర్యంలో ఈ కోలాటం బృందం శిక్షణ పొందినది.. కార్యక్రమంలో మొదటిగా చిన్నారులకు గజ్జల పూజా కార్యక్రమం నిర్వహించి గురువులచే చిన్నారులకు గజ్జలను కట్టించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సభకు జడ్పిటిసి బెహరా రాజరాజేశ్వరి దొరబాబు, గ్రామ సర్పంచ్ గూడాల విజయలక్ష్మి మరియు ఇతర నాయకులు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమంలో నిర్వహించి కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. సమావేశంలో పలువురు మాట్లాడుతూ ప్రాచీన కళలు అంతరించిపోతున్న తరుణంలో కోలాటం వంటి తలను ప్రశ్నించడం అభినందిని అన్నారు.. ఇటువంటి ప్రాచీన కళలు గ్రామాల్లో సమైక్యతకు దోహదపడతాయని జడ్పిటిసి బెహరా రాజరాజేశ్వరి అన్నారు.. కోలాటం ప్రదర్శించిన నిర్వాహకులను కోలాట బృందాన్ని అభినందించారు. ఈ కోలాట బృందం అధ్యక్షురాలు, నిర్వాహకురాలు శేషు కుమారి, రమాదేవి మాట్లాడుతూ కార్యక్రమానికి గ్రామంలో సహకరించిన సత్య సాయి డిప్యూటీ నాగేశ్వరరావు గారు, లక్ష్మణ్ కుమార్ గారికి మరియు ఆర్థికంగా సహకరించిన మదినే నూకరాజు గారు, మేడిశెట్టి శ్రీను గారు మరి కొందరు అందించిన సహాయ సహకారాలు మరువలేని అన్నారు వారికి కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. కార్యక్రమానంతరం వారిని సన్మాన సత్కారాలను గావించారు. ఈ కార్యక్రమమునకు తిరుమల తిరుపతి దేవస్థానమున సంబంధించిన దాస్య సాహిత్య ప్రాజెక్ట్ సభ్యులు గురువర్యులు పశ్చిమగోదావరి జిల్లా చాగల్లు వాస్తవ్యులు నిమ్మగడ్డ వెంకట శివరామకృష్ణ ఆధ్వర్యంలో, అద్భుతమైన సంగీత గాన మాధుర్యము తొ విశేషంగా ఆకట్టుకోవడం జరిగింది. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన కోలాటం భజన గురువర్యులు పెద్దలు పాల్గొనడం జరిగినది.





## చంద్రబాబు పర్యటన నేపథ్యంలో అనపర్తి టౌన్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం

**అనపర్తి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :-** అనపర్తిలో ఫిబ్రవరి 17 తేదీన జరగబోయే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనపర్తి నియోజకవర్గ పర్యటన నేపథ్యంలో అనపర్తి టౌన్ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై, సన్నాహక ఏర్పాట్లు గురించి చర్చించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.



## చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి

### - టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు

**రావులపాలెం, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త) :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టనున్న పర్యటనలో అధికసంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు కోరారు. రావులపాలెం పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం కొత్తపేట నియోజకవర్గ టీడీపీ నేతల సమావేశం సత్యానందరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో టీడీపీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్చార్జి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకుడు వలవల బాబ్జి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చంద్రబాబు ఈనెల 15వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు రాజమండ్రి విమానాశ్రయానికి చేరుకుంటారన్నారు. అలాగే 17వ తేదీన అనపర్తిలో చంద్రబాబు సభ జరుగుతుందని ఈ కార్యక్రమాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, గుత్తుల పట్టాభి రామారావు, మేడపాటి కాసురెడ్డి, మాసాబత్తుల ఆనందరావు, సతీష్ రాజు, కేతా శ్రీనివాసరావు, కాసా విజయసాగర్, జక్కంపూడి వెంకటస్వామి, ముత్యాల బాబ్జి, కంఠంశెట్టి శ్రీనివాసరావు, ముదునూరి వెంకటరాజు, మెర్ల గోపాలస్వామి, అధికారి నాగేశ్వరరావు, గుబ్బల మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబుపర్యటన ఏర్పాట్లను నిలిపివేసిన టిడిపి నాయకులు

**కోరుకొండ ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త)** తూర్పుగోదావరిజిల్లాలో పర్యటన నిమిత్తం వస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పర్యటనలో స్వాగత ఏర్పాట్లను, భారీ స్థాయిలో వివిధ కార్యక్రమాలను తలపెట్టి పనులను అదే పార్టీ నాయకులు నిలిపివేయడం ప్రజలను ఆశ్చర్యానికి గురి చేసింది. స్వాగత ఏర్పాట్లు నిర్వహించే తెలుగుదేశం పార్టీ బీసీ నేత బర్ల బాబూరావు పై స్థానిక నాయకులు మీకు ఇక్కడ సంబంధం ఏమిటని, మీరు ఏదైనాపార్టీకార్యక్రమాలుచేసినట్లయితే స్థానిక నాయకులను సంప్రదించి చేయాలని వాగ్వాదానికి దిగడంతో పార్టీ కార్యక్రమాలను నిలిపివేసి అభిప్రాయానికితెలియపర్చడం జరుగుతుందని బర్ల బాబురావు ఆవేదన వ్యక్తం చేశారు.



## అగ్ని ప్రమాద నిరాశ్రయులకు నిత్యావసరవస్తువులు పంపిణీ

**ఉప్పలగుప్తం, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త.** ఉప్పలగుప్తం మండలం కిత్తన చెరువు సీతారామపురంలో ఇటీవల ఇల్లు దగ్ధమైన కారణం గా జడ్పీటీసీ గెద్దం సంపదరావు గారు ఎలిపే లోవరాజు ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఇళ్లు దగ్ధమై కోల్పోయిన బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాట్రు కృష్ణ ధనలక్ష్మి, కొంకి ఏడుకొండలు, నాయకులు దేవరపల్లి నానిబాబి, చిల్లా లక్ష్మణరావు, జంగా ప్రసాద్, పోతుల శ్రీనుబాబు, జెవి ఐ, కందేరు సత్యనారాయణ, ముసలి స్వార్దన్ రాజు ఉన్నారు

## చంద్రబాబు జిల్లా పర్యటనను విజయవంతం చేయండి...

### కార్యకర్తలకు అభిమానులకు పరుపుల రాజా పిలుపు

**ప్రత్తిపాడు ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** ఈ నెల 15,16,17 తేదీలలో మాజీ ముఖ్యమంత్రి వర్యులు,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన సందర్భంగా ఈరోజు ప్రత్తిపాడు లో నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరిగింది.కార్యక్రమం లో మాజీ మంత్రులు బండారు సత్యనారాయణ మూర్తి, ప్రత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ యనమల కృష్ణుడు మరియు నియోజకవర్గ పరిశీలకులు పిచ్చెట్టి చంద్రమౌళి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ జిల్లాలో చంద్రబాబు నాయుడు పర్యటన ను విజయవంతం చేయాలని నియోజకవర్గ శ్రేణులకు పిలుపునిచ్చారు.జిల్లా అంటే చంద్రబాబు గార్కి చాలా అభిమానం మరియు నమ్మకం అని అన్నారు.వారి నమ్మకం ను వమ్ము చేయకుండా పార్టీ శ్రేణులు అంతా జిల్లా లో ఆయన వెంట ఉండాలి అని కోరారు. రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి యనమల కృష్ణుడు మాట్లాడుతూ జిల్లాలో చంద్రబాబు పర్యటన ను విజయవంతం చేయాలి అన్నారు.ప్రత్తిపాడు నుండి పెద్ద సంఖ్య లో జగ్గంపేట రావాలి అని కోరారు.నియోజకవర్గం లో వరుపుల రాజా ఏ కార్యక్రమం చేపట్టిన రాష్ట్ర స్థాయిలో గుర్తింపు ఉంటుంది అన్నారు.మాజీ మంత్రి వర్యులు బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ చంద్రబాబు రాష్ట్ర పర్యటన లో విశేష స్పందన వస్తోంది అన్నారు.. జిల్లాలో కూడా అంతే అద్భుతం గా వారికి స్వాగతం పలకాలి అన్నారు.ప్రజలు జగన్ కి ఒక్క ఛాన్స్ ఇచ్చి తప్పు చేశామ అని వాస్తవం గ్రహించారు అన్నారు.అందుకే చంద్రబాబు పర్యటన కి అంతటి స్పందన వస్తోంది అన్నారు.నిజాయితీ, అనుభవం,మానవత్వం లేని జగన్ అంటే రాష్ట్ర ప్రజలు అసహ్యం పెంచుకొన్నారు అన్నారు.రాజా లాంటి నాయకుడు ప్రత్తిపాడు ఇంచార్జ్ గా పనిచేయడం సంతోషం అని అన్నారు. రెండున్నర ఏళ్లకే ప్రజలలో తిరుగుబాటు, వ్యతిరేకత వచ్చిన ఏకైక ప్రభుత్వం అన్నారు.ప్రస్తుతం జగన్ నిద్రలేని రాత్రులు గడుపుతున్నాడు అన్నారు. విడిచి పోవడం తప్ప తప్ప జగన్ కి మరో ఆప్షన్ లేదు అన్నారు..జగన్ లోకేష్ పాదయాత్ర కి సంఘీభావం గా నియోజకవర్గం లో రాజా చేపట్టిన బైక్ ర్యాలీ ఒక చరిత్ర అన్నారు.ఈ కార్యక్రమం లో పెద్ద సంఖ్య లో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు...

## దోమలకు చెక్ పెట్టేందుకు పొగ స్ప్రే...

**అమలాపురం రూరల్, ఫిబ్రవరి 14, (ప్రభాత వార్త):** వివిధ రకాల వ్యాధులకు కారణమవుతున్న దోమలకు చెక్ పెట్టేందుకు అమలాపురం రూరల్ మండలం కామనగరువు గ్రామంలోని పలు వీధుల్లో ఫాకింగ్ మిషన్ తో పొగ స్ప్రే చేస్తున్నారు. అందులో భాగంగానే మంగళవారం రాత్రి 14వ వార్డులో పొగ స్ప్రే చేశారు. గ్రామ సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు పంచాయితీ సిబ్బంది ప్రతి వార్డులో తిరుగుతూ దోమల నివారణకు పొగ స్ప్రే చేస్తున్నారు. ఈ పొగ స్ప్రే తీరును గ్రామ సర్పంచ్ అరుణకుమారి చంద్రశేఖర్ దంపతులు పర్యవేక్షించారు.





## నేడు టిడిపి అధినేత చంద్రబాబు రాక..

**గోకవరం, ఫిబ్రవరి 14 ప్రభాత వార్త** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. గత వారం రోజులుగా నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పలుచోట్ల పర్యటనకు సంబంధించి స్థల పరిశీలన చేశారు. చంద్రబాబు నాయుడు పర్యటనకు సంబంధించి గత ఐదు రోజుల నుండి మండల నాయకులు కార్యకర్తలు శ్రమించి ఎటువంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, మంగ రౌతు రాము, కన్నబాబు గునిపె భరత్, పాలూరి బోసు బాబు, పులపర్తి బుజ్జి, మేడిశెట్టి వీరబాబు, రాయవరపు శ్రీను, పోసిన ప్రసాద్, అడప భరత్, గున్నూరి లాజర్, మార్గా చిట్టి బాబు, బత్తుల సత్తిబాబు, ఉంగరాల గణేష్, చింతల మండపాక అన్నదొర, గోపి, రాజు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్‌తో చేయూత..

**గోకవరం,ఫిబ్రవరి 14ప్రభాత వార్త** గోకవరం :వెలి చెట్టి చక్రపాణి అనే బాలుడు పుట్టుకతోనే చెవిటి మూగ కారణంగా తల్లిదండ్రులు పేదవారు కావడంతో విషయం తెలుసుకున్న ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు. ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఎమ్మెల్యే 5 లక్షల 30 వేల రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు చేయించారు. ఈ రోజున ఆ లెటర్ తీసుకెళ్లి గుంటూరులో ఉన్న రాఘవ రాయుడు హాస్పటల్ డాక్టర్ యార్లగడ్డ సుబ్బారాయుడును కలిసి లెటర్ ఇవ్వడం జరిగిందని ఎంపీపీ అన్నారు. 15 రోజుల్లో ఆపరేషన్ చేయిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబుకి, ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు కు, తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో మైనార్టీలకి కుచ్చుటోపి

**-వైసీపీ దుర్మార్గపు పాలనలో ఇదేమి ఖర్మ మనకు అని చింతిస్తున్న మైనార్టీలు**

**-మాజీ ఎంఎల్ఏ కొండబాబు**

**కాకినాడ సిటీ, ఫిబ్రవరి 14,(ప్రభాతవార్త)** తెలుగుదేశం పార్టీ హయంలోనే మైనారిటీల అభివృద్ధి జరిగిందని, మాయ మాటలతో మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మైనార్టీలకి కుచ్చుటోపి పెట్టిందని, కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మరియు టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.డి నజీర్ పేర్కొన్నారు. మంగళవారం నగర మైనారిటీ విభాగ అధ్యక్షులు ఎస్.కె రహీమ్ అధ్యక్షతన జగన్నాథపురం అజామ్ మసీద్ ప్రాంతంలో వైసీపీ పాలనలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ఇదేం ఖర్మ మన మైనారిటీలకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో ముస్లిం వర్గాలను అన్ని విధాలుగా ఆదుకోవడం జరిగిందని, వివాహానికి శుభకార్యాలు నిర్వహించుకునేందుకు షాదీఖానా నిర్మాణాలు చేశారని, మసీదుల, బరియల్ గ్రౌండ్స్ ఆధునీకరించడం జరిగిందని, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా వివిధ రుణాలు అందించగా నేడు వైకాపా పాలనలో జగన్ రెడ్డి ఏ ఒక్కరికైనా మైనారిటీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించారని ప్రశ్నించారు. మైనార్టీ కార్పొరేషన్ నిధులను దారి మళ్లించి మైనార్టీ కార్పొరేషన్ పూర్తిగా నిర్వీర్యం చేశారని, ఆంధ్ర రాష్ట్ర ప్రజలు, వ్యాపార వర్గాలే, కాకుండా వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆంధ్ర రాష్ట్రానికి పట్టిన దరిద్రం జగన్ రెడ్డి అని, ఇంకా ఎంతకాలం ఆంధ్ర రాష్ట్రానికి ఈ ఖర్మ అని బాధపడుతున్నారని తెలిపారు. ఎం.డి నజీర్ మాట్లాడుతూ గత టిడిపి పాలనలో సబ్ ప్లాన్ ఏర్పాటు చేశారని, దుల్హన్ (పెళ్లికానుక) పథకం ద్వారా రూ.లక్ష రూపాయలు సహాయం అందజేశారని, రంజాన్ పండుగతో పాటు హిందువుల పండుగలకు కూడా తోఫా సరుకులు అందించారని, ఇమాంలకు మౌజన్‌లకు గౌరవ వేతనం అమలు చేయడం జరిగిందని, మక్కా వెళ్లు భక్తులకు, విదేశీ విద్యకు ఆర్థిక తోడ్పాటు అందించారని, మసీదుల మరమ్మత్తులు నిర్వహించేందుకు నిధులు మంజూరు చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడి గారిదని ఒక్కసారి అవకాశమంటూ కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి పాదయాత్రలో ఇమాంలకు రూ.15 వేలు, మౌజన్‌లకు రూ.10వేలు చేస్తామని, దుల్హన్ పథకం ద్వారా లక్షన్నర ఇస్తామని చెప్పి ఉన్న పథకాలను రద్దు చేశారని విమర్శించారు. ఈ మూడున్నర సం. వైసీపీ పాలనలో ముస్లింల కోసం ప్రత్యేకించి చేసిన అభివృద్ధి కానీ, సంక్షేమం కానీ, ఏమిటో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజలు మరల వైసీపీ మాయమాటలను నమ్మే రోజులు పోయాయని, వాస్తవాలను గమనిస్తున్నారని అభివృద్ధి చేసే నాయకుడి కోసం ఎదురు చూస్తున్నారని వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డికి బుద్ధిచెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎం.ఎ తాజుద్దీన్, షేక్ బాబులు, పార్లమెంట్ అధ్యక్షులు ఎం.డి ఖాన్, ఎం.ఎ సయ్యద్, జిల్లా నాయకులు ఎం.డి అన్సర్, షేక్ రహీమ్, అలీఫ్ అలీ, ఖాదర్ అలీఖాన్, సయ్యద్ అలీ, అయిషా, అన్వర్, ఫైసల్, జమీల్, ఎం.డి జాఫర్, కరీముల్లా, మన్సూర్, బేగం, ఇమామ్ సొహెల్, అమీర్, గబ్బర్ సింగ్, ఖాన్, ఫక్రీద్, కరీంఖాన్, తదితరులు పాల్గొన్నారు



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# మొబైల్, టివి వదలట్లేదా !



ప్రతి ఇంట్లో రెండేళ్ల పిల్లలు ఫోను లేనిదే అన్నం ముద్ద నోట్లో పెట్టడం లేదు. ఐదేళ్ల పిల్లలు టివి కట్టేస్తే చాలు ఎవరో కొట్టినట్లే పెద్ద పెట్టున ఏడుస్తున్నారు. అయితే ఇలా మొబైల్స్, టీవిలకు అలవాటు పడితే ఆ పిల్లల్లో ప్రవర్తనా పరమైన లోపాలు వస్తాయని చెబుతున్నారు నిపుణులు. ఈ ఇబ్బందిని అధిగమించ డానికి పలు సూచనలు చేస్తున్నారు.

- సాధారణంగా రెండు, మూడేళ్ల చిన్నారులు ఆటలు, పాటల ద్వారా కొన్ని విషయాలను నేర్చుకుంటారు. ఇందుకోసం సాధారణంగా దృశ్య, శ్రవణాలనే సాధనాలుగా ఎంచుకుంటాం. అలాగని ప్రతి పనికీ గ్యాడ్జెట్స్ మీదే ఆధారపడితే మాత్రం.. పిల్లలు వాటికి అలవాటు పడి మొబైల్ ఇస్తేనే కానీ ఏ పనీ చేయనని మంకుపట్టు పట్టి కూర్చుంటారు. బదులుగా బొమ్మలతో ఆడుకునేలా చూడాలి. కథలు చెప్పి వారిని మరిపించాలి. పెరట్లో తిప్పుతూ పరిసరాలను పరిచయం చేయాలి. అయితే, ఇదేమంత తేలికైన విషయం కాదు. తల్లిదండ్రులూ కాస్త ఓపికతో వ్యవహరిస్తేనే సాధ్యమవుతుంది. దీనివల్ల వారి మెదడూ చురుగ్గా, సానుకూలంగా పనిచేయడం మొదలుపెడుతుంది.
- కాస్త ఎదిగిన పిల్లలు టివిలకో, మొబైళ్లకో అతుక్కుపోతుంటే.. ముందు మీ ఇంటి వాతావరణంలో ఇంకెవరైనా అలా చేస్తున్నారేమో గమనించండి. వారితో ఆ అలవాటు ఆన్పించండి. చిన్నారులతో ఎక్కువ సమయం గడిపేలా చూసుకోండి. వారితో ఆటలాడండి. పాటలు పాడండి. ఇవన్నీ.. మీ మనసుని కూడా తేలికపరుస్తాయి. వారినీ గ్యాడ్జెట్స్‌కి అలవాటు పడకుండా చేస్తాయి కాస్త పెద్ద పిల్లలైతే వారి సమయాన్ని అభిరుచుల వైపునకు మళ్లించండి. స్నేహితుల పరిచయం, ఇష్టమైన పనిచేయడం వంటివన్నీ వీడియోల పై ధ్యాసను మళ్లిస్తాయి.
- మీ పనికి అడ్డం వస్తున్నారనో, కాసేపు అల్లరి చేయకుండా ఉంటారనో.. పిల్లల చేతికి మొబైల్ ఇచ్చే అలవాటుని ముందు మీరు మానుకోండి. ఇంటి పనిలో వారినీ భాగం చేయండి. ఎప్పుడైనా వారి చేతికి ఫోను ఇచ్చినా.. కచ్చితంగా సమయాన్ని నిర్దేశించండి. కుటుంబ సభ్యులతో మాట్లాడేటప్పుడూ, భోజనం చేసేటప్పుడూ, నిద్రపోయేటప్పుడూ.. గ్యాడ్జెట్స్ జోలికి వెళ్లకుండా నియంత్రించండి. అంతేకాదు, ఫోనులు ఇచ్చేటప్పుడే డేటా .నియంత్రణ లో ఉంచడం, చైల్డ్‌లాక్స్ వేయడం వంటివి చేస్తే వారు అలవాటు పడతారన్న భయం అక్కర్లేదు. ❑

# కొలాజెన్ కోసం..

చర్మం మృదువుగా, ఆరోగ్యంగా ఉండా లంటే శరీరంలో కొలా జన్ ఉత్పత్తి సక్రమంగా జరగాలంటూన్నారు నిపుణులు. దీని ఉత్పత్తికి తోడ్పడే ఆహార పదార్థాలను సూచిస్తున్నారిలా..



**ముదురాకుపచ్చని...** ముదురాకుపచ్చ ఆకుకూరలు సహా బ్రకలీ, బీన్స్ వంటి ఆకుపచ్చని కూరగాయల్లో ఫ్రీరాడికల్స్ ముందస్తు వృద్ధ్యాప్యాన్ని నిరోధిస్తాయి. చర్మ ఆరోగ్యానికి తోడ్పడే కొలాజెన్ ఉత్పత్తికి కావలసిన గుణాలు వీటిల్లో మెండుగా ఉంటాయి. అలానే అవకాడోలో ఉండే ఒమేగా ఫ్యాటీ యాసిడ్స్ కూడా కొలాజెన్ ఉత్పత్తికి తోడ్పడతాయి.

**ఉసిరితో..** ఉసిరా యాంటీ ఏజింగ్‌గా పనిచేసి, చర్మ ఆరోగ్యానికి కావాల్సిన కొలాజెన్‌ని ఉత్పత్తి చేస్తుంది. రోజూ ఓ గ్లాసు ఉసిరి రసం తీసుకుంటే పిగ్మెంటేషన్ తగ్గి, చర్మం తాజాగా, మృదువుగా, బిగుతుగా మారుతుంది.



**పప్పు.. పాలు...** కందిపప్పులోని కాపర్, మాంగనీస్ వంటి ఖనిజ లవణాలు కొలాజెన్ ఉత్పత్తిలో ప్రధాన పాత్రవహి స్తాయి. అలాగే పాలు, పెరుగు, పన్నీర్, వెన్న వంటి పాల ఉత్పత్తుల్లోని జింక్ కొలాజెన్ ఉత్పత్తికి సాయపడు తుంది. చర్మాన్ని నిత్యం మృదువుగా ఉంచుతుంది.



**వెల్లుల్లి...** సల్ఫర్ పుష్కలంగా ఉండే వెల్లుల్లి శరీరంలో కొలాజెన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. ఇందులోని ఆల్ఫాలి పోయిక్ యాసిడ్ కొలాజెన్ కణజాలాన్ని ఎప్పటికప్పుడు పునర్మించగలదు. అలాగే బీటా కెరోటిన్, ఏ విటమిన్ ఉండే క్యారెట్ కొలాజెన్ ఉత్పత్తిని పెంచి, చర్మానికి మృదుత్వం సహా రక్త ప్రసరణను మెరుగు పరుస్తుంది.



**చేపలో...**అమినో యాసిడ్స్ నిండుగా ఉండే చేప కొలాజెన్ ఉత్పత్తిలో ముందుంటుంది. చర్మం పొడారకుండా కాపాడుతూ.. అన్ని కాలాల్లోనూ మృదువుగా ఉండేలా చేస్తుంది. అలాగే చికెన్‌లో ప్రొటీన్లు కొలాజెన్ ఉత్పత్తికి తోడ్పడి చర్మాన్ని తాజాగా, మృదువుగా ఉంచుతాయి. ❑

# ఎంబ్రాయిడరీలో మహిళా వ్యాపారవేత్తలు..



'మనసు దోచుకునే ఎంబ్రాయిడరీ డిజైన్లంటే మహిళలందరికీ మక్కువే.. అయితే ఒక్కోసారి ఇవి బాగా ఖర్చుతో కూడుకుని ఉంటాయి. ఈ క్రమంలో మనకు నచ్చినట్లుగా డిజైన్ చేసే అలాంటి యంత్రమేదో మన దగ్గరే ఉంటే..? అనుకునే సందర్భాలు ఎన్నో ఉంటాయి. ఇలాంటి ఎందరో అతివల మనసును చదివారు హైదరాబాద్‌కు చెందిన గుమ్మడి భవ్య. వ్యక్తిగత అభిరుచిని బట్టి ఎలాంటి ఎంబ్రాయిడరీ డిజైన్ అయినా గంటల్లో డిజైన్ చేసుకునేందుకు వీలుగా ఉండే పూర్తి స్థాయి ఆటోమేటిక్‌గా నడిచే 'రోబోటిక్ ఎంబ్రాయిడరీ మెషీన్స్' విక్రయించే వ్యాపారం ప్రారంభించా రామె. అందుబాటు ధరల్లో ఈ పరికరాల్ని విక్రయిస్తూనే.. ఎంబ్రాయిడరీ శిక్షణతో ఎంతోమంది మహిళల్ని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతోన్న భవ్య.. తన బిజినెస్ జర్నీ గుర్చి తెలుసుకుందాం...

మాది హైదరాబాద్.. గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక ఉన్నతోద్యోగంలో స్థిరపడ్డాను. ఐటి రంగంలో ఎనిమిదేళ్లు పనిచేశా. చక్కటి జీతం, టెన్షన్ లేని ఉద్యోగం.. తొలుత ఇవి చాలనిపించేది. కానీ రోజులు గడుస్తున్న కొద్దీ ఈ రొటీన్ లైఫ్‌స్టైల్ బోరింగ్‌గా అనిపించేది. ఉద్యోగానికి తోడు కొత్తగా ఏదైనా వ్యాపారం ప్రారంభిస్తే బాగుంటుందన్న ఆలోచన వచ్చింది. అది కూడా ఎప్పటికీ స్థిరంగా కొనసాగే బిజినెస్ చేయాలనిపించింది.

**ఆ ఆలోచనతోనే...** ఒక మహిళే మరో మహిళను ముందుకు నడిపించగలదన్న సిద్ధాంతాన్ని నమ్మే వ్యక్తిని నేను. అందుకే నా వ్యాపారంతో మరింతమంది మహిళల్ని స్వయం ఉపాధి దిశగా నడిపించాలనుకున్నా. ఈ క్రమంలోనే మహిళలకు బాగా సుపరిచితమైన కుట్లు, అల్లికలు గుర్తొచ్చాయి. వీటికి విద్యతో సంబంధంలేదు. ఎవరైనా అటు ఇంటి పనులు చేసుకుంటూనే.. ఇటు వ్యాపారాన్నీ నిర్వహించుకోవచ్చనిపించింది. అయితే దీని గురించి మావాతో చర్చించి.. ఈ ఆలోచనను యథావిధిగా కాకుండా.. ఎంబ్రాయిడరీ మెషీన్స్ రూపంలో తీసుకురావాలనుకున్నా. అదీ కంప్యూటర్ టెక్నాలజీ సహాయంతో, పూర్తి స్థాయి ఆటోమేటిక్‌గా నడిచే యంత్రాల్ని అందుబాటు ధరల్లోనే వినియోగదారులకు చేరువ చేయాలనుకున్నా. ఈ మేథోమ థనమే 2017లో 'ఎంటిసి (మల్టీ నేషనల్ ట్రేడింగ్ కార్పొరేషన్) ఎంబ్రాయిడరీ మెషీన్స్' సంస్థకు తెరతీసింది. చైనా, జర్మనీ, జపాన్.. వంటి దేశాల్లో ఎంబ్రాయిడరీ మెషీన్స్‌ని తయారుచేసే సంస్థలతో టై అప్ అయ్యి.. వాటిని దిగుమతి చేసుకొని తక్కువ ధరకు వినియోగదారులకు అందించడమే మా సంస్థ ముఖ్యోద్దేశం. తద్వారా మరింతమంది మహిళల్ని సాధికారత దిశగా నడిపిచాలన్న ఆలోచన, ఆచరణతోనే గత ఆరేళ్లుగా ముందుకు సాగుతున్నాం.



**నాలుగు దశల్లో..!** ఈ మెషీన్స్ కోసం వినియోగదారులు సులభంగా వాడేలా యూజర్ ఫ్రెండ్లీ సాఫ్ట్‌వేర్‌ను ప్రత్యేకంగా అభివృద్ధి చేయించుకున్నాం. మా మెషీన్స్ సహాయంతో నాలుగంటలే నాలుగే దశల్లో ఎంత భారీ ఎంబ్రాయిడరీ డిజైన్ అయినా సులభం అదీ తక్కువ సమయంలో వేసేసుకోవచ్చు. ముందుగా ఫ్రేమ్ పరిమాణాన్ని బట్టి క్లాత్‌ను సెట్‌చేసుకోవాలి. ఆపై డిజైన్‌ను ఎంచుకోవడం, సైజును బట్టి చిన్నగా/పెద్దగా/ఒకే డిజైన్ ఎక్కువసార్లు వచ్చేలా.. డిజైన్‌ను ఎడిట్ చేసుకోవడం, కలర్ కాంబినేషన్స్ ఎంచుకోవడం, క్లాత్‌పై మార్కింగ్ పెట్టిన ఫ్రేమ్‌లో డిజైన్ వచ్చేలా మెషీన్‌ని సెట్ చేసుకోవడం.. ఇలా ఈ నాలుగు దశలు పూర్తయ్యాక.. స్టార్ట్ బటన్ ప్రెస్ చేస్తే చాలు.. మన ప్రమేయం లేకుండా మెషీన్ దానంతటదే కుట్టేస్తుంది. ఒకవేళ మధ్యలో దారం తెగినా, ఇతర సమస్యలేవైనా వచ్చినా.. బీప్ సౌండ్ వస్తుంది. మనం చెక్ చేసుకొని తిరిగి దారం ఎక్కించడం.. వంటివి చేస్తే తిరిగి కుట్టడం ప్రారంభిస్తుంది. స్టిచ్ కౌంట్‌ని బట్టి సాధారణ బ్లౌజులైతే రోజుకు మూడు నాలుగు సులభంగా పూర్తవుతాయి. అదే కాస్త భారీ ఎంబ్రాయిడరీ ఉంటే ఒకటి లేదా రెండు పూర్తి చేసుకోవచ్చు. ఇలా కేవలం బ్లౌజులే కాదు. కుర్తీస్, లెహెంగాలు, చీరలు వంటి అన్ని రకాల దుస్తులతో పాటు బ్యాగ్స్, చెప్పులు, క్యాప్.. వంటి యాక్సె సరీస్ దాకా మా మెషీన్స్ ద్వారా కావాల్సిన ఎంబ్రాయిడరీ డిజైన్‌ను నీట్‌గా తీర్చిదిద్దుకోవచ్చు. ఈ మెషీన్స్ ఉపయోగించి నెట్, జీన్స్, లెదర్, సిల్క్, కాటన్.. ఇలా అన్ని రకాల ఫ్యాబ్రిక్స్ పై డిజైన్స్ వేసుకోవచ్చు.

**మేమూ డిజైన్ చేస్తాం....** కంప్యూటర్ ఎంబ్రాయిడరీ యంత్రాల్ని విక్రయించడమే కాదు.. ఓ బొతిక్ కూడా నిర్వహిస్తున్నా. ఇందులో భాగంగా.. వినియోగదారుల అభిరుచులకు తగ్గట్లుగా కస్టమైజ్‌డ్ ప్రీమియర్ లెహెంగాలు డిజైన్ చేయడం, ఫొటో ఎంబ్రాయిడరీ చేయడం ఎంబ్రాయిడరీ జ్యూయలరీ రూపొందించడం.. వంటివెన్నో మా వద్ద అందుబాటు ధరల్లోనే అందిస్తున్నాం. ఇక పెయింటింగ్ ప్యాడ్స్, డబుల్ సీక్విన్.. వంటి కొత్త కొత్త పరికరాలూ అందుబాటులోకి తెస్తున్నాం. మా వద్ద కస్టమైజ్‌డ్ మోడల్స్ ఎంబ్రాయిడరీ మెషీన్స్ ఎక్కువగా దొరకుతాయి. వినియోగదారుల అవసరాన్ని బట్టి ఆయా మెషీన్స్‌ని ఎంచుకున్నాక. వాటి పనితీరు గురించి వారికి శిక్షణ ఇస్తాం. అలాగే ఆ మెషీన్స్‌లో సుమారు మూడు వేలకు పైగా డిజైన్స్‌ని ఇన్‌స్టాల్ చేసి.. లాంగ్వేజ్ సెట్ చేసి.. వారితో ఓసారి ప్రాక్టీస్ చేయించాక.. కస్టమర్స్‌కి అందిస్తాం. అంతేకాదు.. సుమారు 500లకు పైగా రంగుల్లో దారాలు, సూదులు, బాబిన్స్, బీడ్స్, ఫ్యూజన్ పేపర్స్.. ఇలా ఎంబ్రాయిడరీకి సంబంధించిన సర్వం మా వద్ద లభిస్తాయి. ఇండస్ట్రియల్ ప్రొడక్ట్స్ పేరుతో.. టెక్స్‌టైల్ మెషినరీ, స్టిచ్చింగ్, పికో వర్క్‌కు సంబంధించిన మెషినరీని కూడా సరఫరా చేస్తున్నాం. మా మెషీన్స్‌కి ఈఎంఐ ఆప్షన్ కూడా అందిస్తున్నాం. ఇక మెషీన్స్‌లో సమస్య ఎదురైతే పరిష్కరించడానికి మా వద్ద ప్రత్యేక నిపుణుల బృందం ఉంది.

**వచ్చే ఐదేళ్లలో....** ఇప్పటివరకు సుమారు 500లకు పైగా ఎంబ్రాయిడరీ మెషీన్స్ విక్రయించాం. భవిష్యత్తులో ఇతర రాష్ట్రాలకూ మా సేవల్ని విస్తరించాలనుకుంటున్నాం. వచ్చే ఐదేళ్లలో మరో 5000 మంది మహిళా వ్యాపారవేత్తల్ని తయారుచేయాలని.. లక్ష్యంగా ఎట్టుకున్నా. అలాగే పెద్ద పెద్ద స్టోర్స్‌ని తెరిచి మహిళలకు కావాల్సిన ఎంబ్రాయిడరీ మెటీరియల్, దుస్తులకు మ్యాచింగ్‌గా ఉండే మెటీరియల్, ఇతర యాక్సెసరీస్..అందుబాటులో ఉంచాలని ఆశిస్తున్నా. వీటికి సంబంధించి అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే ఎగ్జిబిషన్లలో కూడా పాల్గొన్నాం. పలు అవార్డులూ అందుకున్నాం. ఇక త్వరలోనే ఓ ఫ్యాషన్ షో చేయాలన్న యోచన కూడా ఉంది.

**రుణానికి తోడ్పాటు.....** వ్యాపారం ప్రారంభించిన తొలినాళ్లలో బ్యాంకు రుణాల విషయంలో పలు సమస్యలు ఎదుర్కోవాల్సి వచ్చింది. అయితే వీహబ్‌లో చేరా.. ఇది సులవైంది. కేవలం ఫండింగ్ విషయంలోనే కాదు. మార్కెటింగ్ నైపుణ్యాలు పెంపొందించుకోవడం, ప్రమోషన్‌లో భాగంగా సోషల్ మీడియాను ఉపయోగించుకోవడం.. వంటి విషయాల్లో అవగాహన పెంచుకునేందుకు ఈ వేదిక ఎంతో తోడ్పడింది. అలాగే ఎంబ్రాయిడరీ వర్క్‌లో ఔత్సాహిక మహిళలకు శిక్షణ ఇచ్చే విషయంలోనూ వీ-హబ్ ప్రోత్సహించింది. ❑

# నాలుగేళ్లు నిద్రే లేదు..

అందరి లాగే నాకూ సినిమాలన్నా, తారలన్నా పిచ్చి. మా కుటుంబంలో అందరూ ఇంజినీర్లే. మా పెద్ద కాలక్షేపం.. సినిమాలు, సినిమా తారల కబుర్లే. ఇంజినీరింగ్ అయ్యాక ఎంఎస్ చేయడానికి అమెరికా వెళ్లా. అక్కడేసాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా స్థిరపడ్డా. ఇప్పుడంటే సినిమా తాజా కబుర్లన్నీ గూగుల్‌లో దొరికేస్తున్నాయి. ఒకప్పుడలా కాదు. ఇతర దేశాల్లోని వారికి ఆ సమాచారం దొరకడం కష్టమే. అప్పుడు నేనే అందరికీ అందుబాటులో ఉండేలా ఓ వెబ్‌సైట్ ప్రారంభిస్తే అన్న ఆలోచన వచ్చింది. మా వాళ్లందరూ భయపడ్డారు. నిరాశ పరచలేదు కానీ.. 'రాణిస్తావో లేదో తెలియని దానికోసం రిస్క్ చేస్తున్నావేమో.. ఆలోచించుకో' అన్నారు. సొంతంగా వెబ్‌సైట్ డిజైన్ చేసి 2007లో 'పింక్‌విల్లా' ప్రారంభించా. దీనిలో తారల సమాచారమేదైనా ఎవరైనా పంచుకోవచ్చు. ఏడాదిలోనే రోజుకు 35 వరకూ ఆర్టికల్స్ వచ్చే స్థాయికి చేరాం. వీక్షణలు లక్షల్లోనే! 2009లో ఒక హీరోయిన్ తాజా అప్‌డేట్ పోస్టు చేసినప్పుడు పత్రికలే వెబ్‌సైట్ పేరుతో సహా ప్రచురిస్తామనడంతో అంగీకరించా. ఆ తర్వాతి నుంచి వెనక్కి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. ఇక్కడి వరకూ చేరుకోవడానికి నిద్రలేని రాత్రులెన్ని గడిపానో! పగలు ఉద్యోగం, రాత్రి వెబ్‌సైట్ పనులు చూసుకుంటూ నాలుగేళ్లు సరిగా నిద్రే పోలేదు. రోజుకు మిలియన్లలో వీక్షణలు వస్తోంటే.. ఇచ్చే సమాచారంపై దృష్టి పెట్టాలనిపించి, ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకున్నా. తారలనే నేరుగా ఇంటర్వ్యూలూ చేశా. ఉద్యోగమూ మానేశా. ఈసారి ఎవరూ కాదనలేదు. వాళ్లకా భరోసా కల్పించడమే కారణం. ఏదైనా ప్రయత్నించే ముందు రిస్క్ సహజం. దాన్ని దాటే వరకూ ఓపిక పడితే చాలు. మీ వెన్నంటే నిలిచే వారెందరో. ❑




# చెలి చిట్కా



సెనగపిండిలో నిమ్మరసం కలిపి.. ఆ మిశ్రమంతో వెండి వస్తువులను రుద్దితే కొత్త వాటిలా మెరిసి పోతాయి. ❑

# బీట్‌రూట్ కాక్‌టెయిల్ సూప్

చలిలో వేడివేడిగా ఓ సూప్ లాగిస్తే ఆ హాయే వేరు. పైగా ఇది ఆరోగ్యకరం కూడా! అలాంటి ఓ హెల్దీ సూప్ రెసిపీనే ఇది.



కావాల్సినవి : బీట్‌రూట్ ముక్కలు - కప్పు, సొరకాయ ముక్కలు - కప్పు, టొమాటో ముక్కలు - అరకప్పు, బంగాళాదుంప ముక్కలు- అరకప్పు, చక్కెర- అర టీస్పూన్, ఉప్పు-తగినంత, మిరియాల పొడి-పావు చెంచా, క్రీమ్-2 టేబుల్ స్పూన్లు, పుదీనా లేక మెంతి ఆకుల తరుగు - కొద్దిగా

**తయారీ...** తయారీ : ఒక ప్యాన్‌లో రెండు కప్పుల నీళ్లు పోసి అందులో బీట్‌రూట్, సొరకాయ, బంగాళాదుంప, టొమాటో ముక్కలను వేసి బాగా ఉడికించుకోవాలి. ముక్కలు బాగా ఉడికిన తర్వాత దించి చల్లార్చాలి. తర్వాత మిక్సీ పట్టుకొని వడకట్టుకోవాలి. తాగే ముందు కాస్త వేడి చేస్తూ.. రుచి కోసం కొద్ది చక్కెర, ఉప్పు, మిరియాల పొడి కలుపుకోవాలి. చివరగా సర్వ్ చేసుకునే ముందు పుదీనా లేదా మెంతి ఆకుల తరుగు, క్రీమ్‌తో గార్నిష్ చేస్తే ఎంతో టేస్టీగా ఉండే హెల్దీ బీట్‌రూట్ సూప్ రెడీ! ❑

# ఉడికిందో లేదో చూద్దాం !



శనగలు, బఠాణీ ల్లాంటివి త్వరగా ఉడకవు. మాంసాహారాలూ అంతే. మాటిమాటికీ తీసి చూస్తే సెగ వృథా అవుతుంది. ప్రొటీన్లూ తరిగిపోతాయి. ఈ ఇబ్బందిని తొలగిస్తుంది డిజటల్ ఫుడ్ థర్మామీటర్. ఎంత టెంపరేచరో తెలుస్తుంది. కనుక ఎంత సేపట్లో ఉడుకుతాయో అర్థమైపోతుంది. ❑

# నిస్వార్థ ప్రార్థన

ఏవేవో వ్యర్థం లేని మాటలు మాట్లాడుతుంటారు. అవేవి నీ పూజకు గాని ప్రార్థనకు గాని పనికిరాదు. వాటికి విలువ కూడా ఉండదు. మనం దేవాలయంలో ఉన్నప్పుడు భగవంతునిపై పూర్తి దృష్టి ఉంచాలి. ఏ ఆలోచనలు రాకూడదు. దైవ ప్రాంగణంలో ఉన్నంత సేపు మనసులోనే భగవంతుని నామం స్మరిస్తూ ఉండాలి. అంతే కాని మేము ఈ పూజ చేశాం, ఆ పూజ చేశాం అని గొప్పలు చెప్పు కుంటూ ఉంటారు. అవి వ్యక్తిలోని అహాంను ప్రోది చేస్తాయి. పూజలో ఎప్పుడూ కుటుంబ వ్యవహారాలు మాట్లాడ కూడదు. ఇటువంటివి ఏవి ఆలయ ప్రాంగణం లో చేయ కూడదు చాలా వరకు మౌనంగా ఉండాలి. అహంకారం, దర్పం అక్కడే పోవాలి. ఆలయం దాటి బయటకు వెళ్లిన తరువాత ఎవరిపై ఎటువంటి కోపావేశాలు ప్రదర్శించరాదు. చేతనైన సహాయం చేయాలి. అందుకే ప్రార్థించే పెదవులకన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే మాట వచ్చింది. నిజమే ఆర్తులకు అన్నార్తులకు ఎంతో కొంత దానం చేస్తే ఎంతో పుణ్యఫలం వస్తుంది. ఏ మతంలో అయినా కూడా ఇదే బోధిస్తారు. మన చుట్టూ ఉన్న వారి కోసం మనం మన కోసం వారు అన్నట్లు మన పొరుగు బాగుండాలి. ఒకరిపై ఒకరు మాట్లాడుకుంటూ, మూడో వ్యక్తి గురించి కూడా గుసగుసలు ఆడుతుంటారు. ఇద్దరు, ముగ్గురు కలిస్తే దైవాన్ని గురించే మాట్లాడు కోవాలి. బాహ్య విషయాలు తర్వాత, నిశ్చలముగా మనం చేసే పూజ, ప్రార్థన భగవంతునికి చేరు తుంది. ఫలితాల ఇచ్చేది ఆయనే భగవంతునికి భక్తునిపై ఎప్పుడూ ప్రేమే ఉంటుంది. కాని మానవుడే రకరకాల వాటికి లోనవుతున్నాడు. ఏ భగవంతుడైన మంచి చేయాలనే చూస్తారు. మన పూజ, ప్రార్థనలు కూడా అంతా మంచే జరగాలి అనే కోరుకోవాలి. శుభం.

పూజా, ప్రార్థన రెండూ ఒక్కటే. భగవంతుని వేడు కోవడమే వీటి అర్థం. ఆడంబరాల పూజ, ఆడంబరాల ప్రారథన ఎక్కడా ఉండదు. కొంతమంది గుడికీ వెళ్లినా కూడా

**- కనుమ ఎల్లారెడ్డి**

ఆధ్యాత్మికం

# ఇవి వంటింట్లో ఉండాల్సిందే..

ఇంట్లో ఎక్కువ చిందర వందరగా ఉండే గది ఏదంటే కిచెన్ అనే చెప్పారంతా! ఎక్కువ వస్తువులు ఉండడం, రోజూ సర్దుకునే సమయం లేక ఎక్కడిక్కడే వదిలేయడం వల్లవంటగది ఇలా కనిపిస్తుంది.అయితే కొన్ని రకాల వస్తువుల్ని వంటగదిలో ఏర్పాటుచేసుకుంటే రోజూ సర్తకపోయినా.. కిచెన్‌ను నీట్‌గా, పరిశుభ్రంగా ఉంచుకోవచ్చంటున్నారు నిపుణులు. ఇంతకీ ఏంటవి తెలుసుకుందాం.

**స్టోరేజీ కోసం...** వంటగదిలో నిత్యావసరాల్ని నిల్వ చేసుకోవడానికి చాలామంది తమ ఇంట్లో ఉన్న ప్లాస్టిక్ డబ్బాలు, స్టీలు కంటెయిన్లను ఉపయోగిస్తుంటారు. నిజానికి దీనివల్ల ఒక్కోసారి ఏ వస్తువు ఎక్కడ పెట్టామో అర్థం కాదు. మీరు ఇంట్లో లేనప్పుడు ఇతర కుటుంబ సభ్యులు కూడా వాటిని వెతుక్కోలేరు. కాబట్టి ఈ సమస్యను దూరం చేయడానికి ప్రస్తుతం మార్కెట్లో విభిన్న రకాల స్టోరేజ్ కంటెయినర్లు అందుబాటులో ఉన్నాయి. అన్ని రకాల పప్పులు,

**మసాలాలు, స్నాక్స్..** ఇలా వేటికవే ఒకే కంటెయినర్లో అమర్చుకునేలా సెపరేట్ ర్యాక్స్ ఉన్నవి కూడా దొరుకుతున్నాయి. మరికొన్ని వంటగదిలో స్థలాన్ని ఆదా చేసేలా వాల్‌మౌండెడ్ తరహాలో లభ్యమవుతున్నాయి. కాబట్టి మీ అవసరాల్ని బట్టి ఆయా స్టోరేజీ కంటెయిన్లను ఒకసారి కొన్ని తెచ్చుకుంటే ఎప్పటికీ వాడుకోవచ్చు. పైగా వాటిని పదే పదేద సర్దాల్సిన పని కూడా లేదు. తద్వారా వంటగది కూడా నీట్‌గా, మెడ్రస్‌గా కనిపిస్తుంది.

**వాటిని తగిలించుకోవడానికి ...** మనం వంట చేసే క్రమంలో ఆప్రాన్, గ్లౌజులు, అవెన్ గ్లౌజులు, కిచెన్ టవల్స్, న్యాప్‌కిన్స్.. ఇలా ఎన్నోన్నో వస్తువులు ఉపయోగిస్తా. తీరా వంట పూర్తయ్యాక వాటిని ఎక్కడివక్కడే వదిలేస్తుంటాం. తద్వారా వంటగది చిందరవందరగా కనిపిస్తుంది. అలా జరగకుండా ఉండాలంటే వంటగదిలో ఓ గోడకు 'కిచెన్ లినెన్ హోల్డర్'ను అమర్చుకుంటే సరి. దానికి ఉండే హుక్స్‌కి ఈ వస్తువులన్నీ తగిలిస్తే నీట్‌గా ఉంటుంది. అలాగే వాడిని వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం మాత్రం మర్చిపోవద్దు.



**అవన్నీ ఒకే చోట...** వంట గదిలో కత్తులు, స్పూన్లు, గరిటెలు, ఫోర్క్‌లు.. ఎక్కువగా వాడుతుంటాం. ఇక వీటి స్టోరేజ్ విషయానికొస్తే.. ఏ ర్యాక్‌లోనో, స్టాండ్‌లోనో, కడిగాక డిష్ డ్రెయినర్ లోనో వేసేస్తుంటాం. సమయానికి అవి దొరకవు. ఇలా ఎక్కడ పడితే అక్కడ పడేయడం వల్ల ఒక్కోసారి అవి మిస్సవుతుంటాయి కూడా! ఈ సమస్యకు కౌంటర్ ఆర్గనైజర్ చక్కటి పరిష్కారం అని చెప్పచ్చు. విభిన్న మెడల్స్‌లో దొరికే వీటిలో విడివిడిగా ర్యాక్‌లుంటాయి. వాటిలో ఒక దాంట్లో స్పూన్లు, మరో దాంట్లో ఫోర్క్‌లు... ఇలా అమర్చుకుంటే సులభంగా దొరుకుతాయి. కిచెన్ కూడ నీట్‌గా ఉంటుంది. అలాగే వీటిలోనూ కిచెన్ ప్లాట్‌ఫామ్‌పై అమర్చుకునేవి కాకుండా గోడకు వేలాడదీసేవి కూడా ఉంటున్నాయి.

**లైనర్స్‌తో మేలు ...** వంటగదిలో అరల్ని శుభ్రం చేయడమంటే పెద్ద పని. ఎందుకంటే వంట చేసే క్రమంలో జిడ్డు అరల్లో పేరుకుపోతుంది. అది దుమ్మును త్వరగా ఆకర్షించి తక్కువ సమయంలోనే అవి మురికిగా మారిపోతాయి. 'షెల్ఫ్ లైనర్స్'తో ఈ సమస్య ఉందని చెప్పచ్చు. షీట్ మాదిరిగా ఉండే వీటిని అరల సైజును బట్టి కత్తిరించి అమర్చితే.. చూడ్డానికి అందంగా కనిపిస్తుంది. అలాగే దుమ్ము పేరుకుపోయినా సులభంగా శుభ్రం చేసుకోవచ్చు. ❑

# ఆర్ఆర్ఆర్..పై జోనాథన్ మేజర్స్ ప్రశంసల జల్లు

ఆర్ఆర్ఆర్ సినిమా గురించి మనం ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుంది. మన తెలుగుసినిమా ఖ్యాతిని శిఖరంపై కూర్చొబెట్టి భారతీయ సినిమా సత్తా ఏంతో ప్రపంచానికి చాటి చెప్పింది.. యాంట్ -మ్యాన్ అండ్ వాస్ప్: క్వాంటుమానియాలో సూపర్‌విలన్ కాంగ్ ది కాంకరన్ పాత్రను పోషించబోతున్న ప్రతిభావంతుడైన నటుడు జోనాథన్ మేజర్స్. భారతీయచిత్రాల గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు.. ఇటీవల ఇండియన్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జోనాథన్ తాను



భారతీయ సినిమాకు అభిమానినని , బ్లాక్‌బస్టర్ చిత్రం ఆర్ఆర్ఆర్ చూశానని పేర్కొన్నారు. అతను ఆర్ఆర్ఆర్ చూశారా, అని అడిగినపుడు ఎస్ఎస్ రాజమౌళి చిత్రమైన ఆర్ఆర్ఆర్ కాంగ్ ది కాంకరన్ దృష్టిని జయించిందని చెప్పటం విశేషం.. నేను ఆర్ఆర్ఆర్ సినిమానుచాలాసార్లుచూశానని, ఈ సినిమాను మూడు గంటలపాటు ఆస్వాదించగలిగానని అన్నారు. ఇద్దరు నటులను తెరపై చూడటం నాకు చాలా నచ్చిందన్నారు. చివరిగా ఇంకా అద్భుమతైన భారతీయ సినిమాలను చూడటానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. జోనాథన్ మేజర్స్ చేసిన ఈ పత్రికటన ప్రపంచస్థాయిలోభారతీయ సినిమాకు గౌరవాన్ని, ప్రజాదరణను పెంచుతుందనటానికి నిదర్శనం.. మార్వెల్ స్టూడియోస్ ఇండియా ఫిబ్రవరి17న ఆంగ్లం, హింఈ, తమిళ, తెలుగు భాషల్లో యాంట్-మ్యాన్ మరియు ది వాస్ప్: క్వాంటుమేనియా యాస్ ఎపిక్ , సైన్స్ ఫిక్షన్ అడ్వెంచర్‌ను విడుదల చేయనుంది.

# మంచు లక్ష్మీ ప్రసన్న 'అగ్నినక్షత్రం'



మంచు మోహన్‌బాబు, మంచు లక్ష్మీ ప్రసన్న కలిసి నటించినతొలి చిత్రం 'అగ్నినక్షత్రం'.. వంశీకృష్ణ దర్శకత్వం వహించారు. లక్ష్మీ ప్రసన్న పిక్చర్స్, మంచు ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై మంచు మోహన్‌బాబు, మంచు లక్ష్మి నిర్మించిన ఈసినిమా గ్లింప్స్ వాలంటైన్స్ డే సందర ్భంగా నటుడు రానా రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. త్వరలో ఈచిత్రం విడుదల తేదీని ప్రకటించనున్నారు. ప్రముఖ మలయాళ నటుడు సిద్ధిక్, యువ హీరో విశ్వంత్, చైత్ర శ్లుతోపాటు భారీ తారాగణంతో ఈసినిమా తెరకెక్కుతోంది.. వంశీకృష్ణ దర్శకత్వంలో రూపొందుతున్న ఈచిత్రానికి అచ్చు రాజమణి సంగీతం అందిస్తున్నారు. గోకుల్ భారతి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. మధు రెడ్డి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.

# 'మెన్ టూ'ను తప్పకుండా ఆదరిస్తారు

## -టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో శర్వానంద్

నరేష్ అగస్త్య బ్రహ్మాజీ , హర్ష చెముడు, సుదర్శన్, మౌర్య సిద్ధవరం, రియా సుమన్, ప్రియాంక శర్మ తదితరులు ప్రధాన తారాగణంగా నటించిన చిత్రం మెన్ టూ.. లాన్‌థ్రెన్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై శ్రీకాంత్ జి.రెడ్డి దర్శకత్వంలో మౌర్య సిద్ధవరం ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా హీరో శర్వానంద్ టీజర్‌ను లాంచ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రొడ్యూసర్ హీరో మౌర్యకి కంగ్రాట్యులేషన్స్ అన్నారు. రణరంగం సినిమాలోఇద్దరం కలిసినటించామని అన్నారు. ప్రతి స్టెప్



నాకు చెప్పేవాడని అన్నారు. తను ప్రొడ్యూస్ చేస్తున్నానని చెప్పినుడు ఎందుకు ప్రొడక్షన్ అని అన్నానని, అతను స్క్రిప్టు నచ్చి సినిమా చేశాడని అన్నారు. యంగ్‌స్టర్స్ కొత్తగా ఇలా చేస్తుంటే బాగా అన్పించిందన్నారు. మేం ప్యాషన్‌తోనమ్మకంతో, ఆశతో సినిమాచేస్తామని అన్నారు. పదేళ్ల క్రితం మేం ఈపనిచేశామన్నారు. మౌర్య తండ్రి కూడచాలా హెల్ప్ చేశారన్నారు. ఈసినిమా పెద్ద సక్సెస్‌కావాలని అన్నారు. మంచి సినిమాచేస్తే తప్పక అందరూ ఆదరిస్తారని నమ్ముతున్నానని అన్నారు. దర్శకుడు సుధీర్‌వర్మ మాట్లాడుతూ, టీజర్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు.. నాకు స్టోరీ తెలుసు, మౌర్య సినిమా కూడ చూపించాడని అన్నారు. అందరికీ నచ్చుతుందని భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ శరణ్ కొప్పిశెట్టి, నటుడు బ్రహ్మాజీ,చిత్ర దర్శకుడు శ్రీకాంత్‌జి.రెడ్డి, నిర్మాత మౌర్య సిద్ధవరం, హీరో నరేష్ అగస్త్య, కౌశిక్ ఘంటసాల, రైటర్ రాకేందు మౌళి తదితరులు నటించారు.

# న్యూఏజ్ లవ్‌స్టోరీ 'తెలుసా మనసా'



కేరింత ఫేం పార్వతీశం, జష్విక జంటగా నటిస్తున్నచిత్రం తెలుసా మనసా.. న్యూ ఏజ్ ప్లాటోనిక్ లవ్ స్టోరీగా ఈచిత్రాన్ని శ్రీ బాలా జీ పిక్చర్స్ బ్యానర్‌పై వర్షా ముందడాడ, మాధవి నిర్మించారు. వైభవం దర్శకుడు. పార్వతీశం పల్లెటూరిలో బెలూన్స్ అమ్ముకునే కుర్రాడు మల్లిబాబు పాత్రలో నటించారు. హెల్త్ అసిస్టెంట్ సుజాత పాత్రలో జష్విక నటించింది.. వారిద్దరికీ ఒకరంటే ఒకరికి చెప్పలేనంత ప్రేమ ఉంటుంది.. కానీ దాన్ని బయటకు చెప్పుకోలేరు. మరీ ముఖ ంయగా మల్లిబాబు అయితే పలు సందర్భాల్లో సుజాతకు తన ప్రేమను చెప్పటానికి ప్రయత్నించి చెప్పలేక పోతాడు.. అయితే ఇద్దరూ అనుకోని కారణాలతో దూరమవుతారు. మరి వాళ్లిద్దరూ కలుసుకున్నారా? లేదా అనేది సినిమా కథాంశంగాచెప్పారు. మంగళవారం సినిమా నుంచి మనసు మనసుతో. అనే మెలోడీ సాంగ్‌ను విడు దల చేశారు. వాల్తేరు వీరయ్యతో సెన్సే షనల్‌హిట్ కొట్టి దర్శకుడు బాబీ కొల్లి ఈపాటను విడుదల చేశారు. సినిమా మంచి విజయం సాధించాలని చిత్రయూనిట్‌ను అభినం దించారు.. నేషనల్ అవార్డు విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ గోపీసుందర్ సంగీతం అందించారు. మరోసారి ఈ పాటలో ఆయన తనదైన మార్క్‌చూపించారు. వాలెంటైన్స్ డే సందర్భం గా నిజమైన ప్రేమలోని లోతును ఆవిష్క రించేలా. హృదయానికి హత్తుకునేలా మనసు మనసుతో. పాట ఉంది.. వనమాలి రాసిన ఈ పాటను శ్రీకృష్ణ అద్భుతంగా ఆలపించారు. ప్రసాద్ ఈదర సినిమాటోగ్రఫీ అందించారు. వైభవ్ ఈచిత్రాన్ని న్యూఏజ్ లవ్‌స్టోరీగా అద్భుతంగా మలుస్తున్నారు. త్వరలోనేమరిన్ని వివరాలను ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.



# ప్రస్తుతానికి ప్రేమకు చోటులేదు

ప్రేమికుల దినోత్స వం సందర్భంగా మనసులోని భావాలను ప్రేమికులు బయటపెడతారనే సంగతి తెలిసిందే.. ప్రేమగురించి అందులోని మాధుర్యం గురించి ఎవరికి తెలిసిందివారు చెప్పుకొచ్చారు. తాజాగా బట్టుబొమ్మ పూజాహెగ్డే కూడ ప్రేమికుల రోజున తన మనసులోని మాటలను పంచుకుంది.. 'నేను తొలిసారిగా ప్రేమలో పడింది మా అమ్మ, నాన్నలతోనే. వాళ్లది ఎంతో స్వచ్ఛమైన ప్రేమ అది.. అలాంటి ప్రేమ అందించటం కేవలం తల్లిదండ్రులకే సాధ్యం. ఆ ప్రేమని ఎప్ప టికీ మర్చిపోలేను.. జీవితాంతం కొనసాగే గొప్ప ప్రేమ అది.. మధ్యలోఎన్నిరకాల ప్రేమలు పుట్టుకొచ్చినా? అవి కలకాలం ఉంటాయని నమ్మను. ఇక నామొదటి క్రష్ నా స్కూల్ టేచర్‌పై ఉండేది. అతనెవరు? అనేది మాత్రం నేను చెప్పను. అని పేర్కొంది. అపుడలా జరిగిపోయింది అందే.. ప్రస్తుతానికి నా జీవితంలో మరే ప్రేమకు చోటు లేదు. నా దృష్టి అంతా సినిమాలపైనే ఉంది. ఈరంగంలో నేను సాధించాల్సి ంది చాలా ఉంది.. నటిగా నా ప్రయాణం ఇపుడే మొదలైంది.. చాలా హైట్స్ చేరుకో వాల్సి ఉంది.. ప్రేమ కోసం సమయం కేటాయించేంత ఆసక్తి కూడ లేదు ..అని పూజా వెల్లడించింది.

# వాలెంటైన్స్‌డే కానుకగా సాంగ్

లవ్ సాంగ్స్, అందునా మెలోడీ ట్యూన్స్ ప్రేక్షకలోకానికి ఇట్టే నచ్చేస్తుంటాయి. అలాంటి చ క్కటి మెలోడీ గీతాలతో మంచి ప్రేమకథతో ఓ సాధియా అనే మూవీప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసినిమాకు దర్శక,నిర్మాతలిద్దరూ మహిళలే కావటం విశేషం.. తన్విక జశ్విక క్రియేషన్స్ బ్యానర్‌పై చందనకట్టా ఓ సాధియా అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దివా ్య భావన దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రం ప్రమోషన్స్ లోభాగంగా తాజాగా స్టార్ డైరెక్టర్ క్రిష్ చేతులమీదుగా ఈసినిమా లోని వెళ్లిపోయే.. లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. వెళ్లిపోయే.. పాపా వెళ్లిపోయే.. అంటూ సాగే ఈ



బ్రేకప్ సాంగ్‌లో యూత్ ఆడియెన్స్ కనెక్ట్ అయ్యే లిరిక్స్ ఆకట్టుకుంటున్నాయి.. భాస్కరభట్ల రాసిన పదాల కూర్పులోనిజమైన ప్రేమికుడి భావాలు మనసుకు హత్తుకుంటున్నాయి. రాహుల్ సిప్లిగంజ్ ఆలపించారు. వినోద్‌కుమార్ అందించిన సంగీతం హైలెట్‌గా నిలిచింది.. ఈసాంగ్‌రిలీజ చేసిన క్రిష్.. ఓ సాధియా సినిమా యూనిట్ మొత్తానికి బెస్ట్ విషెస్ తెలిపారు. సాంగ్ చాలా బాగా వచ్చిందని, ఈసినిమా సక్సెస్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. ఓ సాధియా అంటూ ఫీల్ గుడ్ లవ్‌స్టోరీతో రాబోతునన ఈసినిమాలో ఆర్యన్‌గౌర, మిష్టిచక్రవర్తి హీరో, హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఆర్యన్‌గౌర, అంతకుముందు జీ జాంబీ అనే చిత్రం చేశారు ఇపుడు ఆయన హీరోగా రెండో సినిమాగా ఓ సాధియా రాబోతోంది. గతంలో పేమస్ రైటర్ విజయేంద్రప్రసాద్ చేతులమీదుగా రిలీజ్ అయిన ఫస్ట్‌లుక్, మెలోడీ బ్రహ్మ మణిశర్మ చేతులమీదుగా విడుదల చేసిన ఓసాధియా టైటిల్ సాంగ్‌కు సోషల్‌మీడియాలో విశేషమైన స్పందన లభించింది.. అప్‌డేట్స్ ఈ సినిమాపై ఒరకమైన బజ్ క్రియేట్ చేశాయి. అతిత్వరలో ఈసినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించ నున్నారు.

# తండ్రి కాబోతున్న యువ హీరో



టాలీవుడ్ యంగ్ హీరో నవీన్‌చంద్ర తండ్రికాబోతున్నారు. ఈ విషయాన్ని స్వయంగా ఆయన తన భార్యతోకలిసి ఉన్న ఫొటోలను షేర్ చేసి సోషల్‌మీడియా వేదికగా అభిమానులతోపంచుకున్నారు. వాలెంటైన్స్‌డే సందర్భంగా ఈవిషయాన్ని ఆయన వెల్లడించారు.. తమ ఆనందాన్ని అభిమానులతో పంచుకున్నారు. ప్రేమికుల రోజుల తన భార్యతోకలిసి ఉన పలు ఫొటోలను అభిమానులతోషేర్ చేసుకున్నారు. బేబీ మూన్ మా చేతుల్లోకి నిన్ను తీసుకోవటానికి చాలా ఆత్రుతగా వేచిచూస్తున్నాం.. మేం తల్లిదండ్రులు కాబోతుండటం చాలా ఆనందంగా ఉంది. ఓర్మా ఐలవ్‌యూ 2023 లోకి స్వాగతం . హ్యాపీ వాలెంటైన్స్‌డే అంటూ నవీన్‌చంద్ర తన అభిమానులతో తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ ఫొటోలు ఇపుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి..

# 'వినరో భాగ్యము..' అందర్నీ ఆకట్టుకునే సినిమా: నిర్మాత బన్నీవాసు

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక చిత్రాల నిర్మాణ సంస్థ జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న చిత్రం 'వినరో భాగ్యము విష్ణుకథ'.. సక్సెస్‌ఫుల్‌ప్రొడ్యూసర్ బన్నీవాసు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. యువకథానాయకుడు కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన ఈచిత్రంలో కశ్మీర పర్దేశి హీరోయిన్‌గా నటించింది. ఈచిత్రం నుంచి విడుదలైన సాంగ్స్, టీజర్‌కు అన్నిమంచి



అంచనాలను క్రియేట్ చేశాయి. అలాగే రీసెంట్‌గా రిలీజ్ చేసిన ట్రైలర్ ఈసినిమాపై మరింత అంచనాలను పెంచేసింది.. సెంటర్ నైబరింగ్ కాన్సప్ట్‌తో వస్తున్న ఈచిత్రంకోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 18న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కాబోతోంది..ఇక ప్రమోషన్స్ లోభాగంగా చిత్ర యూనిట్ మంగళవారం మీడియాతో మాట్లాడింది.. ఇందులో భాగంగా సినిమా చాలా బాగా వచ్చిందని, ఈసినిమాలో ప్రేమ, కామెడీ, థ్రిల్లింగ్ ఇలా అన్ని అంశాలు మిళితమై ఉన్నాయని కేవలం, ఒక సెక్షన్ ఆడియెన్స్ మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ మూవీ ఆకట్టుకుంటుందని యూనిట్‌పేర్కొంది. అలాగే ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఈనెల 16న నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వేడుకకు ముఖ్యఅతిథిగా అక్కినేని అఖిల్ హాజరుకానున్నారని యూనిట్ తెలిపింది.

# 'ఆపరేషన్ రావణ్'లో రాధికా శరత్‌కుమార్



'పలాస 1978' చిత్రంతో ప్రశంసలు అందుకున్న హీరో రక్షిత్ అట్లూరి కొత్తచిత్రం ఆపరేషన్ రావణ్.. ఫస్ట్‌లుక్ ఇటీవల విడుదలై ఆసక్తిని పెంచిన సంగతి తెలిసిందే. స్వాతిముత్యం, స్వాతికిరణం వంటి అత్యంత ప్రజాదరణ పొదిన చిత్రాల తర్వాత దర్శకుడు వెంకట సత్య చెప్పిన ఆపరేషన్ రావణ్ స్క్రిప్టు నచ్చి నటనకు ప్రాదాన్యత ఉన్న ఎంతో హృద్యమైన జీవిత పాత్రనుచేశానని సీనియర్ నటి రాధికా శరత్ కుమార్ అన్నారు.. ఇవాళ జరిగిన క్యారెక్టర్ లుక్ పోస్టర్ రిలీజ్ ఈవెంట్‌లో ఆమె మాట్లాడారు.. దర్శకుడి గురించి మాట్లాడుతూ, తొలి చిత్రం అయినప్పటికీ వెంకట సత్య నా పాత్రనుమలిచిన తీరు, చిత్రాన్నితీర్చిదిద్దన విధానం ఎంతో ఆకట్టుకుందన్నారు. తెలుగుతో పాటు ఏకకాలంలో తమిళంలో విడుదల అవుతున్న ఈచిత్రంలో పనిచేయటం చాలా సంతోషంగా ఉందన్నారు.. సుదాస్ మీడియా బ్యానర్‌పై ధ్యాన్ అట్లూరి నిర్మిస్తున్నారు. ఈ న్యూ ఏజ్ సస్పెన్స్, థ్రిల్లర్ ఆపరేషన్ రావణ్‌లో రక్షిత్ అట్లూరి సరసన సంగీర్తన విపిన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. షూటింగ్ పూర్తిచేసుకుని నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది. అతి త్వరలో మరిన్ని వివరాలు తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# రామ్ పోతినేని న్యూలుక్



టాలీవుడ్ హీరో రామ్ పోతినేని ఇటీవల 'ది వారియర్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇపుడు టాలీవుడ్ మాస్ యాక్షన్ దర్శకుడు బోయ పాటి శ్రీను దర్శక త్వంలో తెరకెక్కుతున్న చిత్రంలో నటిస్తు న్నారు. ఇదిలా ఉండగా తాజాగా ఆయన ముంబై ఎయిర్‌పోర్ట్‌లో దర్శనమిచ్చారు. రామ్ లుక్ అద్భుతంగా ఉందంటూ చాలా మంది కామెంట్లు పెడుతున్నారు. మాస్ అవతార్‌లో గుబురు గడ్డ, మీసాలతో సూపర్‌స్టైలిష్ లుక్‌లోకన్పించా రాయన.. కాగా ఈలుక్ బోయపాటి శ్రీను చిత్రంలోనిదని తెలుస్తోంది.. రామ్ లేటెస్ట్ లుక్స్‌తో అభిమానులు చాలా సంతోషంగా ఉన్నారు. కాగా ఈచిత్రంలో విలన్‌పాత్రలో యంగ్ హీరో ప్రిన్స్ నటించనున్నారు.. హీరో పాత్రకు తగ్గట్టుగా ఆయన పాత్ర కూడ ఉంటుం దని తెలుస్తోంది.. ఈచిత్రానికి సంబంధించిన వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

# శ్రీవిష్ణు 'సామజవరగమన' ఫస్ట్‌లుక్

వైవిధ్యమైన సినిమాలతో అలరిస్తున్నహీరో శ్రీవిష్ణు ప్రస్తుతం వివాహ భోజనంబు , ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వంలో రూపొందుతున్న ఓ హోల్సమ్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు. అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు. ఈచిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్‌తో కలిసి హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఈచిత్రం లో శ్రీవిష్ణు సరసన రెబా మోనికా జాన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. వాలెంటైన్స్‌డే సందర్భంగా సినిమా టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ఆవిష్క రించారు.. ఈచిత్రానికి సామజవరగమన అనే టైటిల్‌ను ఫిక్స్‌చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ హిలేరియస్‌గా



ఉంది. శ్రీ విష్ణు చేతిలో వీణ పట్టుకుని కన్పించగా, వెన్నెల కిశోర్, నరేష్, శ్రీకాంత్ అయ్యంగార్ , రెబా మోనికా జాన్ సంగీత వాయిద్యంతో కట్టివేస్తున్నట్టు ఫస్ట్‌లుక్ నవ్వు లు పూయిం చింది.
ఫస్ట్‌లుక్ పోస్టర్ సామజవరగమన పూర్తిగా ఫన్ ఫీల్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైన్ అనే భావన కల్గిస్తోంది. భాను బోగవరపు కథను అందించారు. దర్శకుడు రామ్ అబ్బరాజు స్వయంగా ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే రాశారు. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం షూటింగ్ చివరి దశలోఉంది.. ఈ ఏడాది వేసవిలో చిత్రాన్నివిడుదల చేస్తామని మేకర్స్ ప్రకటించారు.

# ముగిసిన ఉపాధ్యాయ బదలీల దరఖాస్తు ప్రక్రియ

- జిఒ 317 టీచర్ల నుంచి 13,904 దరఖాస్తులు
- మొత్తం దరఖాస్తులు 73,813
- 16, 17 తేదీల్లో సీనియారిటీ లిస్టు ప్రకటన

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల బదలీలకు సంబంధించిన దరఖాస్తు ప్రక్రియ మంగళవారంతో ముగిసింది. మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 73,813 దరఖాస్తులు వచ్చాయి. 317 జిఒ మూలంగా బదలీలు కాబడిన ఉపాధ్యాయుల నుంచి కూడా ప్రస్తుతం జరుగుతున్న బదలీలకు దరఖాస్తులను స్వీకరించిన నేపథ్యంలో వారి నుంచి 13,904 దరఖాస్తులు వచ్చినట్టు పాఠశాల విద్య శాఖ ఉన్నతాధికారి తెలిపారు.
జీవో 317లో వేరే జిల్లాకు బదలీ అయిన ఉపాధ్యాయులకు పూర్వ జిల్లా సర్వీసును పరిగణనలోకి తీసుకొని బదలీలకు దరఖాస్తు చేసుకోవడానికి హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో ఉపాధ్యాయుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఈ నెల 12 నుంచి 14 వరకు స్వీకరించారు. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల నేపథ్యంలో ఈ నెల 16, 17 తేదిల్లో వారి సీని యారిటీ లిస్టును ప్రకటిస్తారు. 18 నుంచి 20 వరకు సీనియారిటీ లిస్టుపై అభ్యంతరాలను స్వీకరించి.. 21, 22 తేదిలోన తుది సీనియారిటీ లిస్టును ప్రకటిస్తారు. 24న హెడ్మాష్టర్స్ బదలీలు చేస్తారు. 26 నుంచి 28 వరకు స్కూల్ అసిస్టెంట్స్‌కు హెడ్మాష్టర్స్‌గా పదోన్నతులు కల్పిస్తారు. మార్చి 1, 2 తేదిల్లో స్కూల్ అసిస్టెంట్ వెకెన్సీ లిస్టు ప్రకటించి.. బదలీలకు వెబ్ ఆప్షన్లు కల్పిస్తారు. మార్చి 4, 5 తేదిల్లో స్కూల్ అసిస్టెంట్ బదలీలను చేపడతారు. మార్చి 7 నుంచి 9 వరకు ఎస్‌జీటీల నుంచి ఎస్‌ఏలుగా ప్రమోషన్లను చేపడతారు. మార్చి 10 నుంచి 12 ఎస్‌జీటీల వెకెన్సీల లిస్టును ప్రకటించి.. బదలీలకు వెబ్ ఆప్షన్లను ఇస్తారు. మార్చి 14న ఎస్‌జీటీల బదలీలను చేపడతారు. మార్చి 16 నుంచి 30 వరకు అన్ని రకాల అభ్యంతరాలను స్వీకరిస్తారు.



## మాజీ సిఎం దామోదరం సంజీవయ్యకు కాంగ్రెస్ నేతల ఘన నివాళులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా సంజీవయ్య ఉద్యానవనంలో పూలమాల వేసి ఆయనకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత హనుమంతరావు, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్‌రెడ్డి, నాగరిగారి ప్రీతంలు పాల్గొన్నారు. అదేవిధంగా గాంధీభవన్‌లో సైతం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వి.హనుమంతరావు మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య ఆశయాలను వారి సిద్ధాంతాలను ఈ తరం యువత ముందుకు తీసుకునిపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్,కోట్ల శ్రీనివాస్‌తో పాటు శ్రీకాంత్‌గౌడ్, రామ్‌శెట్టి నరేందర్, ఎస్సీ క్రాంతికుమార్‌లు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ పొత్తు ఖాయం

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ



**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పొత్తు ఖాయమని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తాము చెప్పింది నిజమని రూఢీ చేసేలా కోమటరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలు చేశారన్నారు. కాంగ్రెస్, కెసిఆర్ నాటకాలను ప్రజలు అసహ్యించు కుంటున్నారని అన్నారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పొత్తు పెట్టు కుంటున్నాయని మా వాదన నిజమని మరోసారి తేలిపోయిందన్నారు. దీనికి నల్గొండ ఎంపి వ్యాఖ్యలు చూస్తే అర్థమైపో తుందన్నారు. నువ్వుకొట్టినట్లు చేయ్, నేను తిట్టినట్లు చేస్తా అన్న చందాన ఈ రెండు పార్టీలు పరస్పరం విమర్శించుకుంటు న్నారయన్నారు. పైకి విమ ర్శించు కుంటున్నట్లు కనిపిస్తున్నా లోపల మాత్రం చేతులు కలిపాయన్నారు. ఇటీవల అసెంబ్లీ సమా వేశాల్లోనూ కాంగ్రెస్ పార్టీపై కెసిఆర్ ప్రశంసలు కురిపించారన్నారు. పార్లమెంటులోనూ కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎంపిలు కలిసే ఉన్నారని, ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రజా వ్యతిరేక విధానాలపై మొదటి నుంచి గట్టిగా పోరాటం చేస్తుందని బిజెపి అన్నారు. ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష హోదాను సమర్థవంతంగా నిర్వహించలేక కెసిఆర్‌తో కాం గ్రెస్ లోపాయికారి ఒప్పందం చేసుకుందన్నారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 7

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 14:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగా తగ్గాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 7 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,559 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 3914 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,84,51,710 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,421 మంది కోలుకోగా (99.51శాతం) మంగళవారం ఇద్దరు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 27కు చేరింది. మంగళవారం జిహెచ్ఎంసి పరిధిలో 4 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.



పోలీసులకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన చేస్తున్న ఉస్మానియా ఆసుపత్రి జూనియర్ వైద్యులు, ఫార్మాసిస్టులు

## దొంగతనం ఒప్పుకోవాలంటూ టెక్నీషియన్‌ను చితకబాదిన పోలీసులు

### జూనియర్ వైద్యులు, పారామెడికల్ సిబ్బంది ధర్నా

**హైదరాబాద్ (అఫ్జల్‌గంజ్), ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** ఒకవైపు ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీసులంటూ చెబుతుండగా మరోవైపు అందుకు విరుద్ధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారు. టెక్నీషియన్ చితకబాదపడటంతోపాటు ఓ వైద్యుని సదరు పోలీసులు దూషించారని జూనియర్ వైద్యులు, ఫార్మాసిస్టులు నిరసనకు దిగారు. సదరు మహిళ టెక్నీషియన్‌పై ఫిర్యాదు చేసినప్పుడు విచారణ చేసేముందు ఆసుపత్రి సూపరింటెండెంట్ బి.నాగేందర్‌కుగాని, ఆర్.ఎం.ఒకు సమా చారం ఇవ్వకుండా ఎస్ఐ రామ్‌కిషన్ ఏకపక్షంగా వ్యవహరించారు. దొంగతనం చేసినట్లు ఒప్పుకోవాలని డయాలసిస్ టెక్నీషియన్, పేషంట్ కేర్‌ను సిబ్బందిని కాళ్లు, చేతులు కట్టేసి చితక బాదినట్లు బాధితుడు వాపోయారు. ఈ సంఘటన అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఉస్మానియా ఆసుపత్రిలో ఫార్మాసిస్టులు, టెక్నీషియన్‌లు అఫ్జల్‌గంజ్ పోలీసులకు వ్యతిరేకంగా ఓపి విభాగంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాల ప్రకారం.. ఉస్మానియా ఆసుపత్రికి ఆదివారం ఓ మహిళ డయాలసిస్ కోసం వచ్చింది. పేషంట్ మెడలో నుంచి బంగారు పుస్తెలతాడు పోయిందని స్థానిక అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని డయాలసిస్ సమయంలో సదరు మహిళకు చికిత్స చేసిన సమయంలో ఉన్న టెక్నీషియన్, పేషంట్ కేర్ సిబ్బందిని ఎస్ఐ రామ్‌కిషన్ అఫ్జల్‌గంజ్ స్టేషన్‌కు పిలిపించారు.
ఎలాంటి విచారణ చేయకుండా ఎస్ఐ రామ్‌కిషన్ బలవంతంగా ఇద్దరిని బంగారు పుస్తెల తాడును తీసుకున్నామని ఒప్పుకోవాలని విచక్షణారహితంగా కొట్టారని జూనియర్ డాక్టర్ల అసోసియేషన్, పారామెడికల్ సిబ్బంది ఆరోపించారు. ఎలాంటి విచారణ చేయకుండా ఎస్ఐ రామ్‌కిషన్ కొట్టడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. తమకు న్యాయం చేయాలని జూనియర్ వైద్యులు, పారామెడికల్ సిబ్బంది ధర్నాకు దిగారు. ఈ సంఘటనపై ఈస్ట్‌జోన్ డిసిపికి ఫిర్యాదు చేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్ తెలిపారు. ఆసుపత్రి ఆర్ఎంఒకు, సూపరింటెండెంట్‌కుగాని ముందుగా సమాచారం ఇవ్వకుండా టెక్నీషియన్‌ను చితకబాదడం ఎంతవరకు సమంజసమన్నారు.

## బిఆర్ఎస్ పొత్తుపై ఎవరు మాట్లాడినా అది వారి వ్యక్తిగతం.. పార్టీకి సంబంధం లేదు

- పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌తో పొత్తు విషయం ఎవరూ మాట్లాడిన అది వారి వ్యక్తిగతం అని, తప్ప పార్టీకి సంబంధం లేదని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ అవినీతిలో కూరుకుపోయిందన్నారు. ఓటమి అంచు కుందన్నారు. బిఆర్ఎస్‌ను ఓడించేది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఓటమి అంచున ఉన్న బిఆర్ఎస్‌కు పొత్తులు అవసరం ఉండొచ్చు కానీ కాంగ్రెస్ పార్టీకి అవసరం లేదన్నారు. గతంలోనే తెలంగాణ సభలో కాంగ్రెస్ పార్టీకి ఎవరితో పొత్తు ఉండదని రాహుల్‌గాంధీ స్పష్టం చేయడమే కాకుండా పొత్తు గురించి మాట్లాడితే చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగిన పూర్తి మెజార్టీతో కాంగ్రెస్ విజయం సాధించి రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు.

### ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం: చామల కిరణ్‌రెడ్డి

ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పొత్తులపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్‌రెడ్డి అన్నారు. ఇది కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. కార్యకర్తలు హాథ్ సే హాత్ జోడో యాత్రలో ఎంతో శ్రమించి పనిచేస్తూపార్టీని బలోపేతం చేస్తున్న తరుణంలో ఇలాంటి మాటలు కార్యకర్తలను గందరగోళంలో పడేస్తాయన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపిగా పనిచేసిన కోమటిరెడ్డి ఇలా మాట్లా డటం సబబు కాదన్నారు. కార్యకర్తల మనోబలాన్ని దెబ్బతీసే చర్యలు మంచికి కావని, తొమ్మిది సంవత్సరాలుగా కార్యకర్తలు ఎంతో శ్రమిస్తున్నారన్నారు. పొత్తులు ఉండవని వరంగల్ సభలోనే రాహుల్‌గాంధీ మాట్లాడారన్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి సందేహాలు లేకుండా ఎవరి పనులు వాళ్లు చేసుకుంటూ పార్టీని అధికారంలోకి తెచ్చేలా కృషి చేయాలన్నారు.

## హిండెన్‌బర్గ్‌పై ఇడి దాడులు చేయిస్తారా?

### మంత్రి కె.తారకరామారావు ప్రశ్న



**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** ఐటి, సిబిఐ, ఈడి సంస్థలు బిజెపి చేతుల్లో కీలు బొమ్మలుగా మారిందని, బిబిసిపై ఐటి దాడులు మంత్రి కె.తారకరామారావు తప్పుపట్టారు. మరి హిండెన్ బర్గ్‌పై ఇడి దాడి చేయిస్తారా అంటూ ట్విట్టర్‌లో ప్రశ్నించారు. బిబిసి ఆఫీసుపై మంగళవారం ఐటి శాఖ సోదాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ట్విట్టర్‌లో స్పందించారు. ఆ దాడుల పట్ల ఆశ్చర్యాన్ని వ్యక్తం చేవారు. కొన్ని వారాల క్రితం ప్రధానమంత్రి నరేంద్రమోడిపై బిబిసిలో డాక్యుమెంటరీ ప్రసారం అయిందని, ఇప్పుడు భారత్‌లోని బిబిసి ఆఫీసులపై ఐటి దాడులు జరుగుతున్నాయన్నారు. ఐటి, సిబిఐ, ఈడి లాంటి ఏజెన్సీలు నవ్వులపాలు అవుతున్నాయని, ఆ సంస్థలు బిజెపికి కీలుబొమ్మలుగా మారినట్లు కెటిఆర్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించిన మంత్రి కెటిఆర్ తరువాత ఎటువంటి చర్యలు తీసుకుంటారని అడిగారు. ఆదానీ స్టాక్స్‌పై నివేదిక ఇచ్చిన హిండెన్‌బర్గ్ సంస్థపై ఐటి దాడి చేయిస్తారా అంటూ ప్రశ్నించారు. లేదంటే ఆ సంస్థనే టేకోవర్ చేసుకుంటారా అన్నారు. బిబిసిపై ఐటి దాడులకు సంస్థలు రాసిన కథనాలను తన ట్వీట్‌లో మంత్రి ట్యాగ్ చేశారు.

## నుమాయిష్‌లో రాష్ట్ర అటవీశాఖకు మొదటి బహుమతి

- పథకాల అమలు, ప్రదర్శన విభాగంలో బహుమతి దక్కించుకున్న అటవీశాఖ స్టాల్



**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణాకు హరితహారం కింద గత ఎనిమిది సంవత్సరాలుగా అటవీశాఖ అమలు చేస్తున్న వినూత్న పథకాలు, వాటి ప్రదర్శనకు హైదరాబాద్ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్(నుమాయిష్)లో మొదటి బహుమతి లభించింది. ఎగ్జిబిషన్ -2023 ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన హోంమంత్రి మహముద్ అలీ చేతుల మీదుగా అటవీశాఖ అధికారులు ఈ బహుమతి అందుకున్నారు. ప్రభుత్వ శాఖలు, పథకాల అమలు ప్రదర్శన, మంచి అలంకరణ విభాగంలో తెలంగాణ అటవీశాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌కు బహుమతి దక్కింది. ప్రతి యేటా జరిగే ఎగ్జిబిషన్‌లో తెలంగాణ అటవీశాఖ అమలు చేస్తున్న కార్యక్రమాల ప్రదర్శన, మినీ జూతో కూడిన స్టాల్‌ను ఏర్పాటు చేస్తుంది. ఈ సారి అడవి, వన్యప్రాణుల థీమ్‌తో ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన ఈప్రదర్శన సందర్శకులు అందరిని బాగా ఆకట్టుకుంది. ఈ యేడు సమర్థవంతంగా స్టాల్‌ను నిర్వహించి బహుమతి గెలుచుకున్న అధికారులు, సిబ్బందిని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్ఎం డోబ్రియాల్, ముఖ్యమంత్రి కార్యాలయ ఓఎస్‌డి ప్రియాంక వర్గీస్‌లు అభినందించారు.

## నేటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

### 2,201 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

### హాజరుకానున్న 3.55 లక్షల మంది విద్యార్థులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా నేటి(బుధవారం) నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,201 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. జనరల్ విద్యార్థులకు 1,709 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఒకేషనల్ విద్యార్థులకు 492 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇంటర్మీడియట్‌లోని బైపీసీ, ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులతోపాటు.. ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 2,62,153 మంది జనరల్ విద్యార్థులు, 93,298 మంది ఒకేషనల్ విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకానున్నారు. జనరల్ విద్యార్థుల కోసం 1,709 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఒకేషనల్ విద్యార్థుల కోసం 492 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం సెషన్ 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్న సెషన్ పరీక్షలు 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనున్నాయి. నేటి నుంచి ప్రారంభమయ్యే ప్రాక్టికల్ పరీక్షలు మార్చి 5 వరకు కొనసాగే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**బోర్డులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

నేటి నుంచి ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఇంటర్ బోర్డులో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్టు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ (సిఒఇ) జయప్రదబాయి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంట్రోల్ రూమ్‌ను నేటినుంచి మార్చి 2 వరకు కొనసాగించనున్నట్టు చెప్పారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తుందన్నారు. హెల్ప్ లైన్ నంబర్ 040-24600110, హెల్ప్‌డెస్క్-ఐటి ఇ-మెయిల్‌లో సంప్రదించాలని సూచించారు.

## ప్రభుత్వ కేసుల్లో ప్రైవేటు న్యాయవాదుల సేవలు నిలిపివేయాలి

### గవర్నర్‌కు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో రాష్ట్ర ప్రభుత్వ కేసుల్లో ప్రైవేటు న్యాయవాదుల సేవలను ఉపయోగించకుండా అడ్వకేట్ జనరల్ సేవలు వాడుకునేలా చర్యలు తీసుకోవాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం పద్మనాభరెడ్డి ఒక లేఖ రాశారు. ప్రభుత్వానికి కావాల్సిన న్యాయ సహాయం, సలహాలను అడ్వకేట్ జనరల్ (ఏజి) అందించాలని రాజ్యాంగం నిర్దేశిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏజికి సహకారంగా అడిషనల్ ఏజి కూడా నియమించారని చెప్పారు.
అంతే కాకుండా ఏజికి సహాయ, సహకారాలు అందించేందుకు 35 మంది ప్రభుత్వ న్యాయవాదులు (జిపి), 11 మంది స్టాండింగ్ కౌనిల్స్ ఉన్నారని, వీరందరికి వేతనాలు, అలవెన్సులు వంటి వాటిని ప్రభుత్వమే చెల్లిస్తోందని వివరించారు. అటువంటప్పుడు ఇటీవల కోర్టుల్లో వేసిన వివిధ కేసుల్లో తమ తరపున వాదనలు వినిపించేందుకు వారిని పక్కన పెట్టి ప్రైవేటు న్యాయవాదులను నియమించడం వల్ల కోట్లాది రూపాయల మేర ప్రజాధనం వృధా అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

## ఏజెన్సీ ఏరియాలో గిరిజనేతరులకు అన్యాయం

### సర్పంచుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే కారణం

### బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**జన్నారం, ప్రభాతవార్త:** ఏజెన్సీ ప్రాంతంలో వందల ఏళ్లుగా నివసిస్తున్న గిరిజనేతరులు అన్యాయానికి గురవుతున్నారని, ప్రభుత్వం వారిని ఆదుకోవడంలో విఫలం అయిందని బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు డా॥ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. బహుజన రాజ్యాధికార రెండవ విడతలో



భాగంగా 179వ రోజు మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలోని ఎస్సీ, బిసి, మైనారిటీల భూములకు పట్టాలివ్వాలని డిమండ్ చేశారు. వారు కూడా అడవిని నమ్ముకుని బతుకుతున్నారని పేర్కొన్నారు. బహుజన రాజ్యంలో గిరిజనేతరులకు గిరిజనులతో సమాన హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు కార్పోరేషన్ రుణాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. లక్షలాది మంది దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్నారని తెలిపారు. వీరికి లోన్లు ఇవ్వకుండా, ఓట్ల కోసం దళిత బంధు వంటి పథకాలు పెట్టి మోసం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిదేళ్ల పాలనలో 5 లక్షల కోట్ల అప్పు చేసిందని, కానీ ఆ అప్పుతో ప్రజల బతుకులు మాత్రం మార్చడం లేదన్నారు. ప్రజలు జీవన ప్రమాణలు మెరుగుపడలేదన్నారు. ఈ లక్షల కోట్లు దేనికోసం ఖర్చు చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కట్టిన కొన్ని ప్రాజెక్టులన్ని ఆంధ్రులకు అప్పజెప్పారన్నారు. ఏసిడి పేరుతో అధికంగా విద్యుత్ చార్జీలు వసూలు చేయడాన్ని ఖండించారు.. 24 గంటల ఉచిత కరెంట్ ఇవ్వడంతో ప్రభుత్వం విఫలమైందన్నారు. నియోజకవర్గంలో కొన్ని గ్రామాల్లో గత 25 ఏళ్ళుగా కరెంటు లేకుండా ప్రజలు బతుకుతున్నారని, ప్రభుత్వం టైగర్ రిజర్వ్ పేరుతో ఊర్లను ఖాళి చేయాలని చూస్తుందన్నారు. ఇళ్లు, భూమి ఇస్తామని సంతకాలు తీసుకోని ఆదివాసులను మోసం చేస్తుంటే స్థానిక మెమ్మెల్యే పట్టించుకొవడం లేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ఒక్కటి ఇవ్వలేదని విమర్శించారు. పేదలకు న్యాయం జరగాలంటే పేద వర్గాలకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కూర్చోవాలన్నారు. అందుకు ప్రజలంతా బిఎస్పి పార్టీని ఆదరించి ఏనుగు గుర్తును గెలిపించాలని కోరారు. యాత్రలో భాగంగా దంతన్ పల్లి, రాంపూర్, ఉడుంపూర్, మురిమడుగు, మందపల్లి, కామన్ పల్లి, జన్నారం గ్రామాల్లో పర్యటించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సిడం గణపతి, జిల్లా అధ్యక్షులు రాజేందర్, నిర్మల్ జిల్లా నాయకులు జగన్, ఖనాపూర్ అసెంబ్లీ నాయకులు బన్సీలాల్ రాథోడ్, రాజేష్, మహిళా నాయకురాలు లక్ష్మీ హారతి, మండల నాయకులు రమేష్ నాయక్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## సాహితీవేత్తలు సమాజ మార్పునకు దోహదపడే రచనలు చేయాలి

- రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ జనార్దన్‌రెడ్డి
- ఉత్తమ గ్రంథాలకు ప్రతిష్టాత్మక తెలుగు విశ్వవిద్యాలయ సాహితీ పురస్కారాలు ప్రదానం





తెలుగు విశ్వవిద్యాలయ సాహితీ పురస్కారగ్రహీతలతో జనార్దన్‌రెడ్డి, కిషన్‌రావు, రామమూర్తి తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** సాహిత్య ప్రక్రియల ద్వారా సమాజ శ్రేయస్సును కాంక్షించి సాహితీవేత్తలు పురస్కారాలను ఆశించకుండా సమాజ మార్పుకు దోహదపడే స్పూర్తిదాయకమైన రచనలు చేయాలని, అప్పుడే పాఠకుల మనస్సును ఆకర్షించగలరని, అది సాహిత్యకారులకే సాధ్య పడుతుందని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ బి.జనార్దన్‌రెడ్డి అన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2020 సంవత్సరానికిగాను తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో ఉత్తమ గ్రంథాలకు సాహితీ పురస్కారాల ప్రదానోత్సవం మంగళవారం సాయంత్రం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో ఘనంగా జరిగింది.
పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా. బి.జనార్దన్‌రెడ్డి విశిష్ట అతిథులు తెలంగాణ ప్రభుత్వ స్టేట్ ఆడిట్ డైరెక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, విశ్వవిద్యాలయ విస్తరణ సేవావిభాగం ఇన్‌చార్జి రింగు రామమూర్తి తదితరులతో కలిసి తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో పురస్కారం పొందిన 11మంది సాహితీమూర్తులు పద్యకవితలో కుంతీపురం కౌండిన్య తిలక్-మహాపరిణయము; వచన కవిలో పురస్కారం పొందిన అఫ్సర్‌కు బదులుగా రెంటాల జయదేవ్-ఇంటివైపు; బాలసాహిత్యంలో పుప్పాల కృష్ణ మూర్తి-వెన్నెల వాకిలి; కథా ప్రక్రియలో జి.వెంకట కృష్ణ- దేవరగట్టు; నవలలో నేరెల్ల శ్రీనివాస్‌గౌడ్-దుల్దుమ్మ; సాహిత్య విమర్శలో సంగిశెట్టి శ్రీనివాస్-దుర్భిణి; నాటకంలో అద్దేపల్లి భరత్‌కుమార్-నవ్వించే నాటికలు; అనువాదంలో ఎ.ఎం.అయోధ్యారెడ్డి- ఏడవకు బిడ్డా; వచన రచనలో పి.భాస్కరయోగి-హిందూవుల పండుగలు; రచయిత్రి ఉత్తమగ్రంథం ప్రక్రియలో మందరపు హైమవతి-నీలిగోరింటలను ఘనంగా సత్కరించి ప్రతిష్టాత్మక తెలుగు విశ్వవిద్యాలయ సాహితీ పురస్కారాలను ప్రదానం చేశారు. పురస్కారం కింద ఒక్కొక్కరికి 20,116రూపాయల నగదు, ప్రశంసాపత్రాలను అందించారు. ముందుగా సభకు రింగు రామమూర్తి స్వాగతం పలుకగా, తంగెడ కిషన్‌రావు అధ్యక్షోపన్యాసంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రూపకర్త డా. ఎన్.టి.రామారావు శతజయంతి ఉత్సవాలను త్వరలో నిర్వహిస్తామన్నారు.
అనంతరం ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సాహిత్యం జీవన గమనానికి దిక్సూచి వంటిదని, సాహిత్య రచనలు మానవ జీవితంతో ముడిపడి సామాజిక రుగ్మతలను రూపుమాపడమే కాకుండా కాలానుగుణంగా సాగే ఉద్యమాలకు ఊపు నిస్తాయన్నారు. సభకు ముందు విశ్వవిద్యాలయ జానపద కళలశాఖ విద్యార్థిని, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఎంతగాన అలరించాయి.



# ఉమన్‌లీగ్ వేలంపై పాక్‌ఫ్యాన్స్ అక్కసు

**న్యూఢిల్లీ:** భారత్ వుమన్స్‌ప్రీమియర్‌లీగ్‌లో పాక్ మహిళాక్రికెటర్లను ఆడించకపోవడం ఎంపికచేసుకోకపోవడం, ప్రాధాన్యత నివ్వకపోవడంపై ఆదేశ క్రికెట్ ఫ్యాన్స్ రగిలిపోతున్నారు. తమ ఆటగాళ్లతోపోలిస్తే చాలా తక్కువ అన్నట్లు పోస్టులు ఎదుటున్నారు. పాకిస్తాన్‌ప్రీమియర్‌లీగ్‌లో పెషావర్‌టీమ్ ఆదేశ కెప్టెన్ బాబర్ ఆజమ్ ఆడుతున్నాడు. ప్లాటినమ్‌కేటగిరిలో ఉన్న ఆజమ్‌కు ఫ్రాంఛైజీ ఒక్కోసీజన్‌కు భారత కరెన్సీలో 1.23కోట్లు మాత్రమే చెల్లిస్తోంది. స్మృతి మంధానకు వుమన్‌ప్రీమియర్‌లీగ్‌లో ఆర్సీబి 3.4 కోట్లు ఇవ్వొందంటూ భారత ఫ్యాన్స్ కౌంటర్ ఇచ్చారు. ఈ దెబ్బకి పాక్‌ఫ్యాన్స్ దిమ్మదిరిగి సైలెంట్ అయ్యారు. భారత్‌పాకిస్తాన్‌మధ్య నెలకొన్న ఉద్రిక్తపరిస్థితుల దృష్ట్యా ఐపిఎల్, డబ్ల్యుపిఎల్‌లో పాక్‌ప్లేయర్లను బిసిసిఐ ఆడించడంలేదు. తమ దేశ క్రికెటర్లను ఆడించకపోవడంపై ఆదేశ ఫ్యాన్స్ వుమన్‌ప్రీమియర్‌లీగ్‌ను తక్కువచేస్తూ సోషల్‌మీడియాలో కామెంట్లు వెల్లువెత్తించారు. దీనితో భారత్ ఫ్యాన్స్ కూడా ఏమాత్రం తగ్గకుండా దిమ్మతిరిగే కౌంటర్లు ఇచ్చారు. పిఎస్‌ఎల్, డబ్ల్యుపిఎల్‌మధ్య తేడాలను తెరపైకి తెచ్చారు. ఆదాయం, ఆదరణపరంగా కనీసపోటీని కూడా ఐపిఎల్‌కు పిఎస్‌ఎల్ ఇవ్వలేదని వారు ఎద్దేవాచేసారు.

# రెండో టెస్టుకు ఢిల్లీస్టేడియం టికెట్లు ఫుల్‌సేల్!



**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో భారత్ ఆస్ట్రేలియాల మధ్య శుక్రవారంనుంచి జరుగుతున్న రెండో టెస్టుకు ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియం ఆతిథ్యం ఇవ్వింది. ఈ స్టేడియం సీటింగ్‌కెపాసిటీ 40 వేలు కాగాఇప్పటికే టికెట్లు అన్నీ అమ్ముడుపోయాయని డిడిసిఎ వెల్లడించింది. నాగ్‌పూర్ స్టేడియంలో భారత్ జట్టు 132 పరుగుల తేడాతో ఆసీస్‌జట్టును ఓడించిన సంగతి తెలిసిందే. అరుణ్‌జైట్లీ స్టేడియం సీటింగ్ కెపాసిటీ 40వేలుకాగా 24 వేలు టికెట్లు మాత్రమే అమ్మకానికి పెట్టింది. అలాగే 8వేల టికెట్లు డిడిసిఎ సభ్యులకు కేటాయించారు. ఇక మిగిలిన ఎనిమిదివేల టికెట్లను మ్యాచ్‌వీక్షకు వచ్చే ప్రముఖులకు ఇవ్వాలనినిర్ణయం చారు. టికెట్లు అమ్మకాలపై డిడిసిఎ జాయింట్ సెంక్రటరీ రజన్‌మాట్లాడుతూ టికెట్లు అన్నీ అమ్ముడుపోయాయని రెండో టెస్టుకి స్టేడియం హౌస్‌ఫుల్‌గా దర్శనమివ్వబోతోందని, చాలాకాలంతర్వాత ఢిల్లీలో టెస్టుమ్యాచ్ జరగబోతుండటంతో ఈమ్యాచ్‌పై అభిమానుల్లో అమితాశక్తి నెలకొందని రజన్ వెల్లడించారు. నాలుగు టెస్టుల సిరీస్‌లో ప్రస్తుతం భారత జట్టు 1:0తో ఆధిక్యంలో ఉంది. 2004 తర్వాత భారత గడ్డపై ఆసీస్‌టీమ్ ఇప్పటివరకూ టెస్టు సిరీస్ గెలవలేదు. సిరీస్‌పై ఆశలు నిలవాలంటే ఆజట్టు ఈ ఢిల్లీ టెస్టులో గెలవాలి.



### వుమన్‌ప్రీమియర్ వేలం నిర్వాహకురాలు

# మల్లికాసాగర్‌కు ప్రశంసల వెల్లువ

**ముంబయి:** భారత మహిళాక్రికెట్‌లో కొత్త అధ్యాయానికి శ్రీకారంచుడుతూ మహిళాప్రీమియర్‌లీగ్ వేలం విజయవంతంచేసింది బిసిసిఐ. తొలిసారిగా జరిగిన ఈ వేలంలో మహిళాక్రికెటర్లకోసం ఫ్రాంఛైజీలు పోటీపడ్డాయి. ఈ వేలంలో ఒక మహిళప్రధాన ఆకర్షణగా నిలిచింది. వేలం నిర్వాహకురాలు మల్లికా సాగర్ దేశ్‌ఫ్రాంఛైజీ క్రికెట్ చరిత్రలోనే ఒక మహిళ వేలం నిర్వహించింది. అందుకే ఆమె ఎంతోమందిని ఆకట్టుకుంది. క్రికెటర్లకుసైతం ఆమె వేలం నిర్వహించిన తీరునుప్రశంసించారు. ముంబయికి చెందిన మల్లికాసాగర్ ఓ ఆర్ట్ కలెక్టర్. ఆధునిక సమకాలీన భారత కళాఖండాల కన్సల్టెంట్ స్పెషలిస్ట్‌గా పనిచేస్తున్నారు. 48 ఏళ్ల మల్లిక క్రిస్టీస్ ఆక్షన్ హౌస్‌లో వేలం నిర్వాహకురాలిగా తన కెరీర్ ప్రారంభించారు. 2001లో తొలిసారి న్యూయార్క్‌లో మెడ్రన్ ఇండిన్ ఆర్ట్ వేలం నిర్వహించారు. అక్కడ భారత సంతతికి చెందిన తొలి మహిళా ఆక్షనీర్ ఈమే. ప్రస్తుతం ఆర్ట్ ఇండియా కన్సల్టెంట్ సంస్థ భాగస్వామిగా ఉన్నారు. క్రీడల్లో మల్లిక వేలంనిర్వహించడం కొత్తేమీకాదు. 2021లో ప్రొకబడ్డీ లీగ్‌వేలం నిర్వహించిన విశేష ప్రశంసలు అందుకున్నారు. క్రికెట్‌కు సంబంధించిన వేలం నిర్వహణ మల్లికకు ఇదే మొదటిసారి. భారత టి20 లీగ్‌చరిత్రలో వేలం నిర్వహించిన తొలి భారతీయురాలుకూడా ఈమే. గతంలో ఐపిఎల్ లీగ్ వేలాన్ని రిచర్డ్ మ్యాడ్లీ, హ్యూగ్ ఎడ్మీడెస్‌వంటిప్రముఖులు నిర్వహించారు. అనుభవం లేకపోయినా అద్భుతంగానిర్వహించిందని ప్రశంసలు వచ్చాయి. వేలానికి ముందు ఆమెమాట్లాడుతూ కళాఖండాల వేలం, క్రీడావేలం పూర్తిగా విభిన్నం. అందుకే ఈ వేలం ప్రక్రియకు ముందు హ్యూగ్ ఎడ్మీడెస్ వీడియోలుచూసాను. ఎంతోకాలంగా ఆయన ఐపిఎల్‌వేలం నిర్వహిస్తున్నారు. ఈ వీడియోలు చాలా ఉపకరించాయన్నారు. ఇక వుమన్‌లీగ్‌నుంచి స్పందిస్తూ ఈటువంటి అధ్యాయం చరిత్రసృష్టిస్తుందని చెప్పింది. ఈ లీగ్‌మహిళలకు ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని ఆటలను కెరీర్‌గా ఎంచుకునే స్ఫూర్తిని రగిలిస్తుందన్నారు.

# ఫుట్‌బాల్‌మ్యాచ్‌లోనే ప్రాణాలొదిన గోల్‌కీపర్

**బ్రస్సెల్స్:** ఫుట్‌బాల్ మ్యాచ్‌లో ఘోరవిషాదం నెలకొంది. లైవ్‌మ్యాచ్‌లోనే గోల్‌కీపర్‌ప్రాణాలు వదిలాడు. పెనాల్టీకిక్‌ను సేవ్‌చేసిన గోల్‌కీపర్ ఆమరుక్షణమే ప్రాణాలు వదలడం అభిమానులను కలిచివేసింది. బెల్జియంలో జరిగిన ఈఘటన అత్యంత విషాదంగా ముగిసింది. బ్రెజిల్‌కు చెందిన సకండ్‌ప్రొవిజినల్ డివిజన్ వెస్ట్‌బ్రాంబట్‌లో వింకిల్‌స్పోర్ట్‌బి జట్టుకు ఆర్నే ఎస్పీల్‌గోల్‌కీపర్‌గా పనిచేస్తున్నాడు. వెస్ట్రోజెబ్కేతో మ్యాచ్‌లో వింకిల్‌స్పోర్ట్స్ జట్టు 2:1తో ఆధిక్యంలో ఉంది. రెండోసగం మరికాసేపట్లో ముగుస్తుందనడా వెస్ట్రోజెబ్కేకు పెనాల్టీకిక్ లభించింది. అయితే గోల్‌కీపర్‌గా తనబాధ్యతను సమర్థవంతంగానిర్వహించిన ఆర్నే స్పీల్ పెనాల్టీకిక్‌ను అడ్డుకున్నాడు. పెనాల్టీకిక్‌ను అడ్డుకున్న మరుక్షణమే గ్రౌండ్‌పై కుప్పకూలాడు. ఎమర్జన్సీ సర్వీస్‌సిబ్బంది ఆతడిని ఆసుపత్రికి తరలించినప్పటికీ హార్ట్ ఫెయిల్యూర్‌తో అప్పటికే మరణించినట్లు వైద్యులు పేర్కొన్నారు. ఈ వార్త వింకిల్‌స్పోర్ట్స్‌క్లబ్‌లో విషాదం నింపింది.

## ప్రేమికుల దినోత్సవం రోజున ఆసీస్‌క్రికెటర్ల ముద్దులవాన



**న్యూఢిల్లీ:** ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఆసీస్ స్టార్‌ప్లేయర్స్ ఆడమ్ జంపా మార్కస్ స్టొయినిస్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ ఇద్దరిమధ్య ఏదో ఉందని గతంలోనే పలు వార్తలు వచ్చాయి. ఈ ఇద్దరూగేలు అని ప్రచారంకూడా జరిగింది. తాము గేలుకాదని ఇద్దరూ ప్రకటించారు. బిగ్‌బాష్ లీగ్ వాలంటైన్స్‌డే శుభాకాంక్షలు చెపుతూ ఇద్దరిఫోటోలను పోస్ట్‌చేయడం చర్చనీయాంశం అయింది. ఈఫోటోల్లో ఇద్దరూ రొమాన్స్‌చేసుకోడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఒక ఫోటోలో స్టొయినిస్ బుగ్గను ఆడమ్ జంపా కొరుకుతుండగా మరొకఫోటోలో ఒకరిబాటమ్ ఒకరు ఒత్తుకోవడం వంటిసంఘటనలుచూసి అందరూ విస్తుపోయారు. పరిమిత ఓవర్లస్పెషలిస్టులు అయిన మార్కస్ స్టొయినిస్ ఆడమ్ జంపా ఆస్ట్రేలియాలోనే ఉండగా ఆజట్టు బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీకోసం భారత్‌కు వచ్చింది. తొలిటెస్టును ఇన్నింగ్స్ 136 పరుగుల తేడాతో ఆసీస్ ఓటమి పాలయింది. భారత స్పిన్ ఉచ్చులో చిక్కుకున విలవిల్లాడిని ఆసీస్ పాఠాలు నేర్చుకుంటోంది.

# వందోటెస్టుకు అడుగుదూరంలో పుజారా



**ముంబయి:** టీమిండియా టెస్ట్‌క్రికెటర్ నయావాల్ ఛతేశ్వర్‌పుజారా అరుదైన క్లబ్‌లే చేరేందుకు అడుగుదూరంలోనే ఉన్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలోభాగంగాఈనెల 17నుంచి ఢిల్లీలోప్రారంభం కానున్న రెండో టెస్ట్ పుజారా కెరీర్‌లో వందో టెస్టు మ్యాచ్‌కానుంది. భారత్ తరపునఇప్పటివరకూ 100 టెస్ట్‌మ్యాచ్‌లు ఆడిన ఘనత కేవలం 12మంది క్రికెటర్లకు మాత్రమే దక్కింది. ఆసీస్‌తో రెండో టెస్ట్‌లో పక్కాగాతుదిజట్టులో ఆడే పుజారా ఈ అరుదైన క్లబ్‌లోచేరే 13వ క్రికెటర్‌గా నమోదవుతున్నాడు. ప్రస్తుతంటెస్ట్‌క్రికెట్ ఆడుతున్న భారత ఆటగాళ్లలో కేవలం కోహ్లీ మాత్రమే 100 టెస్టుల మైలురాయిని అధిగమించాడు. ఇప్పటలివరకూ 105 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. భారత్ తరపున 99 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన పుజారా 44.16 సగటున 3 డబుల్‌సెంచరీలు, 19 సెంచరీలు, 34 అర్ధసెంచరీలసాయంతో 7021 పరుగులుచేసాడు. టెస్ట్‌లతోపాటు ఐదు వన్డేలు ఆడినపుజారా 10.2 సగటున 51 పరుగులుచేసాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఆశాజనకంగా లేదు. ఐపిఎల్‌లాంటి పాపులర్‌లీగ్‌లోను అంతంతమాత్రంగానే సాగింది. 2010లో ఆస్ట్రేలియాపైనే అరంగేట్రంచేసిన పుజారా అదే జట్టుపై తన వందోటెస్టు ఆడటం కూడా యాధృచ్ఛికంగా జరుగుతోంది.

# అదానీ సంపదపై హిండెన్‌బర్గ్ ప్రకంపనలు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బెర్గ్ రీసెర్చ్ ప్రకంపనలతో అదానీ గ్రూప్ ఇన్వెస్టర్ల సంపద రోజురోజుకు ఆవిరైపోతూ వస్తోంది. జనవరి నుంచి అదానీ గ్రూప్ మార్కెట్ విలువలో 10 లక్షల కోట్లు ఆవిరయ్యాయి. ఒక్కరోజే రూ.51,610 కోట్లను కోల్పోవడం విశేషం. సోమవారం ఒక్కరోజు పతనంతో గ్రూప్ మార్కెట్ విలువ 8.98 లక్షల కోట్ల రూపాయలకు పడిపోయింది. హిండెన్‌బెర్గ్ సంచలన ఆరోపణలతో జనవరి 24న ప్రారంభమైన మోల్ట్‌డౌన్, గ్రూప్ మార్కెట్ విలువ నుంచి 10.2 లక్షల కోట్ల రూపాయలు లేదా 53శాతం తుడిచి పెట్టుకు పోయింది. మరో వైపు అదానీ గ్రూప్ చైర్మన్, గౌతమ్ అదానీ ప్రపంచ బిలియనీర్ల జాబితాలో 24వ స్థానానికి దిగజారారు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం ఫిబ్రవరి 14 నాటికి అదానీ నికర విలువ 52.4 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, నికర విలువ 53 బిలియన్ డాలర్లుగా ఉంది. గ్లోబల్ ఇండెక్స్ ప్రొవైడర్ ఎంఎస్‌సిఐ గత వారం చివరిలో దాని



### బిలియనీర్ ఇండెక్స్‌లో 24వ ర్యాంకు

గ్లోబల్ ఇండెక్స్‌లలో భాగమైన కొన్ని గ్రూప్ కంపెనీల వెయిటింగ్‌లను తగ్గించడం, అలాగే గ్రూప్ తన క్యాపెక్స్ ప్లాన్‌లను తగ్గించాలని యోచిస్తున్న తాజా నివేదికల తర్వాత ఈ నష్టాలు సంభవించాయి. ఇప్పటికే హిండెన్‌బర్గ్ ఆరోపణలను తిప్పి కొట్టిన అదానీ గ్రూప్ కొన్ని కంపెనీల స్వతంత్ర ఆడిట్‌ల కోసం అకౌంటెన్సీ సంస్థ గ్రాంట్ థోర్న్టన్‌ను నియమించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, అదానీ మాత్రంఇన్వెస్టర్లకు భరోసా ఇస్తున్నారు. తమ వ్యాపార ప్రణాళికలకు అవసరమైన నిధులు పుష్కలంగా ఉన్నాయని తెలిపింది. వాటాదారులకు మంచి రాబడులే అందించగలమంటూ ధీమా వ్యక్తం చేసింది. వృద్ధి లక్ష్యాలు, పెట్టుబడులను కుదించుకుంటున్నట్లు వస్తున్నవార్తలను గ్రూప్ అధికార ప్రతినిధి ఖండించారు. ప్రస్తుత మార్కెట్ కుదుటపడిన తర్వాత గ్రూప్‌లోని ప్రతీ సంస్థ తన వ్యూహాల సమీక్ష చేపడుతుందని చెప్పారు.

# తగ్గిన టోకు ధరల ద్రవ్యోల్బణం




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** దేశంలో టోకు ధరల సూచి ఆధారిత ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టింది. డిసెంబర్‌లో 4.95 శాతంగా ఉన్న ఈ ద్రవ్యోల్బణం జనవరిలో 4.73 శాతానికి చేరింది. మినరల్ ఆయిల్స్, కెమికల్స్ అండ్ కెమికల్ ప్రొడక్ట్స్, టెక్స్‌టైల్స్, క్రూడాయిల్ పెట్రోలియం అండ్ నాచురల్ గ్యాస్ ధరలు తగ్గుముఖం పట్టడం ఇందుకు కారణమైంది. గతేడాది జనవరిలో టోకు ద్రవ్యోల్బణం 13.68 శాతంగా ఉంది. ఈ మేరకు రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలను వెలువరించిన మరుసటి రోజే జాతీయ గణాంక కార్యాలయం ఈ గణాంకాలను వెల్లడించింది. ఓ వైపు రిటైల్ ద్రవ్యోల్బణం పెరగ్గా, టోకు ధరల ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టం విశేషం. అయితే జనవరిలో ఆహార పదార్థాల ధరలు మాత్రం డిసెంబర్‌లో మైనస్ 1.25 శాతం నుంచి 2.38శాతానికి పెరగడం విశేషం. పప్పుల ధరలు 2.41 శాతం పెరగ్గా, కూరగాయల ధరలు 26.48 శాతం, నూనె గింజల ధరలు 4.22 శాతం మేర పడిపోయాయి. ఇంధన, విద్యుత్ ద్రవ్యోల్బణం 18.09 శాతం నుంచి 15.15శాతానికి తగ్గుముఖం పట్టడం విశేషం. తయారీ వస్తువుల ధరలు కూడా 3.37 శాతం నుంచి 2.99 శాతానికి తగ్గుముఖం పట్టాయి. మరోవైపు రిటైల్ ద్రవ్యోల్బణం మళ్లీ ఆర్‌బిఐ నియంత్రిత లక్ష్య శ్రేణి ఎగువకు చేరి జనవరిలో 6.52శాతంగా నమోదైంది. ఇది మూడు నెలల గరిష్టస్థాయి. 2022 అక్టోబర్‌లోని 6.77 శాతం తర్వాత ఇదే గరిష్టం.

# నిధుల వేటతో అదానీ ఇన్వెస్టర్లకు భరోసా

**ముంబై, ఫిబ్రవరి 14:** హిండెన్‌బెర్గ్ సంస్థ ఆరోపణలతో కుదేలవుతున్న అదానీ గ్రూప్, ఇన్వెస్టర్లలో విశ్వాస పునరుద్ధరణపై దృష్టిసారించింది. ఈ మేరకు తమ గ్రూప్‌లోని కొన్ని కంపెనీల స్వతంత్ర ఆడిట్‌కోసం అకౌంటెన్సీ సంస్థ గ్రాంట్ థోర్టన్‌ను నియమించింది. తద్వారా పెట్టుబడిదారులు, నియంత్రణా సంస్థలకు భరోసా ఇవ్వాలని భావిస్తోంది. తమ కంపెనీలు ఏ విషయాన్ని దాచిపెట్టలేదని 'రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా' సహా నియంత్రణా సంస్థలకు చూపించటమే ఆడిట్ ప్రాథమిక లక్ష్యమని కంపెనీ వర్గాలు తెలిపాయి. అలాగే అన్ని నిబంధనలు పాటించినట్లు చూపించాలని కూడా సంస్థ భావిస్తున్నట్లు పేర్కొన్నాయి. నిధుల దుర్వినియోగం, స్వదేశీ నిధుల దారి మళ్లింపు, రుణాలను ఇతర అవసరాలకు వినియోగించడం వంటి ఆరోపణలపై ఆడిట్ ప్రధానంగా దృష్టిసారించనున్నట్లు తెలిపాయి. ఇప్పటికే తాము తనఖా పెట్టిన షేర్లలో కొన్నింటిని గౌతమ్ అదానీ విడిపించుకున్నారు. తాజాగా మరిన్ని నిధులు తీసుకొచ్చే కార్యక్రమంలో తలమునకలైనట్లు తెలుస్తోంది. గౌతమ్ అదానీతో పాటు గ్రూప్ సిఎఫ్ఒ జుగ్ షిందర్ సింగ్, ఇతర ఉన్నత స్థాయి ప్రతినిధులు అబుదాబి చేరుకుని అబుదాబి ఇంటర్నేషనల్ హోల్డింగ్ కార్ప్‌తో చర్చలు నిర్వహిస్తున్నట్లు ఈ వ్యవహారం గురించిన తెలిసిన వర్గాలు వెల్లడించాయి. అదానీ ఎంటర్ ప్రైజెస్‌లోకి పెట్టుబడులు రాబట్టే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. గత నెలలో అదానీ ఎంటర్ ప్రైజెస్ రూ.20వేల కోట్ల నిధుల సమీకరణ కోసం ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్ చేపటడం తెలిసిందే. పూర్తిగా సబ్‌స్క్రైబ్ అయినప్పటికీ, షేరు ధర భారీగా పడిపోవడంతో దాన్ని రద్దు చేసుకుంది. హిండెన్‌బెర్గ్ ఆరోపణల నేపథ్యంలో తాజా నిధులు సమీకరించడం ద్వారా ఇన్వెస్టర్లలో కంపెనీ పట్ల నమ్మకాన్ని తిరిగి కల్పించేందుకు గౌతమ్ అదానీ చర్యలు ప్రారంభించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఎంత మొత్తం పెట్టుబడులు రాబట్టేది ఇంకా తేలలేదని, చర్చలు కొనసాగుతున్నట్లు తెలిపాయి. చర్చలు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నాయని, ఇవి పెట్టుబడుల సమీకరణకు దారితీయవచ్చు లేదా సఫలం కాకపోవచ్చని పేర్కొన్నాయి. ఇటీవల రద్దయిన అదానీ ఎంటర్ ప్రైజెస్ ఎఫ్‌పిఒలోనూ ఐఎహెచ్‌సి పాల్గొనడం విశేషం. ఇప్పటికే అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లో ఈ సంస్థకు కొన్ని వాటాలు కూడా ఉన్నాయి. వృద్ధి లక్ష్యాలు, మూలధన వ్యయాల్లో కోత విధించవచ్చన్న వార్తలను అదానీ గ్రూప్ కొట్టిపారేసింది. ప్రాజెక్టులు ఆలస్యం అవ్వొచ్చు కానీ, వాయిదా పడడం లేదా విరమించుకోవడం జరగదని స్పష్టం చేసింది. సౌర విద్యుత్, హరిత హైడ్రోజన్, విమానాశ్రయాల విస్తరణ ప్రణాళికలు అనుకున్న సమయానికే పూర్తి అవుతాయని వివరించింది. అదానీ గ్రీన్‌కు తన మొత్తం రూ.22వేల కోట్ల బకాయిలను గడువు మార్చి 2025 లోగా తీర్చే సత్తా ఉందని బెర్న్‌స్టీన్ రీసెర్చ్ తెలిపింది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 14:** రెండో రోజుల వరుస నష్టాలకు మంగళవారం బ్రేక్ పడింది. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు రోజంతా అదే తీరును కనబరచి చివరికి లాభాల్లో ముగిసాయి. మరోవైపు గత నెల టోకు ద్రవ్యోల్బణం జనవరి 2021 నాటి స్థాయికి తగ్గడం కూడా సూచీల సెంటిమెంటును బలపర్చింది. ఉదయం సెన్సెక్స్ 60,550.25 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై చివరికి 600.42 పాయింట్లు పుంజుకొని 61,032.26 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17,840.35 పాయింట్ల ప్రారంభమై చివరికి 158.95 పాయింట్లు పెరిగి 17,929.85 వద్ద నిలిచింది. ఐటిసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫైనాన్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంకు, టెక్ మహీంద్రా, విప్రో, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్ టెల్ లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎల్‌అండ్‌టి, సన్‌ఫార్మా, ఏసియన్ పెయింట్స్, మారుతి సుజుకి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. స్పైస్‌జెట్ షేరు మంగళవారం ఇంట్రాడేలో దాదపాటు 5 శాతం మేర క్షీణించింది. కళానిధి మారన్‌కు రూ.270 కట్లు చెల్లించాలని సుప్రీంకోర్టు స్పైస్‌జెట్‌ను ఆదేశించింది. ఈ నేపథ్యంలో కంపెనీ షేరు చివరికి 4.71శాతం క్షీణించి రూ.33.40 వద్ద నిలిచింది.



# వాణిజ్యం

# క్షీణించిన నైకా నికర లాభం



**ముంబై, ఫిబ్రవరి 14:** దేశంలో ఐపిఒగా వచ్చిన బ్యూటీ స్టార్టప్ నైకా చాలా సంచలనాలను సృష్టించింది. అయితే ఆ తర్వాత స్టాక్ విలువ క్షీణించడం గురించి ఇన్వెస్టర్లకు తెలిసిన విషయమే. ఈ క్రమంలో తాజాగా కంపెనీ తన డిసెంబర్ త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. ఫల్గుణి నాయర్ నేతృత్వంలోని కంపెనీ మిశ్రమ త్రైమాసిక ఫలితాలను నివేదించడంతో మంగళవారం నాటి ట్రేడింగ్‌లో ఎఫ్ఎస్ఎన్ ఇ-కామర్స్ వెంచర్స్ షేర్లు 5శాతం పడిపోయాయి. ఈ త్రైమాసికంలో కంపెనీ రూ.8.19 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే కాలంలో పోలిస్తే ఇది 70.67 శాతం తక్కువ కావడం ఆందోళనకు గురిచేస్తోంది. ఫలితాల తర్వాత స్టాక్ స్వల్ప నష్టాల్లో ట్రేడవుతోంది. అయితే ఈ క్రమంలో చాలా బ్రోకరేజ్ కంపెనీలు స్టాక్ టార్గెట్ ధర అంచనాలను తగ్గించాయి. అయితే రాన్ను కాలంలో స్టాక్ రూ.250 మార్కును తాకవచ్చని వారు భావిస్తున్నారు. ప్రస్తుత ధర కంటే ఇది దాదాపు 75శాతం కంటే ఎక్కువని చెప్పుకోవాలి. చాలా బ్రోకరేజ్ కంపెనీలు స్టాక్‌కు బై రేటింగ్ ఇస్తున్నాయి.

# లింక్డిన్‌లోనూ ఉద్యోగుల కోత!

**ముంబై, ఫిబ్రవరి 14:** ఆర్థిక మాంద్యం భయాల నేపథ్యంలో జరుగుతున్న ఉద్యోగుల తొలగింపుల పరంపర ఇంకా కొనసాగుతోంది. మైక్రోసాఫ్ట్‌కు చెందిన ఎంప్లాయిమెంట్ సోషల్ నెట్‌వర్క్ లింక్డిన్‌లోనూ ఉద్వాసనల ప్రక్రియ మొదలైంది. రిక్రూట్‌మెంట్ విభాగానికి చెందిన ఉద్యోగుల్లో కొందరిని ఇంటికి పంపినట్లు తెలిసింది. మైక్రోసాఫ్ట్ ప్రకటించిన లేఆఫ్‌ల ప్రణాళికలో లింక్డిన్ కూడా చేరినట్లు తెలిసింది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు తెలిసింది. ఎంత మందిని తొలగించిందీ అందులో పేర్కొనలేదు. దీనికి సంబంధించి లింక్డిన్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. ఆర్థిక మాంద్యం భయాల నేపథ్యంలో ఆదాయం తగ్గడంతో ఖర్చులను తగ్గించుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా 10వేల మందిని తొలగించాలని మైక్రోసాఫ్ట్ నిర్ణయించింది. మొత్తం ఉద్యోగుల్లో 5శాతం మందిని తొలగిస్తున్నట్లు జనవరిలో వెల్లడించింది.

# అదానీ ఎంటర్ ప్రైజెస్ నికర లాభం రూ.820.06 కోట్లు

**ముంబై, ఫిబ్రవరి 14:** అదానీగ్రూప్‌లో ఫ్లాట్‌షిప్ కంపెనీ అయిన అదానీ ఎంటర్‌ప్రైజెస్ తన డిసెంబర్ త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. కోల్ ట్రేడింగ్, ఎయిర్ పోర్టుల వ్యాపారాన్ని కంపెనీ దీని కింద నిర్వహిస్తోంది. ఈ క్రమంలో కంపెనీ మూడవ త్రైమాసికంలో మంచి పనితీరును కనబరచింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ మూడవ త్రైమాసిక నికరలాభం రూ.820.06 కోట్లుగా నమోదైంది. దీనికి ముందు సెప్టెంబర్ త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.460 కోట్లుగా ఉంది. 2021 డిసెంబర్ త్రైమాసిక సమయంలో కంపెనీ రూ.11.63 కోట్ల నికర నష్టాలను నమోదు చేసింది. యేడాది ప్రాతిపదికన కంపెనీ వ్యాపార ఆదాయం 42శాతం పెరగి రూ.26,612.23 కోట్లకు చేరుకుంది. 2021లో ఇదే కాలానికి ఆదాయం రూ.18,757.87 కోట్లుగా ఉంది. ఆర్థిక సంవత్సరం గడచిన తొమ్మిది నెల కాలానికి అదానీ ఎంటర్ ప్రైజెస్ నికర లాభం ఏకంగా 271శాతం పెరిగింది. దీంతో మూడు త్రైమాసికాలకు కలిపి నికర లాభం రూ.1,750 కోట్లుగా నమోదైంది. మంచిరియల్ హెచ్ఎం ప్రాజెక్ట్ కోసం రోడ్‌బిజినెస్ మూడవతాత్కాలిక కోడ్‌ని సాధించగా, వాటర్ బిజినెస్‌రూ.3,246 కోట్ల విలువైన సిపిసి ప్రాజెక్ట్‌ను పొందినట్లు కంపెనీ వెల్లడించింది. ఈ నేపథ్యంలో స్టాక్ మార్కెట్లో స్వల్ప లాభాల్లో ఈ షేరు ట్రేడయింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.